ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

43వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ఎడివిటి ఫీచర్ - తిరుపతి

28 పేజీలు ఆగస్టు 2023

తృణధాన్యాలతోనే ఆరోగ్యం మెరుగు

చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యాక్షులు కెవి చౌదరి

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

తృణధ్యానాలతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు కెవి చౌదరి తెలిపారు. ఆయన ప్రజాశక్తితో అత్యధిక పోషక విలువలుగల తణధాన్యాలతో (మిల్లెట్స్) తో ఆరోగ్యకరమైన కేకులు, కుకీస్ తయారీ విధానంపై మహిళలకు అఖిల భారత మహిళా వ్యాపారవేత్తల సమాఖ్య (సిఓడబ్లుఇ) ఆధ్వర్యములో, తిరుపతి మరియు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు మెప్మా సహకారముతో ఆగస్టు -21, 22 లలో ఎమ్మార్ పల్లి బేకర్స్ బై బాన్స్ నందు శిక్షణా కార్యక్రమము జరిగినది. - 23 న శ్రీ బాలాజీ డ్రగ్ ట్రేడర్స్ అసోసియేషన్ హాల్ లో శిక్షణా కార్యక్రమం నిర్వహించి పోటీలు సుమారు 60 మంది వరకు పాల్గొన్నారు. ఇందులో మొదట,రెండవమూడవస్థానంలో నిలిచిన వారికి బహుమతులు ఇవ్వడం కాకుండ, కన్సలెటివ్ బహుమతులు ఐదుమంది మహిళాలకు ఇచ్చామని, బాగా తయారు చేసినకి సర్టిఫిట్‌లు కూడా అందజేశామని కెవి చౌదరి తెలిపారు. తోలిరోజు కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరిషా ముఖ్యఅతిధిగా హజరైయిన మహిళాలకు పలు సూచనలు,సలహాలు ఇచ్చారని చెప్పారు. మహిళాలను వ్యాపారులుగా తీర్చిదిద్దడానికి ఈకార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తిరుపతి వంటి నగరంలలో మొదటి సారిగా ఈకార్యక్రమం చేశామని ,రాబోయో రోజుల్లో ఈకార్యక్రమం మరిత మంది ఉత్సహంగా







చిరుధాన్యాలతో కేకు తయారీపై మహిళలకు శిక్షణ

పాల్గొన్ని ఎక్కువమంది పారిశ్రామిక వేత్తలుగా మారలన్నారు. నేటి ప్రపంచలో జంక్ పుడ్ ఆహారం తీసుకోవడం వల్ల అనేక జబ్బులుకు ఇబ్బందులు గురియి ఆసుపత్రులో వేలాదిరూపాయిలు ఖర్చుచేసిన కొన్ని జబ్బులు నయం కావడం లేదన్నారు.తృణాధ్యానలతో ఆహారం తీసుకోవడం వల్ల ఎలాంటి జబ్బులు మనకు రావని అన్నారు. తృణాధాన్యలతో తయారు చేసిన ఆహర పదార్ధలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పోత్సహిస్తున్నాయని గుర్తుచేశారు. ఇటువంటి కార్యక్రమము నిర్వహించడం వల్ల మహిళాలు మరిన్ని రంగాల్లో రాణించే అవకాశాలు ఉన్నాయని అన్నారు.

మూడు రోజులు పాటు జరిగి ఈకార్యక్రమంలో మొదటి బహుమతి వరలక్ష్మి, రెండవబహుమతి కవిత,తనుజలకు దక్కిందన్నారు. వీరితో పాటుశకుంతల, గీత ,మహలక్ష్మి, మాలతీ,కవితకు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో చంద్రయాన్‌కేకు తయారుచేసిన వరలక్ష్మి మొదటి బహుమతి రావడం విశేషం.ఆరోగ్యవంతమయిన ఆహారంతో పాటు మహిళలకు స్వయంఉపాధి కలుగుతుంది అని తెలిపారు,ఈ కార్యక్రమమును యస్ బి బి మెడికేర్ వారు స్పాన్సర్ చేసారు, గెలుపొందినవారికి కేకులు తయారికి కావలసిన ఓవెన్స్ వయు ఇతరత్రా సామాగ్రిని బహుమతులుగా ఇచ్చారు,

ఈ కార్యక్రమములో ఏపి ఛాంబర్ డైరెక్టర్ రఘురామిరెడ్డి, తిరుపతి ఛాంబర్ అఫ్ కామెర్స్ అధ్యక్షులు మోహన్ రాజు, సెక్రెటరీ వాసుదేవన్, మధుసూదన్ రావు, జిల్లా హెూల్సేల్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరత్నం, కోవె నుండి రాధిక, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులు చిరుధాన్యాలతో చెక్

మదుమేహం, స్థూలకాయం, కేన్సర్, గుండెజబ్బులు వంటి జీవనశైలి వ్యాధులతో బాధపడేవారికి, చిరుధాన్యాల ఆహారం దివ్యౌషధంగా పనిచేస్తుంది. నెమ్మదిగా జీర్ణమయ్యే పిండి పదార్థాల వల్ల మధుమేహం, స్థూలకాయం ఉన్నవారికి ఈ ఆహారం ఎంతో ఉపయోగకరం. ఎక్కువ పీచు పదార్థాలుండడంతో మలబద్ధకం, పేగుల కేన్సర్ వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ ఆహారం చాలా మంచిది. చిరుధాన్యాలలో మెగ్నీషియం, ఇతర ఖనిజ లవణాలు అధికంగా ఉండడం వలన రక్తపోటు, గుండెజబ్బులు కేన్సర్‌లతో బాధపడే వారికి ఈ ఆహారం ఉపశమనాన్ని ఇస్తుంది. చిరుధాన్యాలలో అధికంగా ఉండే 'బి' విటమిను, ఫైటోకెమికల్స్ శరీరంలో కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడమేకాకుండా, కేన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తాయి.

చిరుధాన్యాల సాగులో





రైతులకు అవరోదాలు

చిరుధాన్యాలను తక్కువ ఖర్చుతో సాగు చేయవచ్చునని, ప్రజల్లో వీటి వినియోగంపై అవగాహన పెరిగి, వీటికి డిమాండు పెరుగుతున్న విషయం రైతులకు తెలిసినా, రైతులు ఈ పంటల సాగుకు ఎక్కువగా ఆసక్తి కనపరచడం లేదు. ఎందుకంటే చిరుధాన్యాల సాగు సులభమైనప్పటికీ, కోత తర్వాత వీటిని మార్పిడి చేయడం సమస్యాత్మకంగా రైతులు భావిస్తున్నారు. ఈ పంటల నూర్పిడి కూలీలతో ముడిపడి కష్టంతో కూడుకున్నపని. ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయ కూలీల అందుబాటు అంతంత మాత్రంగానే ఉంది. ఉన్న వారు కూడా ఈ పంటల నూర్పిడి పనుల వలన చర్మ, కంటి ఆరోగ్య సమస్యలు ఎక్కువౌతాయని ఈ పనికి రావడం లేదని రైతులు ఎక్కువగా ఈ పంటల సాగుకు ముందుకు రావడం లేదు. ఈ పంటలను నూర్పిడి చేసే యంత్రాలు అక్కడక్కడ అభివృద్ధి చేసినా, ఈ పంటలను ఎక్కువగా సాగు చేసే చిన్న సన్నకారు రైతులకు ఈ యంత్రాల ధరలు అందుబాటులో లేవనేది రైతుల వాదన. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాస్త్రజ్ఞులు చిరుధాన్యాల నూర్పిడికి సన్న, చిన్న కారు రైతులకు అందుబాటులో ఉండే విధంగా, అన్ని ప్రాంతాలలో చౌకగా, సులభంగా లభించే విధంగా యంత్రాలను రూపకల్పన చేయాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

వాతావరణ మార్పులను తట్టుకొని, ప్రజానీకానికి ఆహార, ఆరోగ్య భద్రతనిచ్చే చిరుధాన్యాల ప్రాముఖ్యతను నేడు అంతర్జాతీయ సమాజం గుర్తించింది. వీటి ప్రాముఖ్యతను రైతులు, వినియోగదారులు మరియు ప్రభుత్వ విధానకర్తలలో అవగాహన కల్పించడానికి భారత దేశ సూచన మేరకు 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి "అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా" ప్రకటించింది. కాబట్టి వాతావరణ పరిస్థితులను తట్టుకొని, మన రైతాంగానికి స్థిరమైన దిగుబడులను ఇవ్వగలిగి, నేడు ప్రజల్లో ప్రబలుతున్న జీవనశైలి వ్యాధుల యాజమాన్యంలో కీలక పాత్ర పోషించగల చిరుధాన్యాల సాగుకు మరియు వినియోగానికి అందరూ తమ వంతు పాత్రను పోషించాల్సిన అవసరం ఉంది.

- మెరుగు భాస్కరయ్య, ఎడిఎ



ప్రజలతో 'ప్రజాశక్తి'



'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అంటూ ప్రజాశక్తి దినపత్రిక 43వ వసంతంలోకి ప్రవేశించింది. 1981 ఆగస్టు ఒకటో తేదీన ప్రజాశక్తి దినపత్రికగా వెలువడింది. 1980వ దశకంలో తెలుగునాట సాగిన అఖిలపక్ష రైతు ఉద్యమం, తదనంతరం ఎగసిన కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువకు ఆలంబనగా నిలిచింది. 90వ దశకంలో దేశవ్యాప్తంగా వచ్చిన నయా ఉదారవాద విధానాలు, వాటితోపాటే రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు సంస్కరణలతో ప్రజలకు కలుగుతున్న నష్టాన్ని, రానున్న ప్రమాదాల గురించి వివరించింది. వినాశకర విధానాలకు వ్యతిరేకంగా పోరాడే కార్మిక, కర్షకులకు, విస్తార ప్రజా సమూహాలకు మద్దతుగా నిలిచింది. 2000వ దశకంలో పాలకులు బషీర్‌బాగ్‌లో, ముదిగొండలో తూటాల వర్షం కురిపించి నిండు ప్రాణాలను బలిగొన్నా, ఆ ఉద్యమాలన్నింటిలోనూ ప్రచారాందోళన సాధనంగా ప్రజాశక్తి తనవంతు పాత్ర పోషించింది.

దేశంలో నయా ఉదారవాద విధానాలకు తోడు మతతత్వ శక్తులూ పెరిగాయి. ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య విద్వేష సృష్టికి మతోన్మాదులు అయోధ్య మొదలు వారణాసి, మధుర వరకు అనేక వివాదాలను లేవనెత్తి రావణకాష్టాన్ని రగిలిస్తున్నారు. కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనలో ప్రజాస్వామ్యం, స్వావలంబన, లౌకికతత్వం, సామాజిక న్యాయం హరించి వేయబడుతున్నాయి. రాజ్యాంగానికి ముప్పు ఏర్పడింది. నిరంకుశ ధోరణులు ప్రబలుతున్నాయి. అటవీ హక్కులకు పాలకులు తూట్లు పొడుస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు, దేశానికి తీవ్ర హాని కలిగించే పరిణామాలన్నింటిపైనా పాఠకులకు ముందస్తు సమాచారాన్ని అందించడంలో ప్రజాశక్తి ముందుంది.



తిరుపతి ఎడిషన్

దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు, ప్రజల ఐక్యతను కాపాడడం కోసం అన్ని సందర్భాల్లోనూ నికరంగా నిలిచింది.

భాషా ప్రయుక్త రాష్ట్రాలను విచ్ఛిన్నం చేయరాదన్న సూత్రబద్ధ వైఖరికి కట్టుబడిన ప్రజాశక్తి, ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకించి సమైక్యత కోసం నిలబడింది. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కూడబలుక్కొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ముక్కలు చేశాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, కడప ఉక్కు, విశాఖ రైల్వేజోన్... ఇలా ఎన్నో హామీలిచ్చినా అవి నీటి మీద రాతలుగా మారాయి. ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర పాలకులను దోషులుగా నిలపడంలోనూ, రాష్ట్రంలోని పాలక, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అవకాశవాద వైఖరిని ఎండగట్టే విషయంలోనూ ప్రజాశక్తి ముక్కుసూటిగా వ్యవహరిస్తోంది. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది 1999లో గానీ, 2022లో గానీ పాలకుల విధానాలను, సంస్కరణల పేరిట సాగుతున్న దోపిడీని ప్రజలకు వివరించింది. ఇటీవల చెత్త పన్ను, ఆస్తి పన్ను పేరిట వేస్తున్న భారాలను ప్రతిఘటించడానికి జనానికి సమాచారాన్ని ఇవ్వడంలో ముందుంది. తరగతుల విలీనం పేరిట విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, వాటి పర్యవసానాలను ప్రజల ముందుంచింది. తమ హక్కుల సాధనకు ఉద్యమించే ఉద్యోగ, ఉపాధ్యాయులు, చిరువ్యాపారులు, మహిళలు, విద్యార్థి, యువజనులకు బాసటగా నిలుస్తోంది.

భారత స్వాతంత్ర్యానికి 75 ఏళు నిండిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. మహనీయుల త్యాగాలతో, ప్రజల పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్యానికి కార్పొరేట్, మతతత్వ శక్తుల మూలంగా ముప్పు ఏర్పడింది. మహత్తర స్వాతంత్ర్య పోరాటంలోనూ ప్రజాశక్తి పాలుపంచుకుంది. 1942లోనే పత్రిక ప్రారంభమైనా పాలకులు నిషేధం విధించడంతో నిలిచిపోయింది. తిరిగి 1968లో వారపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటో తేదీ నుంచి దినపత్రికగా దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం ఎనిమిది కేంద్రాల నుంచి వెలువడుతోంది.

భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య చొరవతో పత్రిక స్థాపన, వ్యవస్థాపక సంపాదకునిగా మోటూరు హనుమంతరావు వేసిన పునాది, పత్రికను విస్తరింపజేయడంలో ఎనలేని కృషి సల్పిన కొరటాల సత్యనారాయణ వంటి మహామహులు, వారి సహచరులు చూపిన మహత్తర మార్గంలోనే ప్రజాశక్తి నడుస్తోంది. పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషుల విశేష ఆదరణ వల్లనే కోవిడ్ విపత్తుతో సహా అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ఈ ప్రస్థానం అప్రతిహతంగా సాగుతోంది. ముమ్ముందు ఇంతకన్నా మిన్నగా ఆదరించి, ఆశీర్వదించాలని మనవి చేస్తున్నాం.

(బి.తులసీదాస్)

ప్రజాశక్తి తొలి సంపాదకుడు మద్దుకూరి చంద్రం



కృష్ణాజిల్లా వెంట్రప్రగడ గ్రామంలో 1907లో జన్మించిన మద్దుకూరి చంద్రశేఖరరావు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి అనేకసార్లు జైలుశిక్షను అనుభవించారు. ఆ తరువాత అంచెలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగి 1935-36లో కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆ పిమ్మట కొంతకాలం కాంగ్రెస్‌లోనే వామపక్షవాదిగా ఉండి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. అటుపిమ్మట కమ్యూనిస్టు పార్టీలో చేరి నాయకత్వ స్థాయికి ఎదిగారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యంలో ఉన్న కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకత్వంలో 1973లో రాజమండ్రిలో నెలకొల్పిన నవశక్తి వారపత్రికకు మద్దుకూరి చంద్రశేఖరరావు సంపాదకులుగా వ్యవహరించారు. ఆ తరువాత ఆ పత్రిక విజయవాడకు తరలించారు. నిర్బంధ కాలంలో రహస్యంగా నిర్వహించిన స్వతంత్ర భారత్‌కు ఆయన సంపాదకుడిగా ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీకి బహిరంగంగా పనిచేయడానికి అవకాశాలు ఏర్పడిన తరువాత పార్టీ అధికార పత్రికగా ప్రారంభించబడిన ప్రజాశక్తి వారపత్రికకు 1942 నుండి 45 వరకూ సంపాదకులుగా ఆయన పనిచేశారు. అటుపిమ్మట 1952లో విశాలాంధ్ర దినపత్రికగా మారినప్పుడు దాని సంపాదకత్వ బాధ్యతలను ఆయన నిర్వహించారు. ప్రారంభంలో ప్రచురించబడిన నవశక్తి, ప్రజాశక్తి , విశాలాంధ్ర పత్రికలకు సంపాదకత్వాన్ని నెరపిన కారణంగా ఆయనకు కమ్యూనిస్టు పత్రికల పితామహుడుగా పేర్కొనడం జరిగింది. పత్రిక సంపాదకుడుగా ఉంటూనే తన వ్యాసాలద్వారా ఆయన అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి ప్రజానాట్యమండలి కృషికి ఎంతగానో తోడ్పడి తెలుగు ప్రజల సాంస్కృతిక పునరుజ్జీవనానికి సహాయపడిన వారిలో ఆయన ప్రముఖులు.

తెలుగు తొలి దినపత్రిక ఆంధ్రపత్రిక



తెలుగులో పూర్తిస్థాయి దినపత్రిక ఆంధ్రపత్రికను స్థాపించి, నిర్వ హించిన కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు చిరకాలం స్మరించుకోదగిన మహనీయుడు.


అంతకుముందు అనేకమంది కొద్దికాలంపాటు చిన్నా పెద్దా పత్రికలు నెలకొల్పి నడిపించి వుండవచ్చు. అవి అంతగా పత్రికా వ్యవస్థలో రాణించలేకపోయాయి. నాగేశ్వరరావు గారు 1908 ఆగస్టు 8వ తేదీన ఆంధ్రపత్రికను తెలుగు వారపత్రికగా స్థాపించారు. ఆయన స్వదేశీ పరిశ్రమలను స్థాపించాలన్న వాంఛతో కలకత్తా, బంబాయివంటి నగరాలను సందర్శించి చివరికి బంబాయిలో అమృతాంజనం పరిశ్రమను నెలకొల్పారు. తెలుగువారిలో స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించాలనే లక్ష్యంతో ఆంధ్రపత్రికను స్థాపించారు. ఆంధ్రపత్రికను 1914 ఏప్రిల్ 1వ తేదీన మద్రాసుకు తరలించి, దానిని దినపత్రికగా వెలువరించారు.

రాజద్రోహం నేరం కింద మూడు సంవత్సరాలపాటు కఠిన కారాగార శిక్ష అనుభవించిన గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారితో మాట్లాడేందుకే కొందరు భయపడే ఆ రోజుల్లో ఆయన్ను 'ఆంధ్రపత్రిక' దినపత్రికకు మొదటి సంపాదకుడిగా నియమించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ యజమాని రామనాథ్ గోయెంకా మద్రాస్‌లో 1938లో తెలుగు దినపత్రికగా 'ఆంధ్రప్రభ'ను స్థాపించేవరకూ తెలుగువారికి ఆంధ్రపత్రిక ఏకైక దినపత్రికగా వెలుగొందింది.

ఆంధ్రపత్రిక ద్వారా తెలుగు ప్రజలను రాజకీయంగానూ, సాంఘికంగానూ చైతన్య పరిచారు. అంతేకాదు. 'భారతి' అనే సాహిత్య పత్రికను కూడా నెలకొల్పి సాహిత్య, సాంస్కృతిక, కళారంగాలను ప్రోత్సహించారు. తన పత్రిక ద్వారా అనేక మంది పాత్రికేయులను, రచయితలను పెంపొందించడానికి సహాయపడ్డారు.

దినపత్రికను నిర్వహించడం ఆ రోజుల్లో ఎంతగానో నష్టదాయకమైనప్పటికీ నాగేశ్వరరావుగారు వెనుకాడకుండా ఆంధ్రపత్రికను కొనసాగించారు.

తెలుగు ప్రజలకు దినపత్రికను తొలిసారిగా అందించి మహత్తర సేవచేసిన కాశీనాధుని నాగేశ్వరరావుగారు అత్యంత పూజనీయుడనీ, ఆయన ఫొటోను ప్రజాశక్తి కార్యాలయంలో వుంచడం సముచితమని సుందరయ్యగారు సలహా ఇచ్చారంటే ఆయన కృషి పట్ల ఎంతగా గౌరవాభిమానాలున్నాయో గ్రహించవచ్చు. నాగేశ్వరరావుగారు కృష్ణా, ఉభయ గోదావరుల సంయుక్త నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర శాసనసభకు పెద్ద మెజారిటీతో ఎన్నికయ్యారు. విజయవాడలోని ఆయనకు చెందిన దుర్గాభవనం కాంగ్రెస్ కార్యకలాపాలకు నిలయంగా ఉండేది. ◆


ప్రజాశక్తి దినపత్రికకు 43వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బి. శ్రీధర్ వర్మ
స్టేట్ మీడియా కో - ఆర్డినేటర్,
తెలుగుదేశం పార్టీ, తిరుపతి


ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన
పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ...
ప్రజల పక్షాన నిలిచి నేడు 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు,
సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
గిరి ఆక్వా మినరల్ వాటర్
రాజీవ్ నగర్, జీవకోన,తిరుపతి


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే
పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ
వాస్తవాలను వెలుగులోకి తెస్తూ,
నినదిస్తూ నేడు 43వ వసంతంలోకి
అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక
విలేకరులకు, సిబ్బందికి
ఇవే మా శుభాకాంక్షలు...
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది
తిరుపతి జిల్లా

ప్రజాశక్తి స్వాగత గీతిక

"ప్రజాశక్తి" దినపత్రిక
నిజ కమ్యూనిజ వేదిక
శ్రామిక జన శ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ధన స్వామ్య వర్గమ్ములు
నినదించే దిన వార్తల
సరిదిద్దుచు జనావళికి
సత్యముచాటే గొంతుక
గణతంత్రము పేరు చెప్పి
గద్దెలెక్కి గద్దించే
అధినాధుల అవినీతిని
హడలగొట్టు అక్లేసిక
చెదరగొట్టు ఝుర్ఝూభ్రిక
వస్తున్నది వస్తున్నది
వాస్తవాన్ని తెస్తున్నది
ప్రఖ్యాపన మార్క్సియము
వ్యాఖ్యానము చేస్తున్నది
నడుం కట్టి తుడుంకొట్టి
నవ మార్గం వేస్తున్నది
సుత్తిపట్టి కొడవలెత్తి
శభరావం చేస్తున్నది
జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాక మెత్తుకుంది

ఆరుద్ర



రెక్కలు తొడిగి..

వేసవి విడిది కేంద్రంగా 'నేలపట్టు'

ప్రజాశక్తి - దొరవారి సత్రం



దేశ విదేశాల నుంచి వలసొచ్చే విహంగాల విడిది కేంద్రంగా నేలపట్టు పర్యాటకులను ఎంతగానో కనువిందు చేస్తోంది. దొరవారిసత్రం మండల కేంద్రానికి తూర్పు దిశగా రెండు కిలోమీటర్ల దూరంలో నేలపట్టు పక్షుల కేంద్రం ఉంది. దీనిని 1976 వ్యన్యప్రాణి విభాగం పక్షులు కేంద్రంగా గుర్తించింది. అప్పటి నుంచి ఈ కేంద్రాన్ని అభివద్ధి పరిచే దిశగా అధికారులు పనులు చేపట్టారు. 450 హెక్టార్లను ఈ కేంద్రానికి కేటాయించారు. ఏటా మార్చి నెల ప్రారంభం కాగానే విహంగాల రాక మొదలవుతుంది. అప్పటి నుంచి ఏప్రిల్ నెలాఖరు వరకూ విదేశాల నుంచి సుమారు 40 జాతుల విహంగాలు నేలపట్టుకు చేరుకుంటాయి. వాటిలో కొన్ని జాతులు: సంతానోత్పత్తి చేస్తాయి. మరికొన్ని వలస జీవితాన్ని గడుపుతాయి. ఈ విహంగాలు అక్టోబరు, నవంబరు వరకూ నేలపట్టు పక్షుల కేంద్రంలోనే ఉంటాయి. అవి అక్కడున్నంత కాలమూ దేశవిదేశాల నుంచి పర్యాటకులు ఈ కేంద్రానికొచ్చి ఆసక్తిగా తిలకిస్తారు.

ఇక్కడకు ఆస్ట్రేలియా, నైజీరియా, సైబియా, ఇజకిస్తాన్, పాకిస్తాన్, ఇండోనేషియా, బర్మా, తదితర దేశాల నుంచి వచ్చే విహంగాలలో గూడ బాతులు, ఫ్లెమింగోలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. అదే విధంగా నత్తగుల్ల కొంగలు, తెల్ల కండణాలు, నీటి కాపులు, పెద్ద స్వాతి కొంగలు, తదితర జాతుల పక్షులు అధిక సంఖ్యలో కేంద్రానికి వచ్చి పర్యాటకులను ఆకర్షిస్తాయి. వలసొచ్చే పక్షుల్లో ప్రధానంగా గూడబాతు జాతి అతి పెద్ద పక్షి జాతి. అవి సంతానాన్ని ఉత్పత్తి చేస్తుండడంతో ఈ కేంద్రాన్ని గూడ బాతులు సంతానోత్పత్తి కేంద్రంగా కూడా పిలుస్తారు. అవి నేలపట్టుకు చేరాక సంతానోత్పత్తి చేస్తాయి. అక్టోబరు, నవంబరు నెలల్లో తిరిగి వాటి స్థావరాలకు వెళ్తాయి. ఆడ పక్షితో జత కట్టిన నాటి నుంచి మగ పక్షి సమీప పులికాట్ సరస్సుకు వెళ్లి ఆహారాన్ని తీసుకొచ్చి ఆడ పక్షితోపాటు పిల్లలకూ అందిస్తుంది. ఆ దశ్యాలు పర్యాటకులకు ఆహ్లాదాన్నిస్తాయి. ఇలా మరికొన్ని జాతులు నీటిలో ఈదడం, మరికొన్ని పక్షులు చేసే విన్యాసాలు కూడా ముచ్చటగా ఉంటాయి. కడప చెట్లపై విహంగాలు ఎంత సందడి సందడిగా రద్దీగా ఉంటాయో వాటిని తిలకించేందుకు వచ్చే పర్యాటకులు కూడా నేలపట్టులో అలాగే కన్పిస్తారు.

కడప చెట్లపై గూడబాతులు



నేలపట్టు కేంద్రానికి ఒకటి, రెండు విహంగాలు రాగానే వర్షాలు వస్తాయనే దానికి సూచనలు. రైతులు వ్యవసాయ పనులకు సిద్ధం కావాలని ఈ విహంగాలే చెబుతాయి. ఏటా విహంగాల రాక మొదలుకాగానే వర్షాలు సమద్ధిగా కురిసి, రైతులు వ్యవసాయ పనులు చేపట్టడం ఇక్కడ ఆనవాయితీ. అందుకే మార్చి, ఏప్రిల్ నెలల్లో ఆకాశంవైపు ఏ విహంగం కన్పించినా దేవత పక్షులు వచ్చాయంటూ అక్కడ రైతులు ఆనందపడతారు. ఈ విహంగాలకు ఎటువంటి హానీ తలపెట్టకుండా చుట్టు పక్కల గ్రామ ప్రజలు విహంగాలకు రక్షణ కల్పిస్తారు.



ఆకట్టుకుంటున్న జింకల పార్క్

నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రానికి వచ్చే పర్యాటకులకు స్వాగతం చెప్పే విధుగా ఉన్న జింకల పార్కు, పర్యాటకులను ఆకట్టుకుంటోంది. ఈ పార్కులో ఒకప్పుడు సుమారు 25 జింకలు వరకూ ఉన్నాయి. జింకల పార్కు, వద్ద పర్యాటకులు గంటల కొద్దీ జింకలను తిలకించే వారు. ప్రస్తుతం ఈ పార్కులో జింకల సంఖ్య తగ్గడంతో పర్యాటకుల్లో కొంత అసంతప్తి ఉంది. ఈ కేంద్రంలో నేలపట్టు, నమూనా, పిల్లల పార్కు వీడియో చిత్రాలను తిలకించేందుకు ప్రత్యేకమైన గదిని ఏర్పాటు చేశారు.

ఏటా పక్షుల పండుగ

నేలపట్టు పులికాట్ కేంద్రాలకు వచ్చే విహంగాల రాక సందర్భంగా ఏటా సూళ్లూరుపేట కేంద్రంగా ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించడం ఆనవాయతీజ కొన్నేళ్లుగా మూడు రోజులు పాటు ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రకరకాల కళాకారుల స్టాళ్లును ఏర్పాటు చేస్తారు. శ్రీహరి కోట రాకెట్ కేంద్రం వారు ఏర్పాటు చేసే రాకెట్ నమూనాలు ఈ ఫెస్టివల్‌లో అందాన్నిస్తాయి. ఇతర జిల్లాల నుంచి కూడా వివిధ జాతుల పొడిగేదెలు, ఆవులు, ఒంగోలు జాతి ఎద్దులను తీసుకొస్తారు. వీటితోపాటు సాంస్కతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. మొత్తంమ్మీద నేలపట్లు కేంద్రం పర్యాటకులకు ఎంతో ఆహ్లాదాన్నిస్తున్నాయి. అయితే కరోనా మహమ్మారి పక్షుల పండుగ మీద కూడా పడింది. ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తూ వస్తున్న పక్షుల పండుగను కరోనా కారణంగా నిలిపివేశారు. దీంతో ఈ పండను తిలకించే పక్షుల, పర్యాటక ప్రేమికులు ఈ ఆహ్లాదాన్ని కోల్పోయారు. కరోనా తగ్గుమొహం పట్టిన తరువాత, లాక్‌డౌన్‌లు ఎత్తివేసిన అనంతరం మళ్లీ నేలపట్టులో సందడి కనిపించింది.











లాజిస్టిక్స్ సంస్థల హబ్‌గా 'శ్రీసిటీ'

భారత ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' విధానం వలన తయారీ రంగంతోపాటు వివిధ సంబంధిత రంగాలు విస్తత స్థాయిలో అభివద్ధి చెందుతున్నాయి. అటువంటి విభాగాల్లో లాజిస్టిక్స్ పరిశ్రమ గణనీయంగా పెరుగుతున్నది. సరఫరా గొలుసులో లాజిస్టిక్స్ సేవలను అందించే సంస్థలు, తయారీ, ఎగుమతి, దిగుమతి వ్యాపారాల నిర్వహణలో కీలకమైన పాత్రను పోషిస్తాయి. లాజిస్టిక్స్ సంస్థలు అన్ని ఉత్పాదక రంగాలకు, ప్రత్యేకించి ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్.ఎం.సి.జి) పరిశ్రమకు ప్రధాన సేవలను అందిస్తాయి. తమ కస్టమర్ పరిశ్రమల ఉత్పత్తులను జాగ్రత్తగా నిల్వ చేయడం, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు ఆ వస్తువులను సకాలంలో సురక్షితంగా రవాణా చేయడం వంటి సేవలను నిర్వహిస్తాయి.

ఈ కోవలో లాజిస్టిక్స్ సంస్థల కేంద్రంగా శ్రీసిటీ వేగంగా అభివద్ధి చెందుతోంది. దేశ, విదేశాలకు చెందిన రెండు వందలకు పైగా ప్రముఖ తయారీ సంస్థలు, వివిధ పారిశ్రామిక రంగాలలో వివిధ వస్తువులను ఉత్పత్తి చేస్తూ, శ్రీసిటీని 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో మేటిగా నిలిపాయి. ముఖ్యంగా ఆటోమొబైల్, ఏసీ, ఎఫ్.ఎం.సి.జి, ఆహార పానీయ, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ రంగ పరిశ్రమలకు కేంద్రంగా శ్రీసిటీ అవతరించింది. ఆయా పరిశ్రమలకు నమ్మకమైన లాజిస్టిక్స్ సేవలను అందించేందుకు పలు ప్రముఖ థర్డ్-పార్టీ లాజిస్టిక్స్ (3పిఎల్) సంస్థలు శ్రీసిటీలో తమ శాఖలను ఏర్పాటు చేశాయి. సమీపంలో జాతీయ రహదారి, రైలు, నౌకా, విమాన రవాణా





వసతులతో మంచి స్థాన ప్రయోజనం కలిగిన శ్రీసిటీని తమకు అత్యంత అనుకూల ప్రదేశంగా ఈ సంస్థలు ఎంచుకుంటున్నాయి. దీంతో పాటు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, సరఫరాదారులు, వినియోగదారులు ఒకే ప్రదేశంలో ఉండటం వంటి వివిధ అంశాలు ఇక్కడి వ్యాపార అనుకూల పర్యావరణ వ్యవస్థను పెంపొందిస్తున్నాయి. .

లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ కోసం ప్రత్యేక జోన్

పెరుగుతున్న భారత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా, శ్రీసిటీలో లాజిస్టిక్స్ అండ్ వేర్ హౌసింగ్ పరిశ్రమల స్థాపనకు అనువుగా, 250 స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో 250 ఎకరాలు, దేశీయ పారిశ్రామిక జోన్‌లో 250 ఎకరాలను ప్రత్యేకంగా ఎల్ అండ్ డబ్ల్యు జడ్ జోన్ ఏర్పాటు చేసి, అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పరిచారు. శ్రీసిటీ పరిశ్రమలకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలోని ఇతర తయారీదారులకు సైతం నిల్వ, పంపిణీ ఇతర లాజిస్టిక్స్ సేవలను ఈ జోన్ అందిస్తున్నది.

ప్రముఖ థర్డ్-పార్టీ లాజిస్టిక్స్ (3పిఎల్) సంస్థలు

ప్రపంచ వ్యాప్తంగా లాజిస్టిక్స్, గిడ్డంగుల అవసరం పెరగడంతో ప్రముఖ సంస్థలైన సిద్దార్థ లాజిస్టిక్స్, నిట్సు లాజిస్టిక్స్, ఇండోస్పేస్, కోల్డ్‌మ్యాన్, టి.సి.ఐ, మింమ్‌కో, డి.ఎఫ్.ఎస్, కెర్రీ ఇండెవ్ శ్రీసిటీలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. ఈ కంపెనీలన్నీ ఉత్తమ సేవలను అందిస్తున్నాయి. ఆధునిక పరికరాలతో నిర్వహణ, ర్యాకింగ్ సిస్టమ్‌లను కలిగి వుండి అధునాతన సాంకేతికతతో ఉష్ణోగ్రత-నియంత్రిత వేర్‌హౌసింగ్ అండ్ లాజిస్టిక్ సేవలను అందిస్తున్నాయి. తయారీదారులకు ఉత్పత్తి డిమాండ్లకు అనుగుణంగా, అదనపు గిడ్డంగి వసతులను 3పిఎల్ సంస్థలు ఏర్పరచుకుంటారు. తయారీ నుండి వినియోగం వరకు ఎండ్-టు-ఎండ్ పరిష్కారాలను అందిస్తారు. వారు స్టఫింగ్, డి-స్టఫింగ్, కార్గో అగ్రిగేషన్, కస్టమ్ క్లియరెన్స్, సార్టింగ్, లేబులింగ్, ప్యాకేజింగ్ వంటి విలువ ఆధారిత సేవలను అందిస్తారు. మొత్తంగా దాదాపు 7,50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పైన పేర్కొన్న సేవలు అందుబాటులో వున్నాయి. గమనించదగ్గ ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ సంస్థలన్నీ నూటికి నూరు శాతం మురుగునీటి రీసైక్లింగ్, వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ కొరకు హరిత కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి.

సిద్ధార్థ లాజిస్టిక్స్ కు 'అతిపెద్ద దిగుమతిదారు' అవార్డు

శ్రీసిటీకి చెందిన సిద్ధార్థ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు 2021-22 ఆర్థిక సంవత్సరంలో 'అతిపెద్ద దిగుమతిదారు' అవార్డు దక్కింది. ఏడాదిలో సిద్ధార్థ లాజిస్టిక్స్ రూ. 1.47 లక్షల కోట్ల దిగుమతులతో పాటు రూ. 16,293 కోట్ల దిగుమతి సుంకం చెల్లించింది. సిద్ధార్థ లాజిస్టిక్స్ 2014లో శ్రీసిటీలో తన యూనిట్‌ను ప్రారంభించింది. ఇది వివిధ విదేశీ, స్వదేశీ కంపెనీలకు చెందిన డిఫెన్స్ ఏరోస్పేస్, బంగారు లోహాలు ఇంకా పలు ఉత్పత్తులకు గిడ్డంగి సదుపాయాలను కల్పిస్తూ పెద్దఎత్తున దిగుమతులు, ఎగుమతులు నిర్వహిస్తుంది.

అత్యాధునిక గిడ్డంగి, కోల్డ్ స్టోరేజీ సామర్థ్యాలను కలిగి ఉండి, సరఫరా గొలుసును క్రమబద్ధీకరించడం, మధ్యవర్తుల పాత్రను తగ్గించడం వంటి చర్యలతో శ్రీసిటీలోని 3పిఎల్ ప్రొవైడర్లు విస్తరిస్తున్న గిరాకీకి అనుగుణంగా, సకాలంలో, సమర్థవంతమైన సేవలను అందిస్తున్నాయి.

(వళిగళం గోపి, తిరుపతి బ్యూరో)



ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ ఖాయం

ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం

పిసిసి కార్యదరి యార్లపల్లి గోపి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్



కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని, బిజెపి ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారని, కార్పొరేట్ సంస్థలు కోట్లు వెనకేసుకుంటున్నాయని, పేదలు పేదలుగా మిగిలిపోతున్నారు. వచ్చే ఏడాది కాంగ్రెస్‌పార్టీ కేంద్రంలో అధికారంలో రావడం తథ్యమని పిసిసి కార్యదర్శి యార్లపల్లి గోపి 'ప్రజాశక్తి' వార్షికోత్సవం సందర్భంగా పేర్కొన్నారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, పిసిసి కార్యదర్శి గిడుగు రుద్రరాజు ఆదేశాలమేరకు తిరుపతి జిల్లాలో ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్నాం. రాహుల్ గాంధీ జోడో యాత్ర దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. కేంద్రంప్రభుత్వం అవలభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను రాహుల్ గాంధీ ఎండగట్టాడంతో అనేక రాష్ట్రాల్లో బిజెపికి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ఎండగడుతూనే ఉంది. ముఖ్యంగా నిత్యవసర ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజీల్ ధరలపై ప్రజా ఉద్యమాలు చేశాం. జీఎస్‌టికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేశాం. విద్యుత్ ఛార్జీలపై ప్రజలను సమీకరించి ధర్నాలు చేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారపార్టీకి వ్యతిరేకంగా పోరాటం చేశామన్నారు. టిటిడి ఉర్యోగులకు ఇళ్లస్థలాలు, అటవీ కార్మికులను రెగ్యులర్ చేయాలని పోరాటాలు చేశామన్నారు. తాను పిసిసి కార్యదర్శి అయిన తరువాత నిత్యం ప్రజా సమస్యలను గుర్తించి వారి సమస్యల పరిష్కారం కోసం అధికార్ల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేలా చేశానన్నారు. తిరుపతి మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్ సూచనతో నిత్యం ప్రజాసమస్యలపై దీక్షలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌చార్జీలు పెంపుకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ప్రత్యేకహోదాపై నిత్యం ఇంటా, బయట పోరాటాలు చేస్తూనే ఉన్నాం. ప్రజలు కాంగ్రెస్‌పార్టీని అధికారంలో తీసుకువస్తే ప్రత్యేకహోదా తీసుకువచ్చి రాష్ట్ర ప్రజలసమస్యలను తీర్చడం జరుగుతుంది. విశాఖ ఉక్కు ప్రవేట్‌పరం కాకుండా నిరసన దీక్షలు చేశాం. రైల్వే ప్రవేటికరణపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు జరిగాయి. స్థానికులకు టిటిడి ఉచిత దర్శనాలు కల్పించాలని టిటిడి పరిపాలన భవనం వద్ద ఉద్యమాలు చేశాం. చెరకు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఢీల్లిలో ఆందోళన చేసి వారికి న్యాయం జరిగేలా మద్దతు ధర పెంచడం జరిగింది. తిరుపతిలో దొంగ ఓట్లు నమోదు కాకుండ అధికారపార్టీతో పోరాడాం. గత ఏడాది తిరుపతి వర్షాల వల్ల ఇళ్లు కోల్పోయిన బాధితులకు అండగా నిలిచాం. పంటలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేశాం. విద్యార్థులకు స్కాలర్‌షిప్ కోసం యూనివర్శిటి దిగ్బంధం చేశామన్నారు. తిరుపతి రైల్వేస్టేషన్ అంతర్జాతీయస్టేషన్, తిరపతి అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు బోయింగ్ విమానాల కోసం పోరాటం చేశాం. రేణిగుంట ఎస్వీ ఘగర్ ఫ్యాక్టర్లీ ప్రవేటపరం కాకుండ ధర్నా చేశాం. రేణిగుంట సిఆర్ఎస్ క్యారేజ్ రిపేరుషాపు సామార్థ్యం పెంపుకోసం ఎన్నో పోరాటాలు చేశాం. భూములు కోల్పోయిన బాధితులకు అండగా కాంగ్రెస్‌పార్టీ నిలిచింది. కాంగ్రెస్‌తోనే కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అభివృది జరుగుతుంది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలి.





మలేషియాకు మహిళా వర్సిటీ విసికి ఆహ్వానం



ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ విసి ఆచార్య డి. భారతిని యూనివర్సిటీ మలేషియా కెలన్టన్ (యుఎంకె) ఆహ్వానించింది. ఈ మేరకు ఆమె ఈ నెల 29న మలేషియా బయలుదేరనున్నారు. ఈ సందర్భంగా మహిళ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డి. భారతి మాట్లాడుతూ యు.ఎం.కె మలేషియా వర్సిటీతో మహిళా వర్సిటీ అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయు) కుదుర్చుకో నున్నదని, దీనివలన మహిళా యూనివర్సిటీ అంతర్జాతీయంగా ఇంకా అభివద్ధి చెందగలదని తెలిపారు. ముఖ్యంగా సైన్సెస్ విభాగాలలో సంయుక్తంగా అకడమిక్ అంశా లు పొందుపరచటం, ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్, స్టూడెంట్ ఎక్స్చేంజ్, స్టూడెంట్ ఇంటర్షిప్స్ తదితర అంశాల లో ఎంవోయు కుదుర్చుకోనున్నట్టు తెలిపారు. కాన్ఫరెన్స్ లో భాగంగా ఈ ఎంఓయు మీద సంతకాలు చేయనున్నారు. అదేవిధంగా 30వ తేదీ మలేషియాలోని మరో యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మలేషియా టెరింగన్ ను (యుయంటి) సందర్శించనున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా స్టింగ్ లెస్ లెస్ బి హనీ ప్రాజెక్టును సందర్శించనున్నారు.

'అమర రాజా స్కిల్ డెవలప్మెంట్'లో దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి : అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపకార వేతనంతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించనున్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను స్థాపించారు. ఇప్పటివరకూ 14 బ్యాచ్‌లుగా 1314 మంది నిరుద్యోగ యువత తమ ట్రైనింగ్ పూర్తి చేసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సంస్థలోనే పర్మినెంట్ ఉద్యోగ అవకాశం కల్పించారు. ప్రస్తుతం 17 బ్యాచ్‌ల్లో 1230 మంది శిక్షణ పొందుతున్నారు. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఎంపికైన విద్యార్థులకు శిక్షణా కాలంలో మూడు నెలలకు 7,500, తదుపరి 21 నెలలు 11,453 నుంచి 11853 మంది వరకూ ఉపకార వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు ‌ల9000024919, 9100477371 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. నిరుద్యోగులు శిక్షణా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని కోరారు.







ప్రజాసేవలో డాక్టర్ పిసి రాయులు

అనేక కమిటీల్లో ఆయనకు చోటు



ప్రజాశక్తి-తిరుపతి టౌన్

తిరుపతికి చెందిన డాక్టర్ పిసి రాయులు అంటే తెలియనివారు ఉండరు.. ఎందుకంటే 35 ఏళ్లుగా ఆయన చేస్తున్న సేవలే ఆయనను ప్రజలకు దగ్గర చేసింది. ఈ సేవే ఆయనకు అనేక కమిటీల్లోనూ చోటు కల్పించింది. కష్టాలొచ్చినపుడు జనం వెన్నంటే ఉండి సాయం చేయడం వల్ల ఆయనను జనం మనిషిగానూ మన్ననలు పొందుతున్నారు. ఆయన చేస్తున్న సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి పిసిఆర్ వేర్‌హౌసింగ్ ఛైర్మన్‌గానూ, సౌత్ సెంట్రల్ రైల్వే, జోన్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులుగానూ, కస్తూరిబా గాంధీ ట్రస్టు, ఎఫ్‌సిఐ సభ్యులుగానూ, గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వంటి కేంద్ర మంత్రిత్వ శాఖల కమిటీ సభ్యులుగానూ వ్యవహరిస్తున్నారు.

2020 కోవిడ్ సమయంలో ఆయన పేదలతో పాటు, పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులను, దుస్తులను, ఇంటి సామాగ్రి, కోవిడ్ మందులను పంపిణీ చేశారు. తిరుపతి ప్రజలకే కాకుండా అవసరమైన ప్రతిచోటా అనేక సేవా కార్యక్రమాలు చేశారు. ప్రతి సంవత్సరం గాంధీజయంతి, వర్ధంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి, పేదలకు అన్నదానం, ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడం ఎప్పటినుంచో ఆనవాయితీగా వస్తోంది. డాక్టర్ పిసి రాయులు జన్మదినం సందర్భంగానూ అదే ఒరవడి కొనసాగిస్తూ అన్నదానంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉంటున్న పేదలకు రక్తదానం చేస్తూ ప్రజా మన్ననలు పొందుతున్నారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పు, ఉన్నత విద్య చేసేవారికి పేదలకు ఫీజులు కట్టి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. ఉన్నత విద్య చదివిన పేద విద్యార్థులను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలూ కల్పిస్తున్నారు. పిసిఆర్ వేర్‌హౌసింగ్‌లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించి ఆదుకుంటున్నారు.






అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా పేద మహిళాలతో మహిళ దినోత్సవం జరుపుకుని వారికి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడమే కాకుండ, వారికి బట్టలు పంపిణి చేసే అనావాయితీ పిసి రాయులకు ఉంది. గాంధీజయంతి సందర్భంగా తిరుపతిలో 2021లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన విద్యార్థితో గాంధీచిత్రపటాన్ని మట్టితో గీయించి ప్రదర్శించారు. ఈ చిత్రం చాలా మందిని ఆకట్టుకుంది. తిరుపతితో పాటు గ్రామీణప్రాంతాల్లోనూ డాక్టర్ పిసిరాయులు అనేక సేవ కార్యక్రమలు చేస్తున్నారు. ప్రధానమంత్రులు, రాష్ట్రపతులు, రాష్ట్రముఖ్యమంత్రుల జన్మదినం సందర్భంగానూ అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. రుయా ఆసుపత్రులో రోగులకు కావాల్సిన పరికారాలు కూడా డాక్టర్ పిసి రాయులు ఆందించారు. రోగులకు ఉచిత మందులను తన సొంత ఖర్చులతో ఇప్పించారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ పరికరాల సౌకర్యమూ రోగులకు కల్పించారు. ప్రభుత్వ కళశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందించేవారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నెన్నో కార్యక్రమాలు ఆయన చేసిన సందర్భాలు ఉన్నాయి. డాక్టర్ పిసి రాయులు ప్రస్తుతం కూడా సేవా కార్యక్రమాలో మునిగి తేలుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా ఢిల్లీస్థాయిలో పనులూ చేస్తున్నారు. ముఖ్యంగా తిరుపతికి ప్రత్యేక రెళ్లు రావడానికి డాక్టర్ పిసి రాయులు పాత్ర ఉంది.



పక్షుల సోయగం...పులికాట్ తీరం


ప్రజాశక్తి-సూళ్లూరుపేట



భారత దేశంలో రెండవ అతిపెద్ద ఉప్పు నీటి సరస్సుగా పేరొందిన పులికాట్ సరస్సు నేడు జలకళతో తొలకరిస్తుంది. ఈమధ్య కాలంలో వర్షం నీటితో కళకళలాడుతూ పక్షుల కిలకిల రావాల మధ్య పులికాట్ సందర్శకులను ఆకర్షిస్తుంది. ఈ సరస్సు ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాలలో విస్తరించి ఉంది. తిరుపతి జిల్లాలో 5వ నెంబర్ జాతీయ రహదారికి సమీపంలోనే పులికాట్ ఉంది. బంగాళాఖాతాన్ని పులికాట్ సరస్సును 59 కిలోమీటర్లు పొడవున వేరు చేస్తూ శ్రీహరికోట దీవి ఏర్పడింది. ఈ సరస్సు దక్షిణం వైపున పల్లవర్ కాడ్ వద్ద సముద్రంలో కలుస్తుంది. దీనిని పులికాట్ ముఖద్వారం అంటారు. ఈ సరస్సు ప్రస్తుతం మూడు ముఖద్వారాల ద్వారా బంగాళాఖాతంలో చేరుతుంది. ఉత్తరం వైపు కొండూరు పాలెం, మధ్యలో రాయదొరువు, దక్షిణం వైపున పల్లవార్ కాడ్ వద్ద సముద్రంలో కలుస్తుంది.

పూర్వం పల్లీయ కట్టగా పేరుందిన ఈ తీర ప్రాంతం గ్రామం డచ్ దేశస్థుల వాడుకలో పడి పులికాటుగా మారింది. ఈ గ్రామం వద్ద ఉన్న ముఖద్వారమే పులికాట్ సరస్సుకు ఆధారంగా ఉంటుంది. దీంతో పులికాట్ సరస్సుగా నిలిచిపోయింది. ఈ సరస్సు వర్షాకాలంలో ఉప్పు సాంద్రతను పూర్తిగా కోల్పోయి మళ్లీ వేసవి కాలంలో సముద్రపు నీరు రావడంతో ఉప్పుగా మారుతుంది. సముద్రంలోని ఆటుపోటులతో ఈ సరస్సులో ఉప్పు శాతం హెచ్చుతగ్గులుగా ఉంటుంది. అక్టోబర్, నవంబర్ నెలలో ఈ సరస్సులో వర్షాల కారణంగా నీటిమట్టం తేడాలు ఎక్కువగా ఉంటాయి.

ఈ సరస్సులో 16 దీవులు. దీని తీరం వెంబడి 30 గ్రామాలు ఉన్నాయి. ఈ దీవులు గ్రామాలలోని ప్రజల జీవనాధారం పులికాట్ సరస్సు మాత్రమే. ఇక్కడి ఆహ్లాదకర వాతావరణానికి విదేశీ పక్షులు వలస వస్తుంటాయి. ఈ తీరం వెంబడి ఏ కాలంలో నైనా పచ్చగా ఉండేటటు వంటి చిట్టడవులు ఉన్నాయి. పక్షులకు హాని కలిగించే క్రూర మగాలు మచ్చు కైనా కనిపించవు. ఈ సరస్సుకు ఇరాన్, పాకిస్తాన్, నైజీరియా ,దక్షిణాఫ్రికా, శ్రీలంక నుంచి పక్షులు వలస వస్తాయి. ఇక్కడకు మొత్తం 115 రకాల పక్షులు వలస వచ్చి పోతుంటాయి. ఈ సరస్సుకు అధిక సంఖ్యలో తమ సంతానోత్పత్తి కోసం ప్లేమ్మింగ్ జాతి పక్షులు వస్తాయి. వీటి సంఖ్య దాదాపు 15 వేల వరకు ఉంటుంది. పేలికాన్స్, పెయింటెడ్, స్టాక్స్, గ్రేహీరోన్స్, కార్ మొరాక్స్, సౌండ్ పైపర్స్ ,పిన్ పెయింట్స్ తదితర పక్షులు కూడా వలస వస్తాయి. అక్టోబర్ నుంచి మార్చి నెలల మధ్యకాలంలో సరస్సును సందర్శించడానికి ఎక్కువగా సందర్శకులు వస్తుంటారు. దక్షిణ భారతదేశంలో పక్షుల రక్షిత కేంద్రంగా పులికాట్ సరస్సు పేరు నలుమూలల వ్యాప్తి చెందింది. పక్షుల ప్రవత్తి రీత్యా దీనిని పక్షుల వలస కేంద్రంగా 1976 లో ప్రభుత్వం గుర్తించింది. ఇచ్చటి పక్షులకు ఆహారంగా సరస్సులో రొయ్యలు, 65 రకాల చేపలు లభిస్తాయి. ఇక్కడికి దగ్గరలోనే నేలపట్టు వలస కేంద్రంలోకి సంతానోత్పత్తి చేసుకోవడానికి వివిధ రకాల పక్షులు వస్తుంటాయి. ఈ పక్షులన్నీ ఆహార సేకరణకు మాత్రం పగలంతా పులికాట్ లో విహరిస్తాయి. ఈ సరస్సుపై 20వేల మంది జాలర్లు జీవనోపాధి సాగిస్తున్నారు. ఏడాదికి 12 మెట్రిక్ టన్నుల చేపలను వేటాడుతుంటారని తెలిసింది. పులికాట్ సరస్సు పరిధిలో చిట్టమూరు, దొరవారిసత్రము, దుగ్గరాజా పట్టణం, సూళ్లూరుపేట, తడ మండలాలు ఉన్నాయి.



సాహసోపేతం ..'అభినయ్'ప్లాన్

తిరుపతికి ఆభరణాలుగా 'రహదారులు'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'అభివృద్ధి అంటే ఏమిటో మా హయాంలో చేసి చూపించాం.. నిర్మిస్తున్న మాస్టర్‌ప్లాన్ రహదారులు తిరుపతికి ఆభరణాలుగా అందంగా ఉన్నాయి. రహదారుల మధ్య డివైడర్లు పచ్చదనంతో సుందరీకరణతో సొగసు నింపుకుని ఉన్నాయి.. దీర్ఘకాలికంగా ఉన్న ట్రాఫిక్ సమస్యకు చెక్ చెప్పినట్లయ్యింది.. అందమైన రహదారుల మధ్య శ్రీనివాససేతు నిర్మాణం కంఠాభరణంగా ఉంది' అని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి అన్నారు. 'ప్రజాశక్తి' వార్షికోత్సవం పురస్కరించుకుని తిరుపతి అభివృద్ధిని వివరించారు.



స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ముస్లీం సోదరులతో

తిరుపతి అభివృద్ధి అంటే ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డితో పాటు మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సహకారం మరువలేనిది. ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకుని ముందుకుపోతున్నాం. తిరుపతి నగరం విస్తరిస్తూ, యాత్రికుల సంఖ్య పెరుగుతోంది. ట్రాఫిక్ సమస్య నివారణకు 18 మాస్టర్‌ప్లాన్ రోడ్లు వేయడానికి పూనుకున్నాం. కౌన్సిల్లో తీర్మానించాం. ఇందులో 12 మాస్టర్‌ప్లాన్ రోడ్లను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చాం. మిగిలినవి నిర్మాణంలో ఉన్నాయి. 12 మాస్టర్ ప్లాన్‌రోడ్లలో 40, 60, 80, 100 అడుగుల రోడ్లు వేశాం. ఈ రోడ్లు అందుబాటులోకి రావడం వల్ల బెంగుళూరు, చెన్నయ్, హైదరాబాద్, ఇటు కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాల నుంచి వాహనాలు తిరుపతి నగరంలో సులువుగా వస్తున్నాయి. వీటితో పాటు ఎస్వీయూలో రెండు మాస్టర్‌ప్లాన్లు రోడ్లు వేయడానికి కౌన్సిల్ సమావేశంలో ఒప్పించాం. ఎస్వీయూ రహదారులపై అఖిలపక్షాలు ఆందోళన చేయడంతో అందరితో మాట్లాడి మెప్పించి, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఒప్పించారు. వీటితో పాటు 12 ఇంటర్ లింక్ రోడ్లు వేయాలని తాజాగా కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించి తీర్మానం చేశారు. ఈ రోడ్లు పూర్తయితే తిరుపతిలో ఎక్కువ శాతం ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని భావిస్తున్నాం. భావితరాలు ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తతో యుద్ధప్రాతిపదికన రహదారులను నిర్మిస్తున్నాం. ఈ మాస్టర్‌ప్లాన్ రోడ్లకు శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలు చేసిన వారి పేర్లను పెట్టడం విశేషం.

మాస్టర్ ప్లాన్ రోడ్లు వేయడంతో పాటు రోడ్డుకి ఇరువైపులా సెంట్రల్ లైటింగ్ తో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు అందుబాటులో రావడంతో ప్రజలు సంతోషిస్తున్నారు. తిరుపతి అభివద్ధికి మరిన్ని మాస్టర్ ప్లాన్ రోడ్లు ఏర్పాటు చేయాలని యువ నేత భూమన అభినయ్ రెడ్డి ప్రకటించారు. తిమ్మాయుడుపాళ్యెం తోపాట మరి కొన్ని ఇంటర్‌లింకు రోడ్లు వేయనున్నారు. తిరుపతికి డబుల్ డెక్కర్ బస్సు తీసుకువచ్చి యాత్రికులకు ఉపయోగపడేలా చేయనున్నారు.

శర వేగంగా శ్రీనివాస సేతు పనులు

శ్రీనివాస సేతు 648 కోట్ల రూపాయలతో స్మార్ట్ సిటీలో నిర్మాణం చేస్తున్నారు. ఇందులో టిటిడి 63 శాతం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ 300 కోట్లు, మిగిలినవి పి పి పి పద్ధతిలో ఖర్చు చేస్తున్నారు. శ్రీనివాస శేతు ఇప్పటివరకు 90 శాతం వరకు పనులు పూర్తి చేశారు. మిగిలిన 10 శాతం పనులు తిరుపతి రేణిగుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి మీద జరుగుతున్నాయి. సెప్టెంబర్ నెలలో శ్రీనివాస సేతు పనులు పూర్తి చేసేందుకు డిప్యూటీ మేయర్ భూమన అభి య్ రెడ్డి ప్రతిరోజూ పనులు పరిశీలించడమే కాకుండా పనులు త్వరగా ఏ విధంగా ఆఫ్ కాన్ కంపెనీతో సంప్రదింపులు ఎప్పటికప్పుడు జరుగుతూనే ఉన్నాయి. వచ్చేనెల గరుడ సేవ రోజున సీఎం చేతుల మీదుగా శ్రీనివాస సేతు ప్రారంభించాలని భావిస్తున్నారు.

నాలుగు అండర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు ప్రతిపాదన

నగరంలో ట్రాఫిక్ సమస్య నివారణ కోసం నాలుగు అండర్ బ్రిడ్జిలు నిర్మాణానికి డిప్యూటీ కౌన్సిల్లో ప్రతిపాదన సిద్ధం చేశారు. అందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఇందులో హీరో హెూండా షోరూం రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయనున్నారు. దీంతోపాటు కాటన్ మిల్లు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని నిర్ణయించారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న వెంకటేశ్వర థియేటర్ వెళ్లే మార్గంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని తీర్మానం చేశారు. తర్వాత పద్మావతి ఫ్లోర్ మిల్ రైల్వే బ్రిడ్జి కూడా పరిశీలనలో ఉంది.


ప్రారంభానికి సిద్ధంగా స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు

తిరుపతి స్మార్ట్ సిటీ పథకంలో జరుగుతున్న ప్రాజెక్టులు ప్రారంభానికి సిద్ధంగా ఉండే విధంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి చర్యలు చేపట్టారు. ఇందులో తుడా వద్దా ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు 95 శాతం పూర్తయింది. తుడా కార్యాలయం పక్కనే ఆడిటోరియం కూడా 98 శాతం పనులు పూర్తి అయింది. వినాయక సాగర్ వ ద్ద పనులు 90శాతం పూర్తయింది. మిగిలిన 10 శాతం పనులు వినాయక చవితి ముందే ప్రారంభించి అందుబాటులోకి తేవాలని భావిస్తున్నారు. దీంతో పాటు ప్రకాశం పార్క్ వద్ద స్మార్ట్ సిటీ పథకంలో ఆధునికరణ చేశారు. నగరంలో ఆరు చోట్ల ఫ్రీ లెఫ్ట్ పనులు చేపట్టారు.

స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు కోసం ప్రయత్నం

తిరుపతి నగరం స్వచ్ఛ సర్వేక్షన్ 2023-24 సంవత్సరంలోనూ మెరుగైన ర్యాంక్ సాధించడానికి డిప్యూటీ మేయర్ భూమన వినయ్ రెడ్డి పలు ఏర్పాట్లను చేపట్టేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో ప్రభుత్వ గోడలు వినియోగించుకొని అందమైన బొమ్మలను తీర్చిదిద్దుతున్నారు. తడి పొడి చెత్త సేకరణ, బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదు. తిరుపతి యాత్ర స్థలం సంబంధించిన చిత్రాలను గోడలపై పెయింటింగ్ తో వేయడం జరిగింది. త్వరలోనే కేంద్ర బందం తిరుపతికి రానుంది. దీంతో తిరుపతిని అందంగా తీర్చిదిద్దుతున్నారు.





శెట్టిపల్లి భూములకు మహర్దశ


తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ లో శెట్టిపల్లి పంచాయతీ విలీనం కావడానికి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి ప్రత్యేక పాత్ర పోషించారు. శెట్టిపల్లి రైతులు స్థలాలు కలిగిన పేదలతో చర్చించి వారి భూములు ప్రభుత్వం తీసుకోకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సంప్రదించారు. శెట్టిపల్లి పంచాయతీ విలీనం కావడం వల్ల అక్కడ అభివద్ధి పనులు చేసేందుకు చర్యలు చేపట్టారు. రెండు కోట్ల రూపాయలతో రహదారులు నిర్మించాలని కౌన్సిల్ సమావేశంలో తీర్మానించి నిధులు మంజూరు చేశారు. రోడ్లు కాలువలతో పాటు మరిన్ని అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. త్వరలో శెట్టిపల్లి అభివద్ధి చేయడానికి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి చర్యలు చేపట్టారు.





. . . ఏది ముఖ్యం . . .

చదువు కన్నా --- సంస్కారం ముఖ్యం
విద్య కన్నా --- వినయం ముఖ్యం
జాతి కన్నా --- నీతి ముఖ్యం
మతం కన్నా --- మానవత్వం ముఖ్యం
కులం కన్నా --- గుణం ముఖ్యం
క్వాంటిటీ కన్నా --- క్వాలిటీ ముఖ్యం
ప్యాషన్ కన్నా --- కంపాషన్ ముఖ్యం
హిస్టరీ కన్నా --- హ్యూమానిటీస్ ముఖ్యం
కంప్యూటర్ కన్నా --- క్యారెక్టర్ ముఖ్యం
మనీ కన్నా --- మోరల్స్ ముఖ్యం





టిటిడి ఎక్స్ అసోసియేషన్ బోర్డ్ మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి







కొత్త తిరుపతిని చూస్తున్నాం



'ప్రజాశక్తి'తో మేయర్ డాక్టర్ శిరీష

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

'యాభై ఏళ్లక్రితం తిరుపతిని చూశాం. ఇపుడు కొత్త తిరుపతి చూస్తున్నాం అని నగరప్రజలు మాట్లాడుకోవడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది.. వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ రావడంతో తిరుపతి అభివృద్ధి వేగంగా జరుగుతుంది. కనీవినీ ఎరుగని రీతిలో తిరుపతి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి' అని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరిషా 'ప్రజాశక్తి'కి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో తిరుపతి ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఎంఎల్‌ఏ భూమన కరుణాకర్‌రెడ్డితో భవిష్యత్తు తరాలవారి కోసం ఎన్నో పనులు చేస్తున్నారని, దీనికి తోడు తమ కౌన్సిల్ కూడా తిరుపతి ప్రజల అవసరాల కోసం అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం హయంలో పలు అభివృద్ధి పనులు చేస్తు ముందుకు పోతున్నామని అన్నారు.

50సంవత్సరాల క్రితం జరగని అభివృద్ధి తిరుపతి ఎంఎల్ఏ భూమన కరుణాకర్‌రెడ్డి నాలుగున్నరసంవత్సరాల పాలనలో ఎనలేని పనులు చేశారు. ఈ అభివృద్ధి చూసి తిరుపతి ప్రజలు హర్షిస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి ఎన్నో సంవత్సరాలుగా ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు సతమవుతున్నారు. ఎంఎల్ఏ కరుణాకర్‌రెడ్డితో పాటు డిప్యూటి మేయర్ భూమన అభినయ్‌రెడ్డి 18మాస్టర్‌ప్లాన్ రోడ్లు ఏర్పాటు చేయాలని గత ఏడాది కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్‌లో తీర్మానం చేయడంతో ఇప్పటి వరకు 12 మాస్టర్ ప్లాన్ రోడ్లు వేయడం జరిగింది. మిగిలిన రోడ్లు పనులు జరుగుతున్నాయి. దీనితో పాటు ఎస్వీ యూనివర్సిటి వద్ద రెండు చోట్ల ఫ్రీలెఫ్ట్ రోడ్లు వేయడం జరిగింది. దానితో పాటు టౌన్‌క్లబ్ వద్ద మరో ఫ్రిలెఫ్ట్ రోడ్డు వేయడమే కాకుండ, కోర్టుకు వెళ్లేదారి ఇరుకుగా ఉండడంతో అక్కడ రోడ్డు విస్తరణచేసి అందుబాటులో తీసుకురోవడం జరిగింది. సీతామ్మనగర్ మాస్టర్‌ప్లాన్ రోడ్డుతో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులో 60, 80, 100 అడుగుల రోడ్లు వేశాం. మాస్టర్‌ప్లాన్ రోడ్లు వేయాలనే ఆలోచన డిప్యూటి మేయర్ భూమన అభినయ్‌రెడ్డిదే. ఇందుకు మున్సిపల్ కార్పొరేషన్ నిధులు వెచ్చించి పనులు చేస్తున్నాం. డివిజన్ల అవసరాలకే పరిమితమైన రోడ్లు కాదు. తిరుపతి నగరమంతటినీ అనుసంధానం చేసేలా ఇది దోహద పడనుంది. మాస్టర్ ప్లాన్ రోడ్లలో చర్చి గేట్ నుంచి వెళ్లే ఇరుకు మార్గం తో పాటు.... పద్మావతి అతిథి గృహం నుంచి ఎస్వీ యూ ప్రాంగణం మీదుగా అలిపిరి వరకు సరికొత్త రహదారిని నిర్మించనున్నాం. ప్రజల సహకారంతో ఈ సంవత్సరం తిరుపతి గంగమ్మ జాతరను నభూతో నభవిష్యత్ అన్నట్టు... ఆరు లక్షల మంది భక్తులతో, ఏ చిన్న సమస్య తలెత్తని తీరుగా నిర్వహించాం. తాజాగా శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద గంగమ్మ ఆలయానికి వెళ్లే మార్గం, టీటీడీ పరిపాలనా భవనాన్ని ఆనుకుని దక్షిణం వైపు వున్న ఇరుకైన సందును... సుందరయ్య నగర్‌ను కలుపుతూ, లీలా మహల్ కూడలి వరకు విస్తరించడానికి చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు. జబ్బార్ లే అవుట్ రోడ్డును విస్తరించనున్నట్టు తెలిపారు. తిమ్మినాయుడుపాళ్యెం రోడ్డు, చెన్నారెడ్డికాలనీ-ఇస్కాన్ వరకు మరో రోడ్డు వేయనున్నాం. చెన్నరెడ్డికాలనీలో కృష్ణమ్మనాయుడుకుంట పనులు చేస్తున్నాం. తుడా వద్ద స్మార్టుసిటిలో ఇండోర్‌స్టేడియం, ఆడిటోరియం పనులు పూర్తయ్యాయి. త్వరలో వీటిని అందుబాటులో తీసుకువస్తున్నాం. కలలో కూడా ఎవరూ ఊహించని విధంగా, దశాబ్దాల కాలం నుంచి ఎవరికీ సాధ్యం కాని విధంగా అభివద్ధి చేశాం. తాతయ్యగుంట గంగమ్మ ఆలయం రోడ్డు ప్రజల సహకారంతో చేశాం.



కొత్త తిరుపతి చూస్తున్నాం

మాస్టర్ ప్లాన్ రోడ్లు వేయడంతో తిరుపతికి వచ్చేయాత్రికులతో పాటు తిరుపతి లో నివాసం ఉంటున్నవారు కూడా కొత్త తిరుపతిని చూస్తున్నారు. ఎన్నడు లేని విధంగా తిరుపతి అభివృద్ధి వైసిపి ప్రభుత్వం హయంతో చేయడం విశేషం. చాలావరకు ట్రాఫిక్ సమస్యను తగ్గించాం. శ్రీనివాససేతు పనులు సెప్టెంబర్ లోపు పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. గెడ్డర్లు ఏర్పాటు చేయడం కాకుండ నిత్యం పనులు పరిశీలిస్తున్నాం. తిరుపతి -రేణిగుంట -తిరుచానూరు మార్గంలో యథావిధిగా వాహనాలు వెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నాం. శ్రీనివాససేతు పూర్తయితే మిగిలిన చింతలచేను వద్ద ఉన్న మరో రోడ్డుపనులు పూర్తిచేయనున్నాం.

స్వచ్ఛసర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధిస్తాం

తిరుపతి స్వచ్ఛసర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. గత ఏడాది వాటర్‌ప్లస్, ప్రెసిడెంట్ అవార్డు సాధించాం. రాష్ట్రపతి చేతులు మీదుగా రెండు అవార్డులు తీసుకోవడం గర్వకారణం. ఈసారి మెరుగైన ర్యాంకు సాధించడానికి ఇటు అధికార్లు, అటు కౌన్సిల్ కృషి చేస్తోంది. కేంద్ర బృందం త్వరలో తిరుపతిలో పర్యటిస్తుంది. తడి పొడి చెత్తసేకరణ, ఎరువుల తయారీ, మురుగునీటిని మంచినీరు మార్చడంలో తిరుపతి కార్పొరేషన్ ముందంజలో ఉంది. ప్రజలు కూడా తడిపోడిచెత్త సేకరణకు సహకరించి స్వచ్ఛసర్వేక్షన్‌లో మంచిర్యాంకు వచ్చేందుకు సహకరించాలి.

దండిమార్చ్‌ఐలాండ్ ఆకర్షణ


మహాత్మాగాంధీ ఉప్పుసత్యాగ్రహం స్ఫూర్తితో రూపొందించిన దండిమార్చ్‌విగ్రహాలు తిరుపతి నగరానికి ఆకర్షణంగా మారింది. 76వ స్వాతంత్రదినోత్సవం సందర్భంగా తిరుపతి ఎంఎల్ఏ, టిటిడి ఛైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డిచే వీటిని ప్రారంభించడం జరిగింది. దీంతోపాటు టిటిడి మ్యూజిక్ కళశాల వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్రీలెఫ్ట్ రోడ్డు వద్ద మ్యూజికల్ పరికాలు ఏర్పాటు చేసి రాత్రిపూట సంగీతం వచ్చేల ఏర్పాటు చేయడం వల్ల ఆకర్షనంగా ఉంది.

నాడు-నేడులో పాఠశాలలు అభివృద్ధి

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాడు-నేడులో సుమారు 24మున్సిపల్ హైస్కూల్స్, 22 ప్రాథమిక పాఠశాలలు పూర్తిచేసి విద్యార్థులకు అసౌకర్యం లేకుండ పనులు చేశాం. తరగతి గదులు పూర్తిచేయడమే కాకుండ, విద్యుత్, తాగునీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులకు ఆటవస్తువులు ఏర్పాటు చేసి ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తున్నాం.

అభివృద్ధిపథంలో 12వ డివిజన్

'ప్రజాశక్తి'తో కార్పొరేటర్ ఎస్‌కె బాబు



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత తిరుపతి అభివృద్ధి ఎన్నడూ లేని విధంగా జరుగుతోంది. తిరుపతి ఎంఎల్ఏ భూమన కరుణాకర్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష ముందుచూపు, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ మాస్టర్‌ప్లాన్, కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటనలతో అభివృద్ధి దూసుకుపోతోంది. 12వ డివిజన్‌లో ప్రజా సమస్యలను తెలుసుకుని పనులు చేయడంతో ప్రజలు చాలా సంతోషిస్తున్నారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం పురస్కరించుకుని 12వ డివిజన్‌లో తన హయాంలో జరిగిన అభివృద్ధి పనులను కార్పొరేటర్ ఎస్‌కె బాబు వివరించారు.

రెండున్నర సంవత్సరాల పాలనలో ఎన్నో పనులు చేపట్టాం. 12వ డివిజన్‌లో ఇప్పటివరకూ రూ.20 కోట్ల రూపాయలతో పనులు చేయడం వల్ల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. ముఖ్యంగా పేదలు నివాసం ఉన్న చోట రోడ్లు, కాల్వలు, డ్రైనేజీలు నిర్మించడమే కాకుండా, లక్ష్మీపురం సర్కిల్‌లో వర్షాకాలంలో మునిగిపోకుండా పెద్దఎత్తున పనులు చేపట్టాం. పెద్ద కాల్వలు నిర్మించడం వల్ల నీరు నిల్వ ఉండకుండా, వర్షాకాలంలో మునిగిపోకుండా చర్యలు తీసుకున్నాం. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాం. ఎయిర్‌బైపాస్ రోడ్డు వద్ద పెద్ద కాల్వలు నిర్మించాం. డివిజన్‌లో తాగునీటి సమస్య లేకుండా చూశాం. శ్మశానవాటికను అభివృద్ధి చేశాం. ముఖ్యంగా డివిజన్‌లో ఒకటో తేదీనే వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, పక్షవాతం, క్యాన్సర్ భారిన పడిన వారికి, డయాలసిస్‌తో బాధపడే వారికి పింఛన్లు సకాలంలో పంపిణీ చేసేలా చూస్తున్నాం. వార్డు వాలంటీర్లు ఈ విషయంలో చక్కగా పనిచేస్తున్నాం. ఎంఎల్ఏ భూమన కరుణాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డిలు పర్యటించి అనేక పనులు మంజూరు చేశారు. డిఆర్ మహల్ అండర్ బ్రిడ్జి వద్ద వర్షాలు కురిసేటపుడు రాకపోకలకు ఇబ్బంది లేకుండా మోటార్లు పెట్టి పంపింగ్ చేసి ప్రజలు ఇబ్బంది పడకుండా చూస్తున్నాం. ప్రజా సమస్యలపై రాజీలేకుండా పనులు చేస్తూ, మున్సిపల్ కౌన్సిల్లోనూ ప్రజా సమస్యలనే ప్రస్తావిస్తూ ప్రజల మనిషిగా ఉంటున్నా.



ఆధ్యాత్మిక 'స్మార్ట్'సిటీనే లక్ష్యం..!

'ప్రజాశక్తి'తో కమిషనర్ హరిత



తుది దశలో శ్రీనివాస సేతు నిర్మాణ పనులు



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి ఆధ్యాత్మిక ప్రాంతం... స్మార్ట్‌సిటీ నిధులతో అందంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. తిరుపతి ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డి టిటిడి ఛైర్మన్ కావడం మన అదృష్టం.. స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధన కోసం కృషి చేస్తున్నాం' అని కమిషనర్ హరిత చెప్పారు. 'ప్రజాశక్తి' 43వ వార్షికోత్సవం పురస్కరించుకుని తిరుపతి కార్పొరేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.

తిరుపతికి విఐపిల తాకిడి ఎక్కువ.. ఎన్నడూ లేని అభివృద్ధి పనులూ ఇక్కడ జరుగుతున్నాయి. శ్రీవారి పాదాల చెంత జరుగుతున్న అభివృద్ధితో అందరి చూపూ తిరుపతిపైనే ఉంది. దేశ విదేశాల నుంచి వచ్చే యాత్రికులు సైతం ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని మెచ్చుకుంటున్నారు. తిరుపతి ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డి టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడంతో తిరుపతి నగరాభివృద్ధికి ఆయన మరింత ప్రాధాన్యత ఇస్తారన్న నమ్మకం ఉంది. ఇక్కడే గతంలో అడిషనల్ కమిషనర్‌గానూ, నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్‌గానూ, శ్రీకాళహస్తీ ఆర్డీవోగానూ చేసిన అనుభవం ఉంది. ఈ కారణంగానే ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నాం.

నగరవాసులకు తాగునీరు, మురికి కాల్వలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజితో పాటు తడిపొడి చెత్త సేకరణ పనులు ముమ్మరం చేస్తున్నాం. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ 'స్పందన'లో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు అర్జీలు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని ఆదేశిస్తున్నాం. ప్రతిరోజూ ఉదయం నుంచి రాత్రి వరకూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఆయా డివిజన్లలో పర్యటించి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నాం. సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ పర్యవేక్షిస్తున్నాం. స్మార్ట్‌సిటీ పనులపై నిత్యం సమీక్షలు జరుగుతున్నాయి. క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నాం. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పక్కాగా ఆదేశాలు జారీ చేస్తున్నాం. ఆయా సచివాలయాల్లో కమిషనర్ హరిత పర్యటించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలు, ఇతర వినతులను పరిశీలించి వారికి మెరుగైన సేవలు అందుతున్నాయో లేదో అని పరిశీలిస్తున్నాం. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కమిషనర్‌పై చర్యలు తీసుకోడానికీ వెనుకాడటం లేదు. సచివాలయ సిబ్బంది ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ప్రజలకు నవరత్నాల పథకాలు అందుతున్నాయో లేదోనని నిత్యం సమీక్షా సమావేశాలు నిర్వహించి ఆదేశాలను జారీ చేస్తున్నాం. జగనన్న గృహ నిర్మాణ పనులు ప్రతిరోజూ సమీక్షలు నిర్వహించి పనులు వేగవంతం అయ్యేందుకు ఇటు కాంట్రాక్టర్లకు, అటు అధికారులకు సలహాలు సూచనలు జారీ చేస్తున్నాం. 25వేల మందికి గృహప్రవేశాలు చేయించడానికి యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. నాడు-నేడు పెండింగ్‌పనులు ఉంటే ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నాం. తూకివాకం వద్ద ఉన్న తడిపొడి చెత్తసేకరణ ఎలా జరుగుతుందో స్వయంగా పర్యటించి సలహాలు సూచనలు చేస్తున్నాం.

మాస్టర్ ప్లాన్ రోడ్లపై ప్రత్యేక శ్రద్ధ

నగరపాలక సంస్థ పరిధిలో 18 మాస్టర్ ప్లాన్‌ల్లో భాగంగా 14 మాస్టర్ ప్లాన్ రోడ్లు చేపట్టాం. ఇందులో 60 ,80 ,100 అడుగుల రోడ్లు వేస్తున్నారు. ఇప్పటివరకు 12 మాస్టర్ ప్లాన్ రోడ్లు ప్రారంభించడం జరిగింది. మిగిలిన మాస్టర్ రోడ్ల పనులు జరుగుతున్నాయి. ప్రతిరోజూ పర్యటించి, మౌలిక సదుపాయాల కల్పన ఎలా ఉందో పరిశీలిస్తున్నాం. మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి టిడిఆర్ బాండ్లు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నాం. వీటితో పాటు ఆర్‌టిసి బస్టాండ్ వద్ద అండర్ లేదాఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపడుతున్నాం. రైల్వే అధికారులతో చర్చలు జరిగాయి. కాటన్‌మిల్లు వద్ద అండర్‌బ్రిడ్జి, హీరోహోండా షోరూం వద్ద మరో అండర్‌బ్రిడ్జితో పాటు మరో 14



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కార్పొరేషన్ శకటం

ఇంటర్‌లింక్ రోడ్ల నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

శ్రీనివాస సేతు పనులు ఎప్పటికప్పుడు

స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న శ్రీనివాస సేతు పనులు ఎప్పటికప్పుడు పర్యటించి పనుల నాణ్యతా ప్రమాణాలు ఎలా చేస్తున్నారో పరిశీలిస్తున్నాం. తిరుపతి ప్రజలకు శ్రీనివాస సేతు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాం. ముఖ్యంగా రేణిగుంట-తిరుపతి మార్గంలోని రిలయన్స్ మార్టు వద్ద రెండు నెలల నుంచి ట్రాఫిక్ నిలిపివేసి పనులు చేయిస్తున్నాం. ప్రతిరోజూ అక్కడ పర్యటించి రైల్వే బ్రిడ్జి వద్ద గెడ్డర్ల ఏర్పాటు పనులను నిత్యం పరిశీలిస్తూనే ఉన్నాం. ఈ పనులు ఈ నెలాఖరులోపు పూర్తి చేసి సెప్టెంబర్‌లో అందుబాటులో తీసుకురావడనికి కృషి చేస్తున్నాం. తిరుపతి రేణిగుంట మార్గంలో వాహనాలను అనుమతించి ట్రాఫిక్ తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని సిఎం రాక సందర్భంగా శ్రీనివాస సేతు ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.

అందుబాటులోకి ఫ్రీలెఫ్ట్ రోడ్లు

నగరంలో ట్రాఫిక్ సమస్య నివారణ కోసం ఫ్రీ లెఫ్ట్ పనులు చేపట్టి ప్రజల వద్ద ఆదరాభిమానాలు పొందుతున్నాం. ముఖ్యంగా మ్యూజిక్ కాలేజ్ వద్ద వాహనాలు సులువుగా వెళ్లేందుకు రోడ్డు విస్తరణ చేసి వాహనాలు వెళ్ళే విధంగా చేపట్టాం. మ్యూజిక్ కళశాల వద్ద మన సంస్కృతి ఉట్టిపడేలా తబలా, వీణ వంటి వాయిద్య పరికరాలు ఏర్పాటు చేసి సాయంత్రం పూట సంగీతాన్ని అందిస్తున్నారు. అంతకుముందు ఎస్ వి క్యాంపస్ స్కూల్ వద్ద కాంపౌండ్ వాల్ తొలగించి ఫ్రీ లెఫ్ట్ పనులను చేపట్టి ప్రారంభించడం జరిగింది. దీనివల్ల కొంత వరకు ట్రాఫిక్ సమస్య తగ్గింది. వాటితోపాటు టౌన్ క్లబ్ వద్ద వందలాది వాహనాలు నిలబడిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు గుర్తించి టౌన్ క్లబ్ కాంపౌండ్ వాల్ కొంతవరకు తొలగించి వాహనాలు ఫ్రీగా వెళ్లే విధంగా చర్యలు చేపట్టాం. దీనివల్ల కొంతవరకు ట్రాఫిక్కు ఇబ్బందులు తగ్గాయి. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కోర్టు కార్యాలయం వెళ్లేందుకు వాహనదారులు న్యాయవాదులు ఇబ్బందులు పడుతుంటే తిరుపతి అర్బన్ ఎస్పీ ఆఫీస్ కార్యాలయం కాంపౌండ్ వాల్ కొంతవరకు తొలగించి రోడ్డు వేయడం జరిగింది. ఆ రోడ్డు వల్ల చాలా వరకు ట్రాఫిక్ తగ్గడంతో కోర్టుకు వెళ్లడానికి ప్రజలు సులువుగా వెళుతున్నారు. ఎం ఆర్ పల్లి సీతమ్మ నగర్ వద్ద మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడంతో వెళ్లేందుకు సులువుగా వాహనాలు వెళుతున్నాయి. ఎంఆర్‌పల్లి వద్ద దండిమార్చ్ విగ్రహాలు ఏర్పాటు చేసి అందగా తీర్చిదిద్దాం.

స్మార్ట్ సిటీలో పనులు వేగం

తిరుపతి స్మార్ట్ సిటీ లో జరుగుతున్న అభివద్ధి పనులు మరింత వేగవంతంగా చేసేందుకు చర్యలు చేపట్టాం. తుడా వద్ద స్మార్ట్ సిటీ పథకంతో జరుగుతున్న ఇండోర్ స్టేడియం పనులు యుద్ధ ప్రాతిపదికంగా జరుగుతున్నాయి. తర్వలోనే ప్రారంభించనున్నాం. ఇందిరా మైదానంలో జరుగుతున్న ఇండోర్ స్టేడియంతో పాటు జిమ్ పనులు వేగవంతంగా చేయిస్తున్నాం. దాంతోపాటు వినాయక సాగర్ పనులు వినాయక చవితికి లోపు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాం. స్మార్ట్ సిటీలో ప్రకాశం పార్క్‌లో మరిన్ని జిమ్ యంత్రాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నాం. వీటితోపాటు కమాండ్ కంట్రోల్ బిల్డింగ్ పనులతో పాటు రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి.

స్వచ్ఛ సర్వేక్షన్ మెరుగైన ర్యాంకు కోసం

తిరుపతి స్మార్ట్ సిటీ కావడంతో స్వచ్ఛ సర్వేక్షన్ అనేక అవార్డులు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ దక్కిస్తున్నాయి. గతంలో అడిషనల్ కమిషనర్ గా పనిచేసిన హరిత హయంలో స్వచ్ఛ సర్వేక్షన్ లో అనేక అవార్డులు రావడం జరిగింది. ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు వచ్చేందుకు చర్యలు చేపట్టాం. ఇప్పటికే స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ప్రతిరోజూ ఉదయం పారిశుధ్య పనులు ఎలా జరుగుతున్నాయో క్షేత్రస్థాయిలో పర్యటించి సిబ్బందికి సలహాలు సూచనలు ఇస్తున్నాం. ప్రభుత్వ కార్యాలయాల కాంపౌండ్ గోడలు అందమైన పెయింటింగ్ లు వేసి స్వచ్ఛ సర్వేక్షన్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా పనులు చేపట్టాం. తడి పొడి చెత్త తో ఎరువుల తయారీ చేపడుతున్నాం. మురుగునీటిని మంచినీరుగా మార్చి రైతులకు వివిధ కంపెనీలకు ఆ నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాం. దీంతోపాటు పలు పనులు. యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఉత్తమ ర్యాంకు కోసం సమిష్టిగా శ్రమిస్తున్నాం.



ఉత్తమ పురస్కారం అందుకుంటూ...




ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 43వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు...
ప్రజాశక్తి
43వ
వార్షికోత్సవం
ప్రజాశక్తి మరియు సిపిఎం పార్టీ అభిమాని
ఎస్వీయూనివర్శిటీ - తిరుపతి.


వీన్స్ స్కిన్, కాస్మటిక్ & లేజర్ సెంటర్
ఎయిర్ బైపాస్ రోడ్, నీల్ గిరీస్ సూపర్ మార్కెట్ ఎదురుగా ,తిరుపతి.
ఫోన్: 0877 -2240055, సెల్: 7674870494,9491277498 ,9550858190
Email : veenscosmeticlasercentre@gmail.com www: veenscosmeticlasercentre.com
Body hair నిఉపయోగించి హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయబడును
బట్టతలకు F.U.E ద్వారా హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయబడును
BHT
Before
After
Before
After


ప్రజాశక్తి దినపత్రికు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి
43వ
వార్షికోత్సవం
ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భముగా ప్రజాశక్తి సిబ్బందికి మరియు పాఠకులకు, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తిరుపతి జిల్లా ప్రజలకు ఇవే మా 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జనసేన
జె. రాజా రెడ్డి
తిరుపతి నగర అధ్యక్షులు
జనసేన పార్టీ

శశిగణేష్‌లో సరికొత్త స్కానింగ్ యంత్రాలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానింగ్ పరికరాలతో శశిగణేష్ స్కానింగ్ సెంటర్‌లో నాణ్యమైన స్కానింగ్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ రేడియాలజిస్టు డాక్టరు శశికళ తెలిపారు. గర్భిణులు తప్పనిసరిగా స్కానింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని శశిగణేష్ స్కానింగ్ సెంటర్‌లో ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. స్కానింగ్ తీసుకోవడం ద్వారా శిశువు ఎదుగుదల, అంగవైకల్యం, గర్భాశయ, అండాశయంలోని లోపాలను గుర్తించవచ్చని పేర్కొన్నారు. గర్భాశయం, రొమ్ములోని గడ్డలను గుర్తించడం, వయస్సు పైబడ్డ మగవారిలో ప్రొటెస్టేట్ గ్రంథి వాపును గుర్తించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. మూత్రపిండం (కిడ్నీ), పిత్తాశయం (గాల్‌బ్లాడర్)లో రాళ్లను, ఉదరానికి సంబంధించిన సమస్యలను స్కానింగ్ ద్వారా కనుగొనవచ్చన్నారు. ప్రతి గర్భిణీ మూడుసార్లు తప్పకుండా స్కానింగ్ చేయించుకోవాలని అన్నారు. మొదటినెలలో గర్భసంచి ఎదుగుదలను పరిశీలించేందుకు, ఐదోనెలలో చిన్నారి ఎదుగుదలను అవయవాలను గుర్తించేందుకు, తొమ్మిదో నెలలో తల్లి రక్షణ ఉమ్మనీరు తదితరాలను పరిశీలించేందుకు స్కానింగ్ చేయించుకోవాలన్నారు. నగరంలోనే ఏకైక, అత్యాధునిక 4డి డిజిటల్ అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్ స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తమ స్కానింగ్ సెంటర్‌లో థైరాయిడ్ గ్రంథికి సంబంధించిన రక్తనాళాలు, కిడ్నీకి సంబంధించిన రక్తనాళాలు, కాళ్ళ, చేతులకు రక్తం సరఫరా అయ్యే తేడాలను గుర్తించేందుకు కలర్‌డాప్లర్ స్కానింగ్ పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు. నిరుపేదలకు రాయితీ సౌకర్యం తమ స్కానింగ్ సెంటర్‌లో ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు స్కానింగ్ సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 0877 2223626 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.



ఆధ్యాత్మిక నగరాన్ని అందంగా తీర్చిదిద్దుతాం

తిరుపతిలో నవశకానికి నాంది..

- నాన్న ఓటమే తనను రాజకీయాల్లో నడిపింది
- మంచి ఎవ్వరిలో ఉన్నా వారిని ఆదర్శంగా తీసుకుంటా..
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: దేశ, విదేశాల నుంచి సుదూర ప్రాంతం ప్రయాణించి తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే యాత్రికులకు అహ్లాదం కల్గించేలా అధ్యాత్మిక నగరం తిరుపతిని అందంగా తీర్చిదిద్దుతామని తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, వైఎస్‌ఆర్‌సిపి యువనేత భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఇటీవల 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ తన రాజకీయాల్లోకి వచ్చేందుకు కారణాలను, భవిష్యత్తులో తను తిరుపతి వాసులకు చేయబోయే కార్యక్రమాలను వివరించారు. ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భంగా అభినయ్‌రెడ్డి ప్రత్యక కథనం....

ప్రజాశక్తి విలేకరి : తిరుపతి రాజకీయాలపై మీ అభిప్రాయం?

అభినయ్ రెడ్డి : 20 సంవత్సరాలుగా తిరుపతి చరిత్రను పరిశీలిస్తే ప్రస్తుతం మార్పు మొదలైంది. పురపాలక సంస్థగా ఉన్న తిరుపతి ప్రస్తుతం కార్పొరేషన్‌గా రూపాంతరం చెందింది. తిరుపతి నగరం గత 17 సంవత్సరాలుగా కౌన్సిల్ లేకుండా అధికారుల చెప్పు చేతుల్లో ఉంటూ ఏకపక్ష నిర్ణయాలతో, తిరుపతి ప్రజల స్థానిక సమస్యలను ప్రస్తావించే అవకాశమే లేకుండా పోయింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించి, మొట్టమొదటి కౌన్సిల్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న నమ్మకంతో తిరుపతి ప్రజలు కార్పొరేషన్‌లో అత్యధిక, ఊహించని మోజార్టీని అందించారు. 49 డివిజన్లకు ఎన్నికలు జరిగితే 48 డివిజన్లను వైసిపి కార్పొరేటర్లు కైవసం చేసుకున్నారు. తిరుపతి అభివృద్ధికి ఇది పెద్ద మార్పు.

ప్రజాశక్తి : ప్రస్తుత కౌన్సిల్‌పై మీ అభిప్రాయం?

అభినయ్: తిరుపతి కార్పొరేషన్ మొట్టమొదటి మేయర్‌గా ఓ మహిళకు అవకాశం ఇవ్వడం, అది కూడా బిసి మహిళ అయిన డాక్టరు శిరీషా ఆ పదవిలోకి రావడం శుభపరిణామం. అన్ని కులాలకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి ఒకర్ని ప్రోత్సహిస్తూ తిరుపతి కౌన్సిల్ ఏర్పడింది. తిరుపతి కౌన్సిల్‌ను గమనిస్తే అత్యాధిక శాతం యువతే ఉన్నారు. 80 శాతానికి పైగా 40 నుంచి 45 సంవత్సరాల లోపు వయస్సు వారే ఉండడం నవశకానికి నాంది. యువత ఉత్సాహంగా, చురుకుగా పాల్గొంటూ అభివృద్ధికి సహకరిస్తున్నారు. రాబోవు కాలంలో తిరుపతి మరింత అభివృద్ధి చెందుతుందన్న గట్టినమ్మకం నాకుంది.

ప్రజాశక్తి : రాజకీయాల్లోకి రావాలనే మీ జీవిత లక్ష్యమా?

అభినయ్: వాస్తవానికి నాకు మొదట్లో రాజకీయాలపై పెద్దగా ఆసక్తి లేదు. నాన్నగారు రాజకీయాల్లో ఉన్న నేనెప్పుడు ఆ దిశగా ఆలోంచలేదు. హైదరాబాదులో ఇంజనీరింగ్ చదువుతూ ఉన్నత చదువులకు లండన్ వెళ్లాను. వ్యాపారంపై దృష్టిపెట్టాను. పవర్‌ప్రాజెక్టులు చేయాలనే కోరికతో ముందడుగు వేశాను. ఆ దిశగా ఏడాదిన్నార పాటు బెంగుళూరులో కూడా పనిచేశాను. పలు పవర్ ప్రాజెక్టులకు రూపకల్పన కూడా చేసి, వాటిని ఆచరణలో పెట్టాను.

ప్రజాశక్తి : రాజకీయాల్లో రావడానికి కారణం.

అభినయ్ : ఉన్నత చదువులతో ముందుకెళ్లుతూ, బిజినెస్‌పై దృష్టి పెట్టిన నాకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం కలిచివేసింది. ఆయన మరణం మా కుటుంబంలో చాలా విషాదాన్ని నింపింది. అప్పటి పరిస్థితుల రిత్యా తప్పనిసరి పరిస్థితుల్లో రాజకీయాల్లోకి ప్రవేశించాను. నేను రాజకీయాలకు రావడానికి ముమ్మాటికి వైఎస్ఆర్ మరణమే కారణం.

ప్రజాశక్తి: తక్కువ కాలంలో రాజకీయాల్లో రాణించడానికి గల అంశాలు?

అభినయ్: వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి మరణం తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. రాజకీయాలను నిశ్చితంగా పరిశీలిస్తున్న ప్రతి ఒకరికి అవి తెలుసు. 2014లో మా నాన్నగారు భూమన కరుణాకర్‌రెడ్డి ఘోర ఓటమి నాలో కసిని పెంచింది. కన్నతండ్రి రుణం తీర్చుకోవాలి, ఆయన్ని ఎంఎల్‌ఏగా గెలిపించాలనే తపనతో రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించాను. ఆ రోజు నుంచి ప్రజల్లోనే ఉంటూ వారి ప్రతి సమస్యపై దృష్టి పెట్టాను. ప్రజల మనిషికి ఎప్పుడు ఓటమి ఉండదు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో నాన్నగారు గెలుపొందారు. అప్పటి నుంచి ప్రజల్లోనే ఉంటున్నాను. ప్రస్తుతం ప్రజల్లో ఉంటూ, వారి అభిమానాన్ని గెలుచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు ఎప్పటికి మరిచిపోను. నా ఎదుగుదలకు సహకరిస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరికి కృతజ్ఞతలు. ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటాను.

ప్రజాశక్తి : నాన్నగారి ప్రభావం మీపై ఎలా ఉండేది?

అభినయ్: నన్ను ఎప్పుడు నాన్నగారు రాజకీయాల్లోకి రమ్మని చెప్పలేదు. మా అమ్మగారు కూడా ఆ ప్రస్తావన ఎప్పుడు తేలేదు. నన్ను భావిభారత పౌరుడుగానే చూశారు. రాజకీయాలకు దూరంగా ఉంచారు. చదువుపై ద్యాస పెట్టమన్నారు. తుడా ఛైర్మన్‌గా, టిటిడి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఆయన విషయాల్లో మేమెప్పుడూ జోక్యం చేసుకోలేదు. రాజకీయాలను ఏవి మా వద్ద ప్రస్తావించేవారు కాదు. మంచి వ్యక్తిగా ఎదుగూ, పది మందికి ఉపయోగిపడే పని చేయి, ఎదుటివారు గుండెల్లో దాచుకునేలా వ్యవహరించు అనే మాత్రమే చెప్పేవారు.

ప్రజాశక్తి : తిరుపతి ప్రజల్లో నాన్నగారుపై అపనమ్మకం ఉండేది కదా?

అభినయ్: ఇది సత్య దూరం. వాస్తవానికి నాన్నగారు ఎప్పుడు ప్రజల్లోనే ఉండాలనుకునేవారు. ఆయన బాల్యం, విద్యార్థిదశ, యవ్వనంలో ఉన్నప్పుడు ఆయన చేసిన పోరాటాలే అందుకు సాక్ష్యం. కొంతమంది పనికట్టుకుని కరుణాకర్‌రెడ్డి ప్రజలతో పెద్దగా మాట్లాడరూ, ఎప్పుడు కసురుకుంటారు, సామాన్యులను దగ్గరికి రానీయరు అంటూ పుకార్లు పుట్టించారు. నిజానికి ఆయనకు దగ్గరికి మెలిగిన వారికి ఆయనేంటో తెలుసు. ఒకసారి ఆయనతో స్నేహం చేస్తే జీవితంలో ఆయన్ని ఎప్పటికి విడవరు. అంత మంది స్నేహకారి నాన్న. ఇతరులతో ఉన్న వారు నాన్న వద్దకు వచ్చారే తప్ప, నాన్న వద్ద ఉన్న ఎవ్వరు వెళ్లలేదు, వెళ్లరు కూడా అది ఆయన మనసత్వం.

ప్రజాశక్తి: తిరుపతి రాజకీయాల్లో మీరు ఎవ్వర్ని స్ఫూర్తిగా తీసుకుంటారు?

అభినయ్: తిరుపతి రాజకీయాల్లో ఒక్కోకరిది ఒక విలక్షణ పాత్ర. మాజీ ఎంఎల్‌ఏలు మబ్బురామిరెడ్డి, చదలవాడ కృష్ణమూర్తి, మోహన్, చిరంజీవి, వెంకటరమణ, సుగుణమ్మ ఇలా వారికంటూ ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. తిరుపతిలో రెండుసార్లు ఎంఎల్‌ఏలుగా చేసిన వారు మబ్బురామిరెడ్డి, వెంకటరమణ, కరుణాకర్‌రెడ్డి మాత్రమే. మాజీ ఎంఎల్‌ఏ వెంకటరమణలో ప్రజల్లోకి చొచ్చుకెళ్లే చొరవ, కరుణాకర్‌రెడ్డిలోని పరిపాలన దక్షత, మబ్బురామిరెడ్డిలోని రాజకీయ వ్యూహాలు, సుగణమ్మలో సహనం, ఇలా అందరిలోనూ ఉన్న మంచిని స్ఫూర్తిగా తీసుకుంటా.

ప్రజాశక్తి : ప్రస్తుత ఎంఎల్‌ఏపై మీ అభిప్రాయం?

అభినయ్: ముమ్మాటికి ఆయనో తత్వవేత్త. జరుగుతున్న ప్రతి పరిణామాన్ని నిశితంగా పరిశీలిస్తూ, అందులోని మంచిని మాత్రమే తీసుకునేవారు. ప్రతిఒక్కరూ అభివృద్ధి చెందాలని బలంగా కోరుకునే వ్యక్తి. మా నాన్నగారు అని కాదు కానీ, ఆయనలో అనేక మంచి సుగుణాలు ఉన్నాయి. నిస్వార్థ సేవకుడు. ఆయన ఆధ్వర్యంలో తిరుపతి మరింతగా అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం నాకే కాదు. ప్రతి ఒకరికి ఉంది.

ప్రజాశక్తి : భవిష్యత్తులో వ్యాపారాల వైపు వెళ్లతారా?

అభినయ్ : రెండు నావలా ప్రయాణం సాధ్యం కాదు. ముమ్మాటికి నా వృత్తి రాజకీయమే. వైఎస్ఆర్ మరణం నా ఆలోచనలను తలకిందలు చేసింది. అప్పటి నుంచి రాజకీయాల్లోకి వచ్చాను. భవిష్యత్తులో అవసరమైతే ప్రవృత్తిగా వ్యాపారాలు చేస్తానేమో కానీ, ముమ్మాటికి నా వవృత్తి రాజకీయాలే.

ప్రజాశక్తి : తిరుపతి కార్పొరేషన్ అభివృద్ధి ఎలా ఉంటుంది.?

అభినయ్ : తిరుపతి కార్పొరేషన్ అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. స్మార్ట్‌సిటిగా ఎంపిక కావడంతో మార్పు మొదలైంది. ఓ ఐదారు సంవత్సరాల తర్వాత పాతవార్ని ఎవ్వర్ని అడిగినా మేము చూసిన తిరుపతి ఇది కాదు అనే అశ్చర్యకరంగా మాట్లాడుకునేలా ఉంటుంది. శ్రీనివాస సేతు, వినాయకసాగర్, గొల్లవానిగుంటలోని స్టేడియం, నగరంలోని పలు ప్రాంతాలను కలుపుతూ రూపుదిద్దుకుంటున్న ప్రధాన రహదారులు అవ్వన్ని పూర్తియితే తిరుపతి రూపురేఖలే మారిపోతాయి. ప్రధానదారుల్లో అందమైన చెట్లు, పెయింటింగ్స్, పార్కుల్లో అహ్లాదకరమైన వాతావరణం, అండర్ గ్రౌండ్ వైరింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అన్ని పూర్తయితే ఆదర్శ నగరంగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కరుణాకర్‌రెడ్డితో ఉన్న సాంగత్యంతో తిరుపతి అభివృద్ధికి 183 కోట్ల రూపాయలు విడుదల చేశారు. దీనికి అదనంగా పెండింగ్ పైప్‌లైన్ పనులకు మూడు కోట్లను విడుదల చేశారు. పెండింగ్ పైప్‌లైన్ పూర్తయితే ప్రస్తుతం తిరుపతి వాసులకు 80 ఎంఎల్‌డి అవసరం ఉంటే, 65 ఎంఎల్‌డిలు మాత్రమే వస్తున్నాయి. రెండోవ పైప్‌లైన్ పూర్తయితే తిరుపతికి 110 నుంచి 120 ఎంఎల్‌డి కెపాసిటి నీరు అందుబాటులో ఉంటుంది. దీని ద్వారా రాబోవు 15 సంవత్సరాల పాటు తిరుపతి వాసులకు 24/7 నీరు అందుబాటులో ఉండనుంది. దీని కోసం మేయర్ శిరీషా, ఉప మేయరు ముద్రనారాయణ, కార్పొరేటర్లు, మునిసిపల్ కౌన్సిల్ మొత్తం నిరంతరం కృషి చేస్తుంది. తప్పకుండా రానున్న రోజుల్లో తిరుపతి మరింత అభివృద్ధి చెందుతుంది.

ప్రజాశక్తి : రోడ్ల విస్తరణలో మీ కృషి..

అబినయ్ : అధ్యాత్మిక కేంద్రం తిరుపతి, ప్రపంచ ప్రసిద్దిగాంచిన ఓ పర్యాటక కేంద్రం. ఇక్కడికి దేశ,విదేశాల నుంచి యాత్రకులు, భక్తులు వస్తుంటారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకూడదనే ఉద్దేశంతో శ్రీనివాస సేతు పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేస్తున్నాం. అతిత్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. తిరుపతి నగరానికి వచ్చే ప్రధాన మార్గాలతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి ఇప్పటికే అనేక మార్గాలను వెడల్పు చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం. మరికొన్ని అతి త్వరలోనే అందుబాటులోకి వస్తాయి. నగరంలోని ప్రధాన కూడల్లో ఫ్రీలెఫ్ట్ మార్గలను అభివృద్ధి చేశాం. అందుకు అనేక అడ్డంకులు ఎదురయ్యాయి, స్థల యాజమానుల నుంచి ఇతరాత్ర వారి నుంచి, వారందరికి తిరుపతి ప్రత్యేకతలను, రోడ్డు విస్తరణ అవసరాలను వివరించడంతో సహకరించారు. దీంతో తిరుపతిలో నవశకానికి నాంది పడినట్లయింది. మరికొన్ని రహదారులు కూడా అందరికీ అనుకూలంగా ఉండేలా, ప్రజలకు సౌకర్యవంతమైన రీతిలో నిర్మిస్తాం. వీటన్నింటికి కార్పొరేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, సహాచర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా నగరప్రజల సహకారం మరవలేనిది. నా ఒక్కడి వల్ల అన్ని కావు, అందరు తలా ఓ చేయి వేస్తేనే అభివృద్ధి. అందుకు నేను ముందుంటా.



ప్రజాశక్తి : ఇప్పటి వరకు కౌన్సిల్ చేసిన పనులు?

అభినయ్ : తిరుపతిలో పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇచ్చాం. కరోనా మహ్మమారిని నివారించేందుకు అన్ని ప్రాంతాల్లో పాగింగ్, పరిశుభ్రానికి అధిక ప్రాధాన్యాత ఇస్తున్నాం. శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరిచాం. వర్కర్స్ మస్టర్‌ను శానిటరీ సెక్రటరీ వేసేలా, వాటిని స్థానిక కార్పొరేటర్లు పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నాం. దీని ద్వారా ప్రతి వర్కర్స్ హజరు శాతం పెరిగింది. పరిశుభ్రత మెరుగుపడింది. చెత్తాచెదారాన్ని కంటికి కనిపించనీయకుండా చేస్తున్నాం. డ్రైనేజీ వ్యవస్థ బాగుపడింది. కాలువలు, రోడ్లు మరమ్మతులు చేయడమే కాకుండా పైలెట్ ప్రాజెక్టు కింద తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాం. నగరాభివృద్ధికి కృషి చేస్తున్న కమీషనర్ హరిత, మేయర్ డాక్టరు శిరీషా, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు.

ప్రజాశక్తి : యువతకు మీరిచ్చే సూచన?

అభినయ్ : నేటి యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి. దాని వల్ల వారి జీవితాలను నాశనం చేసుకోవద్దు. ప్రస్తుత సర్వే ప్రకారం తిరుపతి 8 నుంచి 12 వేల మంది యువకులు పలురకాల మత్తు పదార్థాలకు బానిసులైయ్యారని అంచనా. దీని వల్ల వారి జీవితాలు నాశనం అవుతాయి. మత్తుపదార్థాలను నిర్మూలించేందుకు తిరుపతి ఎంఎల్‌ఏ భూమన కరుణాకర్‌రెడ్డి ఓ ఉద్యమం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఆయనికి సహకరించి, తిరుపతిని ఆదర్శంగా ఉంచుదాం.





'కళ్లే ప్రపంచం'



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారు పెద్దలు. మనిషికి కళ్లే ముఖ్యం. వాటితోనే ప్రపంచాన్ని చూడగలం. సున్నితమైన ఈ అవయవాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ కంటి వైద్యనిపుణులు డాక్టరు వి.రాజ్ యశ్వంత్ తెలిపారు. 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ జీవుల్లో నిర్మాణాత్మకంగా పది వేరువేరు డిజైన్లలో కళ్లుంటాయి. వీటిలో 96 శాతం జంతుజాతుల్లో ఇది చాలా క్లిష్టంగా ఉంటుంది. ప్రతిబింబాన్ని స్పష్టంగా చూపించే కళ్లు నిడేరియా, మొలస్కా, కార్డేటా, అనెలిడా, ఆర్థ్రోపోడా జీవులలో కనిపిస్తాయి. జీవులన్నింటిలోకెల్లా సరళమైన కళ్లు సూక్ష్మజీవుల్లో ఉంటాయి. ఇవి పరిసరాల్లో కాంతి దానిని గుర్తించి, వెలుగు చీకటిల మధ్య బేధాన్ని మాత్రమే తెలియజేస్తాయి. వీటి ఆధారంగా జీవవలయాలు నిర్దేశింబడుతాయి. క్లిష్టమైన జీవుల్లోని కళ్లు రెటినాలోని కణాల ద్వారా సమాచారం మెదడకు అందిస్తాయి.

మానవుని కన్ను నిర్మాణం..

కన్ను నిర్మాణంలో మూడు పొరలు ఉంటాయి. 1. బయట పొర (ధృడస్తరం), 2. మధ్య పొర (రక్తపటలం) దీనిలో అనేక రక్తనాళాలు ఉంటాయి. 3. లోపలి పొర (నేత్రపటలం) దీనినే రెటీనా, కంటిలో జ్ఞానబాగం అంటారు. కళ్లు మొదడు కంటే ముందే ప్రమాదాన్ని పసిగడుతాయి.

కంటి జబ్బులు - గుడ్డితనం, కండ్ల కలక, రేచీకటి, శుక్లము.

కంటి జాగ్రత్తలు

కళ్లు మనిషికి చాలా ప్రధానమైనవి. అంధకారమైన జీవితం ఊహించడానికి కూడా సాహసించరు. కళ్లను మనమే జాగ్రత్తగా కాపాడుకోవాలి.

చదివేటప్పుడు: పుస్తకం 30 సెం.మీ దూరంలో ఉంచుకోవాలి. నిటారుగా కూర్చోని చదవాలి. పడుకొని చదవకూడదు. సరిపడా వెలుతురు ఉండాలి. కదులుతున్న కుర్చీలో కుర్చోని చవితే కళ్లకు శ్రమ కలుగుతుంది.

టెలివిజన్ (టివి) చూస్తున్నడప్పుడు: ఒక గంటకు మించి విడవకుండా టీవి చూడడం మంచిది కాదు. టీవి చూస్తున్నప్పుడు శరీరాన్ని పలు రకాలుగా భంగిమల్లో ఉంచడం చాలా మందికి అలవాటు, అయితే వెన్నముకకి ఊతమిచ్చే కుర్చీలో కుర్చోని టీవి చూడడం కంటికి మేలు చేస్తుంది. చీకటిగా ఉన్న గదిలో కూర్చోని టీవి చూడకుడదు. టీవి చూస్తున్నప్పుడు వెలుతురు సరిపడా ఉండాలి. లైట్లు కూడా టీవి వెనకవైపు ఎత్తులో ఉంటే మంచిది.

కంప్యూటర్‌తో పని చేస్తున్నప్పుడు : కంప్యూటర్ తెర మధ్య భాగానికి కాస్త పైన మీ చూపు ఉంటే మంచిది. రెప్ప వేయకుండా పని చేయడం మంచిది కాదు. తరుచుగా రెప్పలు వేస్తూ ఉండాలి. నిరంతరం పని చేయకుండా మధ్యమధ్యలో విరామం ఇవ్వాలి. కాళ్లు నేలమీద ఆనిచ్చి వెన్నెముక నిటారుగా ఉంచి కూర్చోవాలి. మీ దృష్టి మరీ అంత తీక్షణంగా ఉండకుడదు. మరింత కాంతివంతంగా కనిపించేలా మానిటర్ లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలి. మానిటర్ మీద యాంటిగ్లేర్ స్క్రీన్ ఏర్పాటు చేసుకుంటే మంచిది. మీరు ఎక్కువుగా కంప్యూటర్ ముందు పని చేసేవారైతే మీ కళ్లు ఎక్కువుగా అలసటకు గురవుతాయి. ఆ సమయంలో ఈ 20-20-20 రూల్స్‌ని పాటించండి. ప్రతి 20 నిమిషాలకు ఒకసారి మీరు బ్రేక్ తీసుకుని కంప్యూటర్‌ని కాకుండా 20 మీటరుల దూరంలో ఉన్న ఏదైనా వస్తువుని 20 సెకన్లు పాటు చూడండి. ఇదే 20-20-20 రూల్, ఇది కల్లకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

బండినడిపేటప్పడు : బండి నడిపేటప్పడు సన్‌గ్లాసెస్‌ని వాడాలి. సూర్యుని నుంచి వచ్చే అతి నీలిలోమిత కిరణాలు యువి కిరణాలు తాకిడికిక కళ్లకు హానికలగకుండా, దుమ్మి, దూళి పడకుండా కళ్లకు రక్షణగా ఉంటాయి. రాత్రులు బండి నడిపేటప్పడు యాంటి గ్లేర్‌గ్లాస్లు వాడాలి. ఎదురుగా వచ్చే వాహనాల హెడ్‌లైట్ల కాంతిని తగ్గించి కల్లకు రక్షణ కల్పిస్తాయి.

కంటి వ్యాయామాలు

- తలను బాగా విశ్రాంతిగా ఉంచి చూపును కుడి నుంచి ఎడమకు, ఎడమ నుంచి కుడికి పూర్తిగా చివర్లకు తిప్పాలి. కనుగుడ్లు ఈ ప్రక్క నుంచి ఆ ప్రక్కకు, ఆ ప్రక్క నుంచి ఈ ప్రక్కకు తిప్పాలి.
- తలను విశ్రాంతిగా ఉంచి చూపును సవ్యదిశ లోను, అపసవ్య దిశలోనూ, తిప్పాలి, ఇలా 3 సార్లు చేయాలి.
- తలను ఏ మాత్రం కదల్చకుండానే వీలైనంత పైకి, మళ్లీ వీలైనంత కిందకి చూడాలి.
- తలను నిటారుగా ఉంచి చూపును పైకి తిప్పుతూ పూర్తి కుడివైపు నుంచి చూడండి, అలాగే చూపును కిందకి దించి పూర్తిగా ఎడమవైపు నుంచి చూడండి.
- మన కంటిలో 6 కండరాలు ఉంటాయి. ఇవి కన్ను గుడ్డును కదల్చడానికి సహాయపడుతాయి. కన్నుగుడ్డు కదలడానికి కంటిలోని 6 కండరాలు సహకరించాలంటే ఈ వ్యాయామాలు చేయాలి.

నేత్రదానం

ప్రస్తుతం మన దేశంలో 12లక్షల మందికి కార్నియాలు (నల్లగుడ్డ) అవసరం. వీరితో పాటు ప్రతి సంవత్సరం మరో 40 నుంచి 50వేల మందికి అదనంగా అవసరం వస్తోంది. కంటిలో అన్ని భాగాలు బాగా ఉండి కేవలం నల్లగుడ్డు దెబ్బతిన్నా అంధత్వం వచ్చిన వారికి నేత్రదానం ద్వారా సేకరించిన కార్నియాలు అమర్చుతారు. తర్వాత వారు అందరిలా చూడగలుగుతారు. నేత్రదానం చేయడానికి ఆసక్తి ఉన్న వారు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు ఫోన్ చేస్తే వారే అక్కడికి వచ్చి నేత్రాలను సేకరిస్తారు. వాటిని అవసరమైన వారికి శస్త్రచికిత్స ద్వారా ఏర్పాటు చేస్తారు. ఈ విధానం అంతా పైసా ఖర్చు లేకుండా ఉచితంగా చేస్తారు. సేకరించిన నేత్రాలు తమ దగ్గర ఉన్న జావితాలోని వ్యక్తులకు సరిపోడకపోతే ఇతరై బ్యాంకులకు పంపిస్తారు. కార్నియా ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరూ నేత్రదానం చేయవచ్చు. ఎలాంటి వయో పరిమితి లేదు. కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారు, రక్తపోటు ఉన్న వారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, కళ్లజోడు పెట్టుకునేవారు, ఉబ్బసం వ్యాధి ఉన్నవారు కూడా చేయువచ్చు. హెచ్ఐవి, ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారు, పచ్చకామెర్లకు గురైన వారు, రేబీస్ (కుక్కకాటు వలన) వ్యాధిగ్రస్తులు, బ్లడ్ క్యాన్సర్ ఉన్నవారు, మెదడువాపు జబ్బు ఉన్న వారు, కార్నియల్ మచ్చలు, రెటినోబ్లాస్టోమా ఉన్న వారు నేత్రదానం చేయకుడదు.

నేత్రదానం చేయడానికి ఆసక్తి ఉన్న వారు నిర్ణీత దరఖాస్తులలో ప్రమాణ పత్రాన్ని పూర్తిచేసి ఇవ్వాలి. దాని మీద నేత్రదానం చేసే వ్యక్తికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులు సాక్షి సంతకం పెట్టాల్సి ఉంటుంది. వారికి గుర్తింపు కార్డులు అందజేస్తారు.

వ్యక్తి మృతిచెందిన వెంటనే నేత్రదానం చేస్తామని ఆ కుటుం సభ్యులు సంబంధి ఆసుపత్రులకు తెలియజేయాలి.

ఆరు గంటల లోపు వెంటనే నేత్రాలను మృతి చెందిన వ్యక్తి నుంచి తీసుకోవాల్సి ఉంటుంది.

సమాచారం తెలియగానే సంబంధిత ఆసుపత్రుల వైద్యుల బృందం అక్కడికి చేరుకుంటుంది.

అప్పటివరకు మృతుని నల్లగుడ్డు ఎండిపోకుండా చూడాలి. కళ్లు రెండు మూసి తడిగుడ్డ పెట్టడం మంచిది. తలకింద తలతగడపెట్టి తల ఎత్తుగా ఉండేలా చూడాలి. ఫ్యాన్ వేయకూడదు. ఏసి సౌకర్యం ఉంటే ఆ గదిలో ఉంచవచ్చు.

మృతిచెందిన వ్యక్తి నుంచి సేకరించిన కార్నియాలను అవసరమైన వ్యక్తులకు 72 గంటల లోపు ఏర్పాటు చేయాలి. పెద్ద ఆసుపత్రుల్లో సౌకర్యాలు ఉన్న చోట నాలుగు రోజుల వరకు నిల్వ చేయవచ్చు.

ప్రజలు నేత్రదానంపై అవగాహన పెంచుకుని, తోటి వారికి సహాయపడాలి. కంటి సమస్యలను అశ్రద్ధ చేయకుండా వైద్యులను సరైన సమయంలో సంప్రదించి, కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఏదైన కళ్ల సమస్య ఉన్న వారు అత్యాధునిక వైద్యపరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్న యష్ ఐ హాస్పిటల్‌ను సంప్రదించాలని సూచించారు.



డాక్టరు వి. రాజ్ యశ్వంత్
ప్రముఖ కంటి వైద్యనిపుణులు

'ఉక్కు' సంకల్పం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఉక్కు సంకల్పం అవసరం. ఎన్నో ఆటపోటులతో జీవన ప్రయాణం సాగుతుంది. ప్రతి మనిషికి సొంతింటి కళ ఒక లక్ష్యం. తనకు ఉన్నంతలో నచ్చిన విధంగా నివాసాన్ని ఏర్పరుచుకోవడమే ధ్యేయం. అలాంటి ఆశావహులకు త్రివేణి ఐరన్ అండ్ స్టీల్ డీలర్స్ వారు నాణ్యమై, నమ్మకమైన స్టీల్స్, సిమెంట్, ఐరన్ అందిస్తున్నట్లు ఆ షోరూమ్ నిర్వహకులు త్రివేణికుమార్ తెలిపారు. బిటెక్ ఇంజనీరింగ్ చేసిన ఆయన తండ్రి వారసత్వంతో వ్యాపారంలోకి ప్రవేశించి, పేరెన్నికగన్న వ్యాపారసంస్థగా నగరంలో నిలపడంలో ఎంతో సఫలకతులయ్యారు పున్నా త్రివేణికుమార్.



నేటి యువత ఉక్కు సంకల్పంతో లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని కాటన్ మిల్లు సమీపంలో ఉన్న త్రివేణి ఐరన్ స్టీల్ షోరూమ్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...1978 నవంబరు 28న కేశవరావు, కోమలమ్మ దంపతులకు జన్మించాను. అమ్మనాన్నకు నాతో పాటు మరో ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నాన్న స్వతహాగా వ్యవసాయం చేసుకుంటూనే రైస్‌మిల్లు వ్యాపారం చేసేవారు. చిన్నప్పటి నుంచి తండ్రితో పాటు రైస్ మిల్లుకు, పొలానికి వెళ్లడంతో అటు వ్యవసాయం పట్ల, ఇటు వ్యాపారంలో అనుభవం వచ్చింది. ధర్మపురిలో బిటెక్ సివిల్స్ పూర్తిచేశాను. ఇంజనీరింగ్ వైపు వెళ్లదామనుకునే సమయంలో సామాన్య, మధ్య తరగతి ప్రజలు సొంతింటి నిర్మాణం కోసం పడుతున్న ఆవేదన అర్థమైంది. నిజమైన, నిఖార్సైన వస్తువులు వినియోగదారులకు అందించాలనే ఉద్దేశంతో వ్యాపార రంగంపై వైపు అడుగులు వేశాను. 2004లో త్రివేణి కుమార్ స్టీల్ అండ్ సిమెంట్స్‌ను స్థాపించాను.

అనతికాలంలోనే వినియోగదారుల మద్దతు దక్కింది. ఇప్పటికీ అనేక సంస్థలతో డీలర్షిప్ తీసుకున్నాను. మహాసిమెంట్, ఇండియన్ సిమెంట్, అల్ట్రాటెక్ సిమెంట్ డీలర్‌గా ఉంటున్నాను. హైదరాబాదు, విశాఖపట్టణం స్టీల్స్, ఐరస్ సరసమైన ధరలకు అందించడంలో అందరికంటే ముందుంటున్నాను. తమ వద్ద వెయిట్ వేరియేషన్ ఉండదు. సవాళ్లు చేసి మరీ చెప్పగలం. మా వద్ద పరికరాలు కొన్న వినియోగదారులు మరోచోట వెయిట్ వేసుకుని తేడా. ఉందని చెప్పితే కచ్చితంగా వారు ఇచ్చిన అమౌంట్ను పూర్తిగా వాపస్ ఇస్తాం. నిజాయితీకి మారుపేరుగా వ్యాపారం చేస్తున్నాను. అదే వినియోగ దారులను నాకు దగ్గర చేసింది. వినియోగదారుల నమ్మకమే పెట్టుబడిగా వ్యాపారరంగంలో ముందు కెళు తున్నాను. ఎన్ని ఇబ్బందులు వచ్చినా నమ్మకాన్ని వమ్ము చేయను, నాణ్యతలో రాజీపడబోను. ప్రస్తుత తరుణంలో కూడా సరైమైన ధరలకు పరికరాలను అందిస్తున్నాం. మావద్ద జూవారి సిమెంట్, బిర్లా సిమెంట్, మహాసిమెంట్, అల్ట్రాటెక్ సిమెంట్, భారతీ సిమెంట్, హైదరాబాదు టిఎంటి, వైజాగ్ టిఎంటి, సైల్ టిఎంటి, తిరుమల టిఎంటి, జెఎస్ డబ్ల్యు టిఎంటి స్టీల్స్ లభిస్తాయని వినియోగదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9849188859 నెంబరును సంప్రదించాలని సూచించారు.

యువతకు నా విన్నపం...

యువత నేటి విపత్కర పరిస్థితుల్లో భవిష్యత్ ప్రశ్నార్థకమైన సందర్భంలో మనోధైర్యంతో చిన్న ఉద్యోగులైన చేస్తూ మంచి లక్ష్యాలను చేరుకోవాలి. నేడు చాలా శాతం యువత భవిష్యత్తును మరిచి చెడు వ్యసనాలకు మరలిపోవడం చాలా బాధ కలిగిస్తోంది. తల్లిదండ్రులు పిల్లలు కోసం పడే కష్టాలను నాటి నుంచి నేటి వరకు చూస్తున్నా. కానీ నేడు తల్లిదండ్రులు కష్టాలను అర్థం చేసుకుని మసులుకోవడం అనేది చాలా తక్కువుగా అనిపిస్తోంది. యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, ఉద్యోగం రానంత మాత్రానా జీవితం అయి పోలేదు. మీ మెదడుకు పనిపెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు. ఆ దిశగా యువత ఆలోచించాలని పిలుపునిచ్చారు.



గర్భిణులకు స్కానింగ్ తప్పనిసరి



డాక్టర్ వి రమశ్రీ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: గర్భిణులు తప్పనిసరిగా స్కానింగ్ చేసుకోవాలని ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ వి.రమశ్రీ పేర్కొన్నారు. స్థానిక రాములవారి తేరువీధి భజనమందిరం సమీపంలోని శ్రీపాద స్కాన్ సెంటర్‌లో ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. స్కానింగ్ తీసుకోవడం ద్వారా శిశువు ఎదుగుదల, అంగవైకల్యం, గర్భాశయ, అండాశయంలోని లోపాలను గుర్తించవచ్చని పేర్కొన్నారు. గర్భాశయం, రొమ్ములోని గడ్డలను గుర్తించడం, వయస్సుపైబడ్డ మగవారిలో ప్రొటెస్టేట్ గ్రంధి వాపును గుర్తించడానికి ఉపయోగపడుతుందన్నారు. మూత్రపిండం (కిడ్నీ), పిత్తాశయం (గాల్‌బ్లాడ్‌ర్)లో రాళ్లను, ఉదరానికి సంబంధించిన సమస్యలను స్కానింగ్ ద్వారా కనుగొనవచ్చన్నారు. ప్రతి గర్భిణీ మూడుసార్లు తప్పకుండా స్కానింగ్ చేయించుకోవాలని అన్నారు. మొదటినెలలో గర్భసంచి ఎదుగుదలను పరిశీలించేందుకు, ఐదో నెలలో చిన్నారి ఎదుగుదలను అవయవాలను గుర్తించేందుకు, తొమ్మిదో నెలలో తల్లిరక్షణ ఉమ్మనీరు తదితరాలను పరిశీలించేందుకు స్కానింగ్ చేయించుకోవాలన్నారు. నగరంలోనే ఏకైక, అత్యాధునిక 4డి డిజిటల్ అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్ స్కానింగ్ పరీక్షలు శ్రీపాద స్కాన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తమ స్కానింగ్ సెంటర్‌లో థైరాయిడ్ గ్రంధికి సంబంధించిన రక్తనాళాలు, కిడ్నీకి సంబంధించిన రక్తనాళాలు, కాళ్ల, చేతులకు రక్తం సరఫరా అయ్యే తేడాలను గుర్తించేందుకు కలర్‌డాప్లర్ స్కానింగ్ పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు. నిరుపేదలకు రాయితీ సౌకర్యం తమ స్కానింగ్ సెంటర్‌లో ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు స్కానింగ్ సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. వివరాలకు 0877 2222943 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఆరోగ్యమే మహా భాగ్యం



ప్రజాశక్తి– తిరుపతి సిటీ: ప్రజల ఆరోగ్యమే ప్రధానమని, ఆదాయం ఆ తర్వాతేనని ప్రముఖ మందుల పంపిణీ సంస్థ నవ్యాస్ హీలింగ్ హ్యాండ్స్ హెల్త్ సర్వీసెస్ సంస్థ అధినేత, స్విమ్స్ సీనియర్ అనస్థీషియా టెక్నాలజీ పి.విజయ భాస్కర్ తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ఐసిఐసిఐ బ్యాంకు పక్క సందులో ఉన్న ఆ సంస్థ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యమని సామెత సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందరికీ వర్తిస్తుందని అన్నారు. విద్యార్థి కావచ్చు, చిన్న ఉద్యోగికావచ్చు, ఏ వృత్తిలో ఉన్నా సరే ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అందుకు కావాల్సింది మంచి ఆరోగ్యమని తెలిపారు. ఆరోగ్యం లేకుండా ఏ వృత్తిలోనూ రాణించేరని పేర్కొన్నారు. ఏదైనా వ్యాధి వచ్చాక చికిత్స పొందే కంటే ముందే జాగ్రత్త తీసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యంపై ఎలాంటి సందేహాలున్నా ఆలస్యం చేయకుండా దగ్గరిలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. వారి విలువైన సలహాలతో ఆరోగ్యమైన జీవనం గడపాని ఆకాంక్షించారు. గత 8 సంవత్సరాలుగా వైద్యుల సలహాలు, సూచనల మేరకు తమ సంస్థ నుంచి ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాలను సరఫరా చేస్తున్నామన్నారు. యుఎస్‌ఏలో పనిచేసి, తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో పిజి పూర్తి చేసి, అక్కడ కొంత కాలం పనిచేశానని, ఆ అనుభవంతో నవ్యాస్‌ను స్థాపించి, నాణ్యమైన పరికరాలను తక్కువ ధరలకు అందిస్తూ అందరి మన్నలను పొందామన్నారు. మా సంస్థలో ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, టెతస్కోప్‌లు, బిపి మీటర్లు, వీల్‌చైర్లు, వాకర్లు, షుగర్ పరీక్ష యంత్రాలు, ల్యాబ్‌లకు అవసరమైన వివిధరకాల పరికరాలు, ఆసుపత్రికి అవసరమైన వైద్యపరికరాలను అందిస్తున్నామని అన్నారు. యుఎస్‌ఏలో ఎంఎస్‌సి సైకాలజీ చేసిన పి.శ్రీవిద్య పర్యవేక్షణలో నర్సింగ్ సేవలను సైతం రోగులు వారి ఇళ్ల వద్దనే అందించే సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. దీన్ని ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 850020615 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.



సొంతింటి కల సాకారం ప్రకృతి అండ్ డెవలపర్స్‌తోనే సాధ్యం



ప్రజాశక్తి- తిరుపతిసిటి: సొంతింటి కల సహకారం ప్రకృతి బిల్డర్స్ అండ్ డెవలపర్స్‌తోనే సాధ్యమని ఆ సంస్థ డైరెక్టర్, మార్కెటింగ్ శ్రీనివాసులు తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో తిరుపతి కార్పొరేషన్ సమీపంలో నలంద నగర్ విద్యానగర్ కాలనీ తుమ్మలగుంట దగ్గర నందు ప్రకృతి డెవలపర్స్ కార్యాలయంలో ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో అన్నిరకాల వసతులతో తిరుపతి సమీపంలో అందరికీ అందుబాటు ధరలో ఓఏఎస్‌ఏ గ్రాండ్ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐఎస్ఓ ద్వారా గుర్తింపు పొంది తమ కంపెనీ విశాల ప్రదేశంలో అద్భుతమైన ముఖద్వారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. మల్టీపర్పస్ హాల్ మల్టీపర్పస్ హాల్ చిన్నారులకు ఆకట్టుకునే ఆటస్థలం క్లబ్ హౌస్, అబ్బురపరిచే పార్కులతో తీర్చిదిద్దినట్లు తెలిపారు. తిరుపతిలో మెరుగైన జీవన శైలికి అనువుగా కొత్త విధానాలతో రూపొందిస్తామన్నారు. తిరుపతి నగరం నడిబొడ్డున ఇటు రైల్వే స్టేషన్, బస్టాండ్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్‌కు అతి సమీపంలో ఉండటంతో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా అత్యాధునిక సౌకర్యాలతో రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. కార్పొరేట్ తరహాలో అందరూ కోరుకునే ఈ విధంగా అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. భూమి పూజనిర్మాణం పనులు నేటి నుంచి మొదలైనట్లు తెలియజేశారు. 100% వాస్తు ప్రకారం ప్రశాంత జీవితాన్ని గడపడానికి సువిశాలమైన ప్రదేశాన్ని పెంచుకునే నిర్మించామని తెలిపారు.
కొత్త ల్యాండ్ మార్క్ ఇన్ క్లబ్ హౌస్ ఆమ్యూనిటీస్ వరల్డ్ క్లాసు అమ్యూనిటీస్ 2 బిహెచ్‌కె బెడ్ రూమ్ ఫోర్ బెడ్ రూమ్ డూప్లెక్స్ 3 బిహెచ్‌కె బెడ్ రూమ్‌కి బుకింగ్ ప్రారంభించామని, నగర ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని జీవితాన్ని సుఖమయం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బుకింగ్ కోసం సెల్ నెంబర్లు 9246664488 సంప్రదించాలని కోరారు.

భక్తుల రక్షణే బాధ్యతగా మార్గదర్శకాలు

'ప్రజాశక్తి'తో డిఎఫ్ఒ సతీష్‌రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

అనాదిగా తిరుమల శ్రీవారికి మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు కాలినడక మార్గాలను అనుసరించి తిరుమల చేరుకుంటూ ఉండేవారు. అప్పట్లో అడవి అంత దట్టంగా లేదు...వన్యప్రాణుల సంఖ్య కూడా చాలా తక్కువగానే ఉండేది. కాని తిరుమలకు భక్తుల రాక రానురాను గణనీయంగా పెరగుతుండడంతో తిరుమల తిరుపతి దేవస్థానం అదికారులు దానికి తగ్గ ఏర్పాట్లను చేస్తూవస్తున్నారు. కరోనా సమయంలో తిరుమల కాలినడక మార్గంతో పాటుగా తిరుమల ఆలయం దర్శనానికి అనుమతులు రద్దు చేయబడ్డాయి. ఈ క్రమంలో తిరుమల కాలినడక మార్గం, కనుమ మార్గాలలో రాకపోకలు లేకపోవడంతో దట్టమైన అటవీ ప్రాంతంలో సంచరించాల్సిన వన్యప్రాణులు వేటలో భాగంగా తమ పరిధిని విస్తరించి తిరగడం మొదలు పెట్టాయి. కరోనా మహమ్మారి ప్రభావం తగ్గుముఖం పట్టడంతో దఫాలుగా నిబందనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సడలిస్తూవచ్చాయి. దీంతో తిరుమల కాలినడక మార్గాలతో పాటుగా వాహనాలు, బస్సుల ద్వారా భక్తులు రావడం మొదలైంది. కానీ ఇటీవల తిరుమల కాలినడక మార్గంలో భక్తులపై చిరుతలు దాడులకు తెగబడడం, చిన్నారి లక్షితను చంపేయడంతో దేశం వ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి భక్తులు ఉలిక్కిపడ్డారు. ఈ సంఘటనలతో టీటీడి, అటవీశాఖ అదికారులు అప్రమత్తమై చిరుతలు దాడికి పాల్పడుతున్న ప్రదేశాల్లో బోన్లు ఏర్పాటు చేసి చిరుత పులులను పట్టుకున్నారు. కానీ బోనులో చిరుత ఉండగానే మరో చిరుతను భక్తులు కాలినడక మార్గంలో కనుగొన్నారు. దీంతో అలజడి మొదలై సమస్యకు రాజకీయ రంగు పులుముకుంది. ఈ నేపథ్యంలో జిల్లా అటవీశాఖ అధికారి సతీష్ రెడ్డితో ప్రజాశక్తి పలు అంశాలపై విశ్లేషించింది.

రక్షణ మార్గదర్శకాలను టీటీడికి ఇచ్చాము.....

శేషాచలం అటవీ ప్రాంతంలో వాస్తవానికి చిరుతలు, వన్యప్రాణుల సంతతి పెరిగింది. కాలినడక మార్గంలో చిరుతలు వేటకు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. తిరుమల కాలినడక మార్గంలో గాలిగోపురం నుండి నరసింహస్వామి ఆలయం వరకు ఉన్న దుకాణాలలో చిన్నపాటి తినుబండారాలను విక్రయాలు చేస్తున్నారు. వాటిని భక్తులు కొనుగోలు చేసి దారిలో తింటూ ఆ వ్యర్థాలను నడక మార్గంలో, లేదా ఆ సమీపంలో పడేయడంతో వాటిని ఆహారంగా తీసుకోవడానికి ఎలుకలు, పందికొక్కులు వాటి కోసం పిల్లులు, పిల్లుల కోసం వేరే జంతువులు ఇలా అనేకం ఆహారం అన్వేషణలో భాగంగా అడవుల్లో తిరుగుతుంటాయి. మొదటగా కాలినడక మార్గంలో ఏదైతే చిరుతలు సంచరిస్తున్న ప్రదేశాల్లో తినుబండారాలను కొంత కాలం పూర్తిగా అమ్మకాలు ఆపుచేయాలని సూచించాము. భక్తుల చేతిలో కర్రలు ఉంటే దాడి చేయడానికి చిరుతలు ఆలోచించే పరిస్థితులు వస్తాయి, అందుకే భక్తులకు కర్రలు ఇవ్వాలని సూచించాం. ఇంకా చర్చలు జరిపి నిర్ణయాలను తీసుకొవడానికి సమావేశాలను నిర్వహించనున్నాం.

రక్షణ చర్యలపై దుష్ప్రచారాలు దురదృష్టకరం...

తిరుమల కాలినడక మార్గంలో చిరుత దాడుల నుండి శ్రీవారి భక్తులు ఆత్మరక్షణగా కర్రలు చేతబట్టుకోవాలని తీసుకొన్న నిర్ణయ ప్రకటనపై సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు రావడం దురదుష్టకరం. కాని విమర్శకులు ఒక్కటి గుర్తు పెట్టుకోవాలి, వన్యప్రాణులు శేషాచలంలో వాటి సంతతిని పెంచుకున్నాయి. పైపెచ్చు వాటి ఆహారం కోసం వాటి పరిధిని విస్తరించుకుంటున్న క్రమంలోనే కాలినడక మార్గాలకు వస్తున్నాయి. గతంలో అక్కడక్కడా తిరుమల రెండు ఘాట్ రోడ్లలో చిరుతలు కనిపించేవి. ఇప్పుడు చిరుతల సంతతి పెరగగంతో శేషాచలం అటవీ ప్రాంతంలో అనేక చోట్ల తారసపడుతున్నాయి. వన్యప్రాణి చట్టం ప్రకారం వన్యప్రాణులను ఎలా బడితే అలా నిర్బదించడానికి ఎటువంటి పరిస్థితుల్లోనూ వీల్లేదు. తిరుమల్లో అడవుల్లోని వన్యప్రాణులకు, శ్రీవారి భక్తులకు ఎటువంటి హానీ జరగకుండా నిర్ణయాలను తీసుకుంటున్నాము. సమస్యలను సమతూల్యంగా ఆలోచిస్తూ నిబంధనలను పాటిస్తూ వన్యప్రాణులను దారి మళ్ళించడానికి కార్యాచరణ చేస్తున్నామని జిల్లా అటవీశాఖ అధికారి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు.



జిల్లా అటవీశాఖ అధికారి సతీష్ రెడ్డి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

దంపూరి భాస్కర్ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపితోనే సాధ్యమని, టిడిపి పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, తిరుపతి అభివృద్ధి చంద్రబాబు వల్లే అవుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్‌యాదవ్ చెప్పారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాబోయే ఎన్నికలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని తెలిపారు. 'ప్రజాశక్తి' వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం టిడిపి హయంలోనే ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. చంద్రబాబునాయుడు సిఎంగా ఉన్న సమయంలో రాష్ట్రంలో అనేక పరిశ్రమలు వచ్చాయని, లక్షలాదిమందికి ఉపాధి కల్పించారని గుర్తుచేశారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమపథకాలు అమలు చేసి విజయవంతం చేశారని తెలిపారు. టిడిపి పాలనలో బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం ఎంతో పాటుపడ్డారని కొనియాడారు. విద్యార్థులకు స్కాలర్‌షిపులు, మహిళాసంఘాలు బలోపేతం కావడం టిడిపి హయంలోనేనని గుర్తుచేశారు. మహిళలకు గుర్తింపు తీసుకురావడమే కాకుండా మహిళ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దారన్నారు. వృధ్ధులకు, వితంతవులు, డయాలసిస్ రోగులు అర్హు లైనవారందరికి ఫించన్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఎన్‌టిరామరావు సిఎంగా ఉన్న సమయంలో తిరుపతి ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. ముఖ్యంగా తిరుపతి టిడిపి హయంలోనే ఎక్కువ అభివృద్ధిచెందిదని గుర్తుచేశారు. తిరుపతికి తెలుగుగంగనీళ్లు తీసుకురావడం, అండర్‌గ్రౌండ్‌డ్రైనేజ్ తీసుకురావడం, మాస్టర్‌ప్లాన్ రోడ్లు వేయడంతోపాటు టిటిడికి వచ్చే యాత్రికులకు బస కల్పించాడానికి శ్రీనివాసం, మాదవం నిర్మించడం జరిగిందన్నారు. టిడిపి హయంలో స్మార్టుసిటి పథకంలో 1650కోట్లు రూపాయిలు ప్రాజెక్టులు మంజూరు చేసి పనులు ప్రారంభించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని అన్నారు. గరుడవారిధి(శ్రీనివాససేతు)పనులు చేపట్టినది టిడిపి హయంలోనేనని గుర్తుచేశారు. టిడిపి హయంలోనే కరకంబాడిలో 6వేల పట్టాలు పేదలకు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. పాడిపేట, తనపల్లి, అవిలాల ,వికృతమాల వద్ద 35వేల మందికి గృహాలు నిర్మించి ఇవ్వడం చంద్రబాబునాయుడు హయంలోనేనని ప్రజలు గుర్తించుకోవలన్నారు. తాను తిరుపతి టిడిపి నగర అధ్యక్షులుగా ఉన్న సమయంలో ఎన్నో కార్యక్రమాలు చేశామని చెప్పారు. తిరుపతి మాజీ ఎంఎల్‌ఏ సుగుణమ్మతో కలిసి ప్రజాసమస్యలపై తాము పోరాటం చేస్తున్నామని వెల్లడించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా తాను అనేక జిల్లాల్లో ప్రజ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయడం కాకుండ, ప్రజలను చైతన్య పరిచి ముందుకుపోతున్నామన్నారు. నారాలోకేష్ చేస్తున్న పాదయాత్రకు విశేష స్పందన రాష్ట్రవ్యాప్తంగా వస్తుందని అన్నారు. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో తిరుపతిలో టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్దిని గెలిపించుకుంటామాని ధీమా వ్యక్తం చేశారు.







వ్యవసాయ కుటుంబంలో పుట్టి.. చదువుల డాక్టరుగా ఎదిగి..

పిల్లల మేథోశక్తిని పెంచడంలో ఆయనకు ఆయనే సాటి 'సంగరాజు భాస్కర్‌రాజు'



ప్రజాశక్తి- తిరుపతి సిటి

ఆయన ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టాడు. మారుమూల గ్రామీణ ప్రాంతంలో పెరిగారు. కుటుంబంలో కొన్ని విషాద ఘటనలు. జీవితంలో అనేక ఒడిదుడుకులు. ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడి ఇవేమి ఆయన సంకల్ప బలం ముందు నిలబడలేదు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తన లక్ష్యాన్ని వీడవలేదు. చదవడం రాదు అనే వారు ఎవ్వరు ఉండకుడదనే లక్ష్యం. ఆ దిశగా ఆహర్నిశలు కృషి చేసి విజయం వైపు అడుగులేస్తూ, చదువుపైనే రీసెర్చ్ చేశారు. అతి సులభంగా, అర్ధవంతంగా చదువును ప్రతి ఒకరికి దగ్గర చేస్తున్నారు. చదువుల డాక్టరుగా అందరికి సుపరిచితుడైన సంగరాజు భాస్కర్‌రాజు.

విద్యను వ్యాపారంగా మార్చుతున్న వారికి, పిల్లలను ర్యాంకుల యంత్రాలుగా భావిస్తూ, పేరు ప్రతిష్టలకు పాకులాడే ఎంతో మందికి ఈయన ఆదర్శనీయం. న్యూ బాలాజీకాలనీలోని మేక్‌మై బేబీ జీనియస్ స్కూల్‌లో తనను కలిసిన 'ప్రజాశక్తి'తో ఆయన తన అనుభవాలను పంచుకున్నారు.

తిరుపతికి సమీపంలోని వడమాలపేటకు కూతవేటు దూరంలో ఉన్న ఓబులరాజు కండ్రిగ అనే గ్రామంలో ఎస్.వెంకటరమణ రాజు, మంగమ్మ దంపతులకు రెండో సంతానంగా సంగరాజు భాస్కర్‌రాజు జన్మించారు. వారిది పూర్తిగా వ్యవసాయ ఆధారిత కుటుంబం. భాస్కర్‌రాజుకు 5 సంవత్సరాల వయస్సులో వాళ్ల తల్లి మంగమ్మ మరణించింది. అప్పటి నుంచి ఆయనకు, వాళ్ల అక్కకు అన్ని తండ్రే. తోబుట్టువు సహకారంతో పిల్లలను పెంచి పెద్దచేశారు వెంకట రమణరాజు. 1 నుంచి 5 తరగతి వరకు వారి గ్రామానికి అనుకుని ఉన్న ఎస్‌వి పురం ప్రాథమిక పాఠశాల, 6,7 తరగతులు తిరుమణ్యం యుపి స్కూల్, 8,9,10 తరగతులు వడమాలపేట జడ్‌పి హైస్కూల్‌లో చదివారు. పదో తరగతి అనంతరం గూడూరు పాలిటెక్నిక్ కళాశాలలో డిసిఈ (డిప్లొమా) పూర్తి చేశారు. 1991 సంవత్సరం ఎస్‌వియులో బిటెక్‌లో చేరి, మొదటి సంవత్సరంలోనే కొన్ని అనివార్యకారణలతో చదువు ఆపేశారు. మొదటి నుంచి సమాజం నాకేమిచ్చింది అనేదాని కంటే సమాజానికి తాము ఏమి చేశామనే ధోరణితో ఉండేవాడు. అదే ఏడాది వడమాలపేట వద్ద పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల (సప్లిమెంటరీ రాసేవారు) కోసం ప్రత్యేకంగా ట్యూషన్ ఏర్పాటు చేశారు. ఆ చుట్టుపక్కల గ్రామాల్లోని పిల్లలకు చదువుపై పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. పదో తరగతి పాస్ అయితే చాలనుకునేవారు. అలాంటిది పదో తరగతి ఫెయిలైన వారికి శిక్షణ ఇచ్చి, సప్లమెంటరీ పరీక్షల్లో తన వద్ద చదువుకున్న పిల్లలు ప్రథమశ్రేణిలో పాస్ అయ్యేలా కృషి చేశారు.

విద్యాసంస్థ ప్రారంభం...

ఎందుకూ పనికిరారనుకున్న విద్యార్థులను కేవలం కొన్నినెలల కాలంలో శిక్షణ ఇచ్చిన పదో తరగతిలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత చేయడంతో ఆయనలో మరింత కసి పెరిగింది. ఆ చుట్టుపక్కల వారికి ఆయనంటే నమ్మకం కుదిరింది. 1992లోనే వడమాలపేట కేంద్రంగా అశ్వని టాలెంట్ స్కూల్‌ను స్థాపించారు. 1995లో మంజులతో ఆయనకు వివాహం అయింది. వీరికి యశ్వంత్, అశ్వని జన్మించారు. 1999లో భార్య మంజుల మృతి చెందింది. అప్పడు ఆయనకు మూడు సంవత్సరాల వయస్సు కూడా దాటిని ఇద్దరు పిల్లలు. తండ్రితో కలిసి వారి ఆలనపాలన చూసుకుంటూ, విద్యాసంస్థను కొనసాగించారు. ఆ సమయంలో ప్రచార మాధ్యమాల ద్వారా ఎన్‌ఎల్‌పి (న్యూరో లింగ్‌వీగ్టిక్ ప్రొగ్రామ్) గురించి తెలుసుకుని, ఒంగోలులో నెల్లూరు రాఘవరరాజు వద్ద ఆ కోర్సు పూర్తిచేశారు. అదే సమయంలో ఆయనకు హ్యాండ్ రైటింగ్ ఆలోచన వచ్చింది. దానిపై రీసెర్చ్ ప్రారంభించారు. తన స్కూల్ విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్‌లో శిక్షణ ఇవ్వడంతో తన వద్ద చదువుకునే 30 మంది పదో తరగతి విద్యార్థులందరూ ప్రథమశ్రేణిలో ఉత్తీరత్ణ సాధించారు. అప్పట్లో ఇది జిల్లాకే గర్వకారణంగా నిలిచింది.

హ్యాండ్ రైటింగ్‌పై ప్రత్యేక శిక్షణ

పిల్లలు ఎంత చదువుకున్నా, ఎంత నేర్చుకున్నా... చక్కన చేతిరాత లేకపోవడంతో వారి చదుకున్నదంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుంది. దీన్ని గమనించిన ఆయన హ్యాండ్‌రైటింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. తను తెలుసుకున్న వాటిని పదిమందికి దగ్గర చేయాలనే ఆలోచన ఆయన మకాం తిరుపతికి మార్చింది. 2000 సంవత్సరంలో తిరుపతిలోని పెద్దకాపువీధి లేఅవుట్‌లోని ఓ ఇంటిలో అద్దెకు ఉంటూ, పిల్లలకు హ్యాండ్‌రైటింగ్‌పై శిక్షణ ఇచ్చేవారు. 2005లో మైకెలాజిలెవోరీ రచించిన హోల్ బ్రెయిన్ పవర్ అనే పుస్తకాన్ని చదవడం ద్వారా 10 రకాల స్లేట్ ఫ్యాటర్న్లు రూపొందించారు. తను కనిపెట్టిన స్లేట్ ఫ్యాటర్న్ల ద్వారా కుమారులు, కూమార్తెకు శిక్షణ ఇచ్చారు. మొదటిగా వారిపై దాన్ని ప్రయోగించారు. అనతికాలంలోనే వారి మేథోశక్తిని పెరగడంతో తాను విజయం సాధించారు. హ్యాండ్‌రైటింగ్‌పై వేసవి శిక్షణ తరగతులు ఇచ్చేవారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి దీన్నిపై అక్కడక్కడ శిక్షణ ఇచ్చాడు. కానీ దీనికి ఆదరణ కలగలేదు అయినా నిరాశ పడలేదు. పిల్లల ఆలనపాలన ఇబ్బంది కావడంతో, తండ్రి వెంకట రమణరాజు ప్రోద్బలంతో 2009లో లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వారికి మంజునాథ్ అనే కుమారుడు ఉన్నాడు. 2009-10 సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు 500 మార్కులు పైన వచ్చేవి. అంతస్థాయిలో మార్కులు రావాలంటే హ్యాండ్‌రైటింగ్ ఖచ్చితంగా ఉండాలని తల్లిదండ్రులు భావించడంతో భాస్కర్‌రాజుకు ఆదరణ పెరిగింది. దీంతో తిరుపతి వరదరాజునగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్‌లో ఆ స్కూల్ అధినేత విశ్వనాథ్‌రెడ్డి సహకారంతో మేక్‌మైబేబి జీనియస్ పేరుతో స్కూల్‌ను స్థాపించి హ్యాండ్ రైటింగ్‌కు ప్రత్యేక శిక్షణ ఇచ్చేవారు.

తాను నిత్య విద్యార్థిగా ఉంటూ కుడి నుంచి ఎడమకు, ఎడమ నుంచి కుడికి, కింద నుంచి పైకి, పైనుంచి కిందకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు బాషల్లో ముత్యాలలాంటి అక్షరాలు రాయడంలో తమ పిల్లలు ప్రతిభ చూపారు. అనేక రికార్డులను సొంతం చేసుకున్నారు. ఆయన పెద్ద కుమారుడు యశ్వంత్, కుమార్తె అశ్వినిలకు పదో తరగతి వేసవి సెలవుల్లో హ్యాండ్‌రైటింగ్ శిక్షణ ఇచ్చారు. కుమార్తె అందులో అత్యంత ప్రతిభ చూపడంతో గిన్నీస్‌బుక్, వండర్‌బుక్, లిమ్కాబుక్ ఆఫ్ రికార్డు వంటి అనేక రికార్డులను కైవాసం చేసుకుంది. ఈ దిశగా 32 రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ఇక చిన్న కొడుకు మంజునాథ్ సైతం అనేక రికార్డులను సొంతం సుమారు 13 రికార్డులను కైవాసం చేసుకున్నాడు. అప్పటికే చదువుపై సుదీర్ఘ రీసెర్చ్ చేసిన ఆయన చదువుల డాక్టరుగా పేరుగడి ంచారు. అనతీకాలంలోనే అదరణ మరింత పెరగడంతో అన్నారావు సర్కిల్ సమీపంలో 2014లో భాస్కర్‌రాజు ఎడ్యుకేషనల్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించారు. అందరికీ హ్యాండ్‌రైటింగ్‌లో శిక్షణను ప్రారంభించారు. వీళ్లకు చదువు రాదు, వీళ్లు చదువుకు పనిరారు, వీళ్లకు చదువు చెప్పలేము అనే వాళ్లను అక్కును చేర్చుకుని వారిని ప్రతిభవంతులుగా తీర్చిదిద్దడంలో ఆయనకు ఆయనే సాటి.

2009 నుంచి తాను రూపొందించిన ప్యాటర్న్లుకు పేటెంట్ హక్కు కావాలని దరఖాస్తు చేసుకుంటే అనేక అడ్డంకులు వచ్చాయి. వాటన్నిటిని ఎదుర్కొని ఎట్టికేలకు 2023 ఏప్రిల్ 13వ తేది పేటెంట్ హక్కును సాధించారు. హ్యాండ్‌రైటింగ్ ఎందుకు పనికిరాదు అన్న సమాజంలోనే దాన్ని విలువను భాస్కర్‌రాజు చాటి చెప్పడంతో ప్రస్తుతం ఆయనకు రాష్ట్రవ్యాప్తంగా ఆహ్వానాలు అందుతున్నాయి. సుదూర ప్రాంతల నుంచి తన వద్దకు శిక్షణ తీసుకునేందుకు పోటీ పడుతున్నారు. తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయరైన భూమన అభినయ్‌రెడ్డి సైతం భాస్కర్‌రాజు గురించి విని, ఆయన వద్ద శిష్యరికం చేసి, మూడు బాషల్లో కుడి, ఎడమ చేతులతో ముత్యాలాంటి అక్షరాలు రాసేలా తర్ఫీదు పొందడం గమనార్హం. రోజు రోజుకు మరింత ఆదరణ పెరగడంతో న్యూ బాలాజీకాలనీలో గత ఏడాది ఎంఎంబిజి రెండోవ బ్రాంచిని ప్రారంభించారు. తనకు తెలిసింది, పది మందికి నేర్పించి, సమాజంలో చదువు పట్ల ఆసక్తి పెంచి, ప్రతి ఒకర్ని మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రస్తుతం వేసవి సెలవుల్లోనూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఉచితంగా ప్రతి ఆదివారం శిక్షణ ఇస్తున్నారు. దీనికి హజరైన వారికి మెటిరియల్స్, మై ఏఐ టీచ్చర్ యాప్‌ను ఉచితంగా అందిస్తున్నారు.



సంగరాజు భాస్కర్‌రాజు

భవిష్యత్తు కార్యచరణ...

విద్యార్థులు ఏడాది మారేకుంది తరగతులు మారుతున్నా కనీసం 50 శాతం మందికి చదవడం, రాయడం రావడం లేదు. చదవడం రాదు అనే వారు ఎవ్వరు ఉండకూడదనే లక్ష్యంతో దీ అలకన్ రీడ్ కల్లబ్‌ను ఏర్పాటు చేసి, ఎవ్వరైనా తెలుగు, హిందీ, ఇంగ్లీషు బాషలోల చదవడం, రాయడం నేర్చుకోవాలనుకునే వారికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో క్లాసులు చెప్పడం ద్వారా వారిని ప్రతిభావంతులుగా చేయాలనే లక్ష్యంతో ముందుకు కెళుతున్నారు. విద్య ద్వారా డబ్బును సంపాదించడం కాదు విద్య ద్వారా విజ్ఞానాన్ని అందించాలనే ధ్యేయంతో ముందుకెళుతున్న ఆయనకు అభినందనలు.



మన్నికకు, నాణ్యతకు పెద్దపీఠ



ప్రజాశక్తి- తిరుపతి సిటి : మన్నికకు, నాణ్యతకు ధ్యానసాయి ఏజెన్సీ పెద్దపీఠ వేస్తుందని ఆ సంస్థ అధినేత బిరుదాల హనుమంత్‌రెడ్డి తెలిపారు. స్థానిక రాయల్‌చెరువు రోడ్డులోని ఆ షోరూమ్ వద్ద ఆచన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ టైల్స్‌రంగంలో 30 సంవత్సరాల అనుభవం గడించామన్నారు. వస్తువుల నాణ్యత, మన్నికలో ఎలాంటి రాజీ పడకుండా వినియోగదారులు మన్నలను పొందుతున్నామని అన్నారు. మా స్టాండెడ్ మెయింటెన్స్ గమనించిన తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి), పలు ప్రాంతాల్లో వారు నిర్మించిన భవనాలకు మా వద్ద నుంచే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. మూడంచెల తనిఖీల్లో సైతం మా వస్తువులు మన్నికలో చాటిలేవని తేటతెల్లమైంది. ఏజిఎల్ టైల్స్‌వరల్డ్ వంటి ప్రముఖ కంపెనీ బ్రాండ్లు ఇక్కడ లభ్యమవుతాయని అన్నారు. 6 ఇంటు 8 టైల్స్‌తో పాటు 800 ఎస్ఎఫ్‌టి టైల్స్ కూడా అందుబాటులో ఉంలడడం మా ప్రత్యేకత అని తెలిపారు. వాల్‌టైల్స్, ఫ్లోర్‌టైల్స్, స్విమ్మింగ్ పూల్ టైల్స్, బాత్‌రూమ్ ఫిట్టింగ్ టైల్స్, కమర్షియల్ టైల్స్, తదితర టైల్స్ లభిస్తాయన్నారు. నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా వినియోగదారులకు మన్నికగల టైల్స్‌ను సరసమైన ధరలకు అందజేస్తున్నామని వెల్లడించారు.

తిరుపతి, పరిసరాల ప్రాంతాల్లో నిర్మించిన అనేక భారీ భవంతులు, ఆసుపత్రులు, హోటళ్లు, కల్యాణ మండపాలు, కార్యాలయాలు, విద్యాసంస్థల వంటి నిర్మాణాలకు మా షోరూమ్ నుంచి నాణ్యమైన వస్తువులను సరఫరా చేశామన్నారు. ఏషియన్ ఫ్లోర్ అండ్ వాల్ వెర్టిఫైడ్ టైల్స్, డిజిటల్ టైల్స్, స్వస్తిక్ టైల్స్, హెక్సా, రాక్ సిరామిక్స్, లెజ్న సిరామిక్స్ వెరిఫైడ్ అండ్ సోనికా శానిటరీ, ప్రయోగ అండ్ చెర్రీ టాప్స్ కజారియా టైల్స్, అరెంటబెల్ టైల్స్ తదితర ప్రముఖ కంపెనీలకు చెందిన వస్తువులు ఇక్కడ లభ్యమవుతాయని, ఐఎస్ఐ మార్కు కల్గిన నాణ్యమైన మా వస్తువులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివరాలకు 0877 2242942 నెంబరను సంప్రదించాలని కోరారు.

విద్యార్థుల కలల సాకారం

'అకడమిక్ హైట్స్'తో సాధ్యం



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం కంటున్న కలలను అకడమిక్ హైట్స్ ద్వారా సాకారం చేసుకోవచ్చని ఆ స్కూల్ డైరెక్టర్ ఎం.హిమసాగర్ కృష్ణ తెలిపారు. స్థానిక ఎయిర్‌బైపాస్ రోడ్డులోని ఎంఆర్.పల్లి సర్కిల్ వద్దనున్న నీలిగిరి సూపర్ మార్కెట్ సమీపంలోని ఆ స్కూల్ ప్రాంగాణంలో 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడారు. బచ్‌పన్ ప్లేస్కూల్ పేరుతో విద్యాసంస్థను స్థాపించామన్నారు. ప్రసిద్ధిచెందిన బ్రాండ్‌తో కూడినది అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్. బచ్‌పన్ పరిధులను మరింతగా విస్తరింపచేశామన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 1200పైగా బచ్‌పన్ పాఠశాలలో పిల్లల జీవితానికి సబంధించిన విద్యను అందించడానికి విద్యావ్యవస్థలో విప్లవాన్ని తీసుకొస్తామని అన్నారు. సమగ్ర అబివృద్ధికి అసరమైన ప్రతిభ, జీవన నైపుణ్యాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. వెజన్, విజన్ మా విద్యార్థులను, వారి కలలను సాకారం చేసుకోవాలని, వారు ఎంచుకున్న రంగంలో క్రమశిక్షణలో అద్భుతంగా ప్రకావించాలని వారిని ప్రోత్సహిస్తామన్నారు. బచ్‌పన్ బోధనపద్ధతుల్లో అనేక కార్యక్రమాలను రూపొందించాం. పిల్లలను వ్యక్తిగతంగా, వృత్తిపరంగా వికసించే అవకాశమున్న ప్రపంచంలోకి వారిని నడిపించాలనే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా పోల్చదగిన పాఠ్యప్రణాళిక, లోతైన, సమగ్ర పరిశోధన తర్వాత అసాదారణమైన ఆకర్షనీయమైన పాఠ్యపుస్తకాలతో పాటు, పుస్తకాలు సిబిఎస్ఈ పాఠ్యాంశాలకు అనుగుణంగా ఏర్పాటు చేశారన్నారు. స్టేషనరీ కిట్‌లు కూడా ప్రతి తరగతికి అనుకూలమైనవేనని తెలిపారు. బోధనా, అభ్యాస ప్రక్రియ విప్లవాత్మక మార్పుకు గురైంది. నేడు విద్యార్థుల అకడమిక్ సాధనలకు శక్తినిచ్చే సాంకేతికతతో కూడిన అబ్యాసం అవసరమన్నారు. ఆ దిశగా తమ విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన విలవలను నేర్పుతూ, ఉత్సాహభరితమైన వాతావరణంలో సాంకేతికతో కూడిన విద్యాను అందిస్తున్నామని అన్నారు. ప్రతి ఏడాది పరీక్షాఫలితాల్లో తమ విద్యార్థులు చూపుతున్న అత్యుత్తమ ప్రతిభే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని, వివరాలకు 78931 71278, 90008 67321 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు....

- పోటీతత్వానికి తగ్గట్టు విద్యావిధానం
- స్కిల్డ్ బేసెడ్ అసీస్‌మెంట్ ఫ్యాటర్న్
- టీచ్చింగ్, లెర్నింగ్, అసిస్‌మెంట్ యాజ్ పీర్ ఎన్ఈపి 2020
- ఎన్‌సిఈఆర్‌టి, ఎన్‌సిఎఫ్ కరికూలమ్
- ఇన్ హౌస్ అకడమిక్ మెటిరియల్స్
- నేషనల్ స్పోర్ట్స్, అకడమిక్ ఈవెంట్స్
- ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ ల్యాబ్, థింకింగ్ ఎగ్జామ్
- స్టూడెంట్ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రామ్
- బుక్ బేసిడ్ టాబ్లెట్
- రోబోటిక్ ల్యాబ్. ఇంట్రాక్టీవ్ క్లాస్‌రూమ్స్
- ఎహెచ్‌పిఎస్ మెగా కాంపీటేషన్స్, ఒలంపియడ్స్

గృహమే స్వర్గసీమ.. కెకెఆర్ అందుకు చిరునామా

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: గృహమే స్వర్గసీమ అన్నాడో మహాకవి. దానికి చిరునామాగా నిలుస్తోంది కెకెఆర్ ప్రాపర్టీస్ ప్రయివేట్ లిమిటెడ్. మధ్యతరగతి ప్రజలు సొంతింటి కలను నెరవేర్చేందుకు అన్నిరకాల సదుపాయాలతో, సరసమైన ధరలతో సొంతింటిని సాకారం చేసుకునేందుకు కెకెఆర్ ప్రాపర్టీస్ నిత్యం కృషి చేస్తుందని ఆ సంస్థ అధినేత ఎ.కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తిరుపతి- కరకంబాడీ రోడ్డులోని బొమ్మల క్వార్టర్స సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అల్నాక్రిట విలాస్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ప్రజల ప్రతి ఆసక్తి, ప్రాధాన్యతను అందించడం, విశ్రాంతి కార్యకలాపాల హద్దులేని రాజ్యాన్ని ప్రదర్శించడం అవసరమన్నారు. మా విల్లాస్‌లో ఈసౌకర్యాలు మెండుగా ఉంటాయన్నారు. క్రీడాసౌకర్యాలతో చురుకైన జీవనశైలిని ఆలింగనం చేసుకోండి, ఆరుబయట వినోదం కోసం విశాలమైన పచ్చిక బయళ్ళు, చైతన్యం నింపే స్త్రోల్స్‌ను ఆహ్వానించే సుందరమైన వాకింగ్ ట్రాక్‌లు. ఇండోర్ ఎంటర్‌టైన్‌మెంట్ కోసం, టేబుల్ టెన్నిస్ నుండి బిలియర్డ్స్ వరకు వివిధ రకాల ఆటలలో మునిగి తేలడం, విశ్రాంతి ఆనందానికి అంతులేని అవకాశాలను అందించేలా కృషి చేస్తున్నామన్నారు.

విశ్వాసం, అచంచలమైన నిబద్ధత. ఒక దశాబ్దం లోతైన డొమైన్ నైపుణ్యం, మీ జీవితానికి బలమైన పునాదిని నిర్మించడం తిరుపతి రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో విజనరీ అప్రోచ్ వారి నైపుణ్యం, ఉత్సాహం రెండింటినీ ప్రతిబింబించేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ప్రాపర్టీస్ నమ్మకం, కస్టమర్ సంతప్తి ఆధారంగా ఆశించదగిన ఖ్యాతిని పొందాయి. నమ్మశక్యం కాని నివాసస్థలాల నుండి కమర్షియల్ కాంప్లెక్స్‌ల వరకు, అసాధారణమైన నాణ్యతను అందించడానికి మా అంకితభావం అనేక మంది వినియోగదారుల విశ్వాసాన్ని పొందింది. ఇదే వినియోగదారుల సంఖ్యను పెంచుతోంది. హోలిసిటీ, రిలాక్స్, సంతోషించు, విశ్రాంతి పొందండి, ప్రశాంతత, విశ్రాంతి సారాంశాన్ని వినియోగదారులు అనుభవించాలని సూచించారు. అద్భుతమైన ల్యాండ్‌స్కేపింగ్‌తో సజావుగా మిళితమై ఉన్న నిష్కళంకమైన ఆర్కిటెక్చర్ అద్భుతమైన ఫ్రంట్ వ్యూతో మంత్రముగ్ధులయ్యేలా సిద్ధం చేసుకోండి. గ్రాండ్ ఎంట్రన్స్ నుంచి కళ్లకు విజువల్ ఫీస్ట్‌ను రూపొందించడం ద్వారా నిశితంగా రూపొందించబడిన ముఖభాగం వరకు, ప్రతి వివరాలు ఆనందాన్ని కలిగించడానికి, స్ఫూర్తినిచ్చేలా రూపొందించబడ్డాయని తెలిపారు. సొంతింటి అభిరుచి గల ప్రతిఒకరి అంచనాలకు తగ్గట్టుగా విలాస్‌లు నిర్మిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 80198 58577, 73311 77877 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.





ఎ.కిరణ్ కుమార్‌రెడ్డి
కెకెఆర్ సంస్థ అధినేత

న్యూ విలాస్ ప్రత్యేకతలు...

- 24/7 సెక్యూరిటీ.
- గేటెడ్ కమ్యూనిటీ.
- 67 యూనిట్స్.
- 5 ఎకరాస్ 16 సెంట్స్.
- లగ్జరీ క్లబ్ హౌస్
- అవుట్ డోర్ అమెనిటీస్
- ఇండోర్ డోర్ అమెనిటీస్
- లగ్జరీ స్విమ్మింగ్ పూల్
- ప్రీమియం స్పెసిఫికేషన్

ప్రాజెక్ట్ లక్షణాలు

- 100% వాస్తు
- సురక్షిత గేటెడ్ కమ్యూనిటీ
- భూగర్భ విద్యుత్తు
- పవర్ బ్యాకప్ ప్రొవిజన్
- ఎలక్ట్రిసిటీ పోల్స్ డిజైనర్
- సిసి కెమెరా సర్వైలెన్స్ సిస్టమ్
- అధునాతన భద్రతా వ్యవస్థ
- ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ పాయింట్లు
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సోలార్ సెక్యూరిటీ సిస్టమ్
- రెయిన్వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్
- చెట్లతో కప్పబడిన అవెన్యూ ప్లాంటేషన్
- శుద్ధి చేసిన నీటి సరఫరా
- ప్రెజర్ పంపులు
- 24 గంటలు అంతరాయం లేని నీటి సరఫరా

చదువులో స్ఫూర్తిదాయకం

'స్టాన్‌ఫోర్డ్ ఇంగ్లీష్ స్కూల్'

కేరళీయులు నిర్వహించే పూర్తి ఆంగ్ల పాఠశాల


ప్రజాశక్తి- తిరుపతి సిటీ: కేరళీయులు నిర్వహించే పూర్తి ఆంగ్ల పాఠశాల మీకు కల వస్తే... మా దగ్గర ఒక ప్లాన్ ఉంది! మీ బిడ్డకు ఉజ్వల భవిష్యత్తును అందించండి అనే నినాదంతో ముందుకెళ్లుతూ.. చదువుల్లో తమ అనుభవాలను రంగలించి, విద్యార్థులకు బోధిస్తూ అత్యుత్తమ ఫలితాలతో స్టాన్‌ఫోర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సంచలనం సృష్టిస్తోందని ఆ స్కూల్ చైర్మన్ అల్ఫోన్సా ఫిలిప్ తెలిపారు. స్థానిక ఆర్‌సి రోడ్డులోని రైల్వేగేట్ సమీపంలో రాయల్‌నగర్ వద్దనున్న ఆ స్కూల్ ప్రాంగాణంలో ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ సేవా దృక్పథం కల్గిన అనుభవజ్ఞులైన కేరళీయులు నిర్వహించే పూర్తి ఆంగ్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, నాణ్యతతో కూడిన బోధన విధానం అనుచరిస్తున్నామని అన్నారు. పాఠ్యాంశాలకు సంబంధించిన సమగ్రమైన స్టడీమెటీరియల్, దానికి అనుబంధంగా వర్క్‌షీట్స్ అందిస్తున్నామని తెలిపారు. విద్యపరంగా వెనుకంజులో ఉన్న విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ చూపిస్తూ, విద్యతో పాటు లలిత కళలలో అభిరుచిని పెంపొందించడానికి మ్యూజిక్, డ్యాన్స్ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థికి అదనపు సమాచారం అందించడం కోసం చక్కటి లైబ్రరీ సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. మానసిక వికాసానికి, ప్రశాంతతకు యోగా తరగతులు నిర్వహించడం, విద్యార్థుల పురోగతిని తల్లిదండ్రులకు తెలియజేయడానికి తరుచుగా తల్లిదండ్రులు, టీచర్లతో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థి విద్యా సమాచారం తెలియజేసేందుకు తల్లిదండ్రులకు మొబైల్ యాప్ సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో, విశాలమైన ప్రాంతంలోతో స్టాన్‌ఫోర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నెలకొల్పామన్నారు. నిలిచారన్నారు. ప్రస్తుతం ఒకటి నుంచి 7వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని, విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9502773400, 9390140526 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.



ప్రత్యేకతలు

- పూర్తిస్థాయి అనుభవజ్ఞులైన కేరళ టీచర్లచే విద్యాబోధన
- ప్రతి విద్యార్థి కచ్చితంగా స్కూల్ ఆవరణంలో ఇంగ్లీష్ మాట్లాడడం అలవర్చుడం
- ప్రణాళికబద్ధమైన విద్యాబోధన
- అందమైన చేతిరాతకై ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి, ఒత్తిడిలేని విద్య
- ప్రతి తరగతి గదిలో సీసీటీవీ పర్యవేక్షణలో జరుగును
- స్మార్ట్‌బోర్డు ద్వారా విద్యాబోధన
- మ్యాథ్స్, సైన్స్, కంప్యూటర్‌కు సంబంధించిన ల్యాబ్ సౌకర్యం
- ప్రతి తరగతికి కేవలం 30మంది విద్యార్థులు
- కోలీగ్రాఫీ, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ
- ఆన్‌లైన్ ఎగ్జామ్స్ నిర్వహించడం.
- విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్‌లో ప్రత్యేక శిక్షణ
- అటెండెన్స్, హోమ్‌వర్క్, మంత్‌లాగ్, ఎగ్జామ్ షెడ్యూల్, ప్రోగ్రస్
- అన్ని తరగతులు డిజిటలైజడ్
- ఎడ్యుకేషన్, డిసిప్లేన్, వ్యాల్యూవ్స్, స్పోర్ట్, ఫైన్ ఆర్ట్స్
- స్కూల్ బస్సు సౌకర్యం కలదు





రాష్ట్రాభివృద్ధికి జగన్ కృషి

శ్రీనివాస యాదవ్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: రాష్ట్ర విభజన తర్వాత ఆర్థిక ఇబ్బందులతో పాటు రాష్ట్రంలో అనేక ఇబ్బందులు ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వెంకటాపురం పంచాయతీ వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు శ్రీనివాస యాదవ్ తెలిపారు. 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న సామాన్యుల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కుల, మత, ప్రాతాలకు అతీతంగా ప్రతి ఒకరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ఇంటికి దీపం ఇల్లాలే అన్న నానుడిని దృష్టిలో ఉంచుకుని మహిళల సాధికారితలో భాగంగా అనేక పథకాలను నేరుగా మహిళలకు చేరేవిధంగా చర్యలు తీసుకున్నారన్నారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి ఒకరికి ముంగిటకు ప్రభుత్వ పథకాలను, సేవలను తీసుకెళ్లుతున్నారని పేర్కొన్నారు. ఆయన ముందు ఆలోచనలో భాగంగానే విద్యా, వైద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ రంగానికి చెందిన వైద్యశాలలను, విద్యాసంస్థలను అభివృద్ధి చేసేందుకు పూనుకుని విజయం సాధించారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, అనేక మందులను, చికిత్సలను సామాన్యులు, పేదలు, నిరుపేదలకు అదుబాటులోకి తీసుకొచ్చారని, ఈనేపథ్యంలో కరోనా వంటి ప్రమాదకర వైరస్ మహ్మారిని కూడా రాష్ట్రం ధైర్యంగా ఎదుర్కొగలిగిందని తెలిపారు. నియోజకవర్గాల అభివృద్ధికి, ప్రజలకు సంక్షేమాన్ని అందించడంలో ఆహోర్నిశలు కృషి చేస్తున్న శ్రీకాళహస్తి ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి, తిరుపతి ఎంఎల్‌ఏలు భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎంఎల్‌ఏ డాక్టరు చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



శ్రీనివాస యాదవ్
వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు

విష్ణుశ్రీలో అధునాతన వైద్యం

ప్రజాశక్తి– తిరుపతి సిటీ: పేద రోగులకు పెన్నిధిగా, ఆత్మస్థైర్యంతో అతి తక్కువ ఫీజుతో అత్యాధునిక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని విష్ణుశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కె. వెంకటముని తెలిపారు. స్థానిక లీలామహల్– కరకంబాడి రోడ్డులోని మద్దిమాన్ల వద్దనున్న శ్రీరామనగర్లోని ఆ ఆసుపత్రి వద్ద ఆయన ప్రజాశక్తి'తో మాట్లాడుతూ విష్ణుశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్యాత్మిక నగరంలో అత్యుత్తమ వైద్య ప్రమాణాలు కలిగి, అతి తక్కువ కాలంలో ప్రజా మన్ననలతో పేరు గడించిందన్నారు. విష్ణుశ్రీ హాస్పిటల్లో ముందు జాగ్రత్తతో గుండెపోటు నివారణకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నామన్నారు. గుండెపోటుని ముందస్తు జాగ్రత్తలతో నివారించవచ్చని డాక్టర్ వెంకట ముని పేర్కొన్నారు.





ప్రత్యేకతలు...
- జనరల్ మెడిసన్ వైద్యసేవలు
- ఎమర్జెన్సీ మెడిసిన్
- క్రిటికల్ కేర్
- గైనకాలజీ
- ఆర్థోపెడిక్
- డెంటల్, ఫిడియాట్రిక్
- ఇఎన్‌టి
- ల్యాపరోస్కోపి సర్జరీ
- యూరాలజీ
- న్యూరాలజీ
- క్లినికల్ కార్డియాలజీ
- జనరల్ సర్జరీ
- న్యూరో సర్జరీ
- ప్లాస్టర్ సర్జరీ
- ఫల్మనాలజీ
- ల్యాపరోస్కోపిక్ సర్జరీ
- గ్యాస్ట్రో ఎంట్రాలజీ
- ఫిజియోథెరపీ
- అనస్థీషియాలజీ

ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు
1. సాధ్యమైనంత వరకు ఉప్పు తగ్గించాలి.
2. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి పండ్లు, కూరగాయలు, కొవ్వు తక్కువగా ఉన్న పాల పదార్థాలు, పప్పుగింజలు, చేపలు బాగా తీసుకోవాలి.
3. పండ్లు పీచు ఉన్నవి ఎక్కువగా తీసుకోవాలి.

మా ప్రత్యేకతలు
1. బయోథీసియో మీటర్
(కాళ్ళలో స్పర్శను కనుగొనడానికి)
2. పెరిఫెరల్ వాస్కులర్ డాప్లర్
(కాళ్ళలో రక్త ప్రసరణను కనుగొనడానికి)
3. నైకో కార్డ్ రీడర్
4. ఆటో అనలైజర్
(అన్ని రకాల రక్త పరీక్షలకై కంప్యూటరైజడ్ ల్యాబ్
5. 12 లీడ్ 6 ఛానల్డ్ ఇసిజి, బెడ్డు సౌకర్యం కలదు.
6. డయాబెటిక్ ఫుట్‌కేర్ (కాలికి అయిన పుండ్లు, గాయాలు, తిమ్మర్లు, మంటలు, మేనేజ్‌మెంట్)
7. ఒబిసిటి అధిక బరువు, లైంగిక సమస్యలకు శస్త్ర చికిత్సలు చేయబడును

గుండెజబ్బులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలను వివరించారు. గుండె మన శరీరంలోనే కణాలు అన్నింటికీ రక్తాన్ని పంపింగ్ చేస్తుందన్నారు. అన్నింటికి రక్తం ద్వారా ఆక్సిజన్ ఇతర పోషకాలు సరఫరా అవుతున్నాయన్నారు. గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్ని గుండెపోటు (హార్ట్ ఎటాక్) అంటారని వివరించారు. గుండెకు సంబంధించి సంపూర్ణ వివరాలకు పరీక్షలు చేయించిన తర్వాత, డాక్టర్ సలహా మేరకు నడుచుకుంటే ఏ సమస్యా ఉండదన్నారు.

గుండెపోటు లక్షణాలు....

ఛాతి మధ్యలో అసౌకర్యంగా కూడిన ఒత్తిడి బరువు ఉన్నట్లుగాని, మెలి పెట్టినట్లుగాని నొప్పి ఉండవచ్చు, ఇలా కొన్ని నిమిషాల పాటే ఉంటుంది. ఛాతినొప్పి, వీపు నొప్పి, కడుపు పై భాగంలో నొప్పి, లోపలివైపు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. తల తిరగడంతో పాటు చెమటలు పట్టడం లాంటి లక్షణాలు ఉంటే గుండెపోటుకు దారితీస్తుంది. ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి వెంటనే దగ్గరలో ఉన్న హృద్రోగనిపుణులను సంప్రదించి చికిత్స పొందాలి. తప్పకుండా మందులు వాడడం, రక్తంలో కొలెస్ట్రాల్ శాతం తగ్గించుకోవడం, వ్యాయామం చేయడం మొదలైనవి పాటించాలన్నారు.

డయాబెటిక్, బిపి...

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు అధిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. దీని వల్ల డయాబెటిక్(షుగర్), బిపి, థైరాయిడ్ సమస్యలు అధికంగా వస్తున్నాయన్నారు. ఇలాంటి వ్యాధులకు సైతం మా ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో, నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. అన్ని రకాల వైద్యం అత్యాధునిక సౌకర్యాలతో చేస్తున్నామని తెలిపారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టరు మీనాక్షిజైన్ ద్వారా స్త్రీల సమస్యలు, గర్భవతులుకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పల్లెల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు వివరాలకు 9502855357 నెంబరును సంప్రదించాలని కోరారు.



అభివృద్ధి పథంలో టౌన్‌బ్యాంక్

'ప్రజాశక్తి'తో ఛైర్మన్ కేతం జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి–తిరుపతి టౌన్

'మా పాలకవర్గం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తిరుపతి కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. మొండి బకాయిల వసూళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నాం.. వందేళ్ల చరిత్ర కలిగిన కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ దాదాపు 200 కోట్ల డిపాజిట్లు కలిగి ఉంది. ఛైర్మన్ కేతం జయచంద్రారెడ్డి అన్నారు. 'ప్రజాశక్తి' వార్షికోత్సవం పురస్కరించుకుని బ్యాంక్ అభివృద్ధిని వివరించారు.

రేణిగుంట, తిరుపతి, తిరుపతి రూరల్, చంద్రగిరి, శ్రీకాళహస్తి, తిరుమలలో ఎక్కువమంది ఖాతాదారులు ఉన్నారు. గత ఏడాది జులై 26వ తేదీ మా పాలకవర్గం బాధ్యతలు తీసుకుంది. గ్రాస్ ఎన్‌పిఎ 23.69 శాతం ఉంది. దీన్ని మా పాలకవర్గం 12.23 శాతానికి తీసుకొచ్చాం. ఓవర్ డ్యూ 50 కోట్లు ఉంటే దాన్ని 30 కోట్లు వసూలు చేశాం. మొండి బకాయిలు దాదాపు ఏడు కోట్లు వసూలయ్యాయి.

మా పాలకవర్గం ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్ర వాహనాలు కొనుగోలు చేసేందుకు తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తోంది. గృహ, బంగారు రుణాలు ఇస్తున్నాం. ఆర్‌బిఐ ఆదేశాల మేరకే మా పాలన సాగుతోంది. బ్యాంకు ఖాతాదారులకు డివిడెండ్లు ఇవ్వడానికి మా పాలకవర్గం కృషి చేస్తోంది. తిరుపతి ఎంఎల్ఎ, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, యువనేత, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి సహకారంతో తిరుపతి కోఆపరేటివ్ బ్యాంకును అభివృద్ధి చేయడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నాం. బ్యాంకు ఆవరణలో ఉన్న ఎటిఎంను ప్రజలకు మరింత చేరువ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. గృహ రుణాలు పెంచడానికి మా పాలకవర్గం ఆర్‌బిఐ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటోంది.

డ్వాక్రా సంఘాలకు రుణాలు

తిరుపతి ఎంఎల్ఏ ,టిటిడిఛ్తైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి సూచన మేరకు టౌన్‌బ్యాంకు పరిధిలో ఉండే డ్వాక్రా సంఘాలకు తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వాలని మాపాలక వర్గం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్ర సహకార శాఖ మంత్రితోపాటు సహకారశాఖ ఉన్నతధికార్లు కూడా విజయవాడలో కలవడం జరిగిందన్నారు. మహిళా సంఘాలకు టౌన్‌బ్యాంకులో రుణాలు ఇవ్వడం వల్ల ఇటు బ్యాంకు అటు డ్వాక్రాసంఘాలూ బలోపేతం అవుతాయి. డ్వాక్రసంఘాలు వివిధ బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే.

పరిశీలనలో లడ్డుకౌంటర్..

తిరుపతి కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు లడ్డుకౌంటర్ ఏర్పాటు చేయాలని ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ ఉంది. దాన్ని అమలు చేసేందుకు మా పాలక వర్గం కృషి చేస్తోంది. టిటిడి ఛ్తైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి లడ్డు కౌంటర్ ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తాం. లడ్డుకౌంటర్ వల్ల తిరుపతికి వచ్చే యాత్రికులకు ఉపయోగపడుతుంది.

కొత్త భవనం అవసరం..

తిరపతి కోఆపరేటివ్ బ్యాంకు వందసంవత్సరాలు దాటడం వల్ల కొత్త భవనం అవసరం. అందుకు సంబందింత ఇంజనీరింగ్ అధికార్లు పాత భవనాన్ని పరిశీలించి దాని పై నివేదిక వచ్చిన తరువాత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొత్త భవన నిర్మాణం చేపడతాం. తిరుపతి నగరం పెరుగుతున్న జనాభా దృష్ట్యా నూతన టౌన్‌బ్యాంకు ఖాతాదారులకు అవసరం.






'సన్‌ప్రైమ్'లో నాణ్యమైన వైద్యం



ప్రజాశక్తి– తిరుపతి సిటీ: అత్యాధునిక వైద్యపరికరాలు. సరికొత్త సాంకేతిక నైపుణ్యాన్ని అందపుచ్చుకున్న అనుభవజ్ఞులైన పలు విభాగాల నిపుణులతో నాణ్యమైన వైద్యాన్ని 'సన్‌ప్రైమ్' మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో రోగులకు అందిస్తున్నామని ఆ ఆసుపత్రి అధినేతలు డాక్టర్ గజ్జల మహేష్‌రెడ్డి, డాక్టరు టిజి.పూర్ణగణేష్, డాక్టరు కె.అనిత తెలిపారు. స్థానిక ఎయిర్ బైపాస్‌రోడ్డులోని డీమార్టుకు సమీపంలో అపూర్వ సూపర్ స్టోర్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సన్‌ప్రైమ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వద్ద వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మారిన ఆరోగ్య అలవాట్లు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఇంటిలోనూ ఆరోగ్య సమస్యలు తప్పడం లేదు. చిన్నాచితక వ్యాధులకు అక్కడక్కడ వైద్యంతో సరిపెట్టుకుంటున్న రోగులు, దీర్ఘకాలిక, పెద్దపెద్ద సమస్యలకు చికిత్స తీసుకునేందుకు కార్పొరేట్ వైద్యం కోసం గ్రేటర్ నగరాల బాట పడుతున్నారు. తిరుపతి నుంచి బెంగుళూరు, చెన్నయ్, హైదరాబాదు వంటి నగరాలకు వెళుతున్నారు. ఇలాంటి వాటిని దృష్టిలో ఉంచుకుని కార్పొరేట్ వైద్యాన్ని, అన్ని రకాల వైద్యాన్ని ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో అనేక విభాగాల వైద్యబృందంతో కలిపి సన్‌ప్రైమ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను అత్యంత విశాలమైన ప్రాంతంలో, సరికొత్త వైద్యపరికరాలతో, మంచి మౌలిక వసతులతో ఏర్పాటు చేశామన్నారు. ఐదు అంతస్తుల భవనంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. తిరుపతి నగరంలో ఇప్పటివరకు తిరుపతి నగరం నడిబొడ్డున, దక్షణం వైపున ఎక్కువగా ఆసుపత్రులు ఉన్నాయని, మొట్టమొదటిసారిగా ఉత్తరం వైపు ఎయిర్‌బైపాస్‌రోడ్డు మార్గంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని వెల్లడించారు. రోగులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 0877 2226177, 9533544544 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు...

- గుండె జబ్బుల చికిత్స
- యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టి
- బైపాస్‌సర్జరీ, స్టంట్‌లు అమర్చుట
- స్ట్రోక్‌యూనిట్
- ల్యాపరోస్కోపిక్ సర్జరీలు
- బర్న్స్ కేర్ అండ్ పెయిన్ మెడిసిన్
- పురుగుల మందు, సూపర్ వాజ్‌మాల్, పాయిజనింగ్
- డయాబెటిక్ ఫుట్‌కేర్
- లైపోసక్షన్ సర్జరీస్
- ఆంకాలజి అండ్ కేన్సర్ చికిత్స
- పక్షవాత మెదడుకు సంబంధించిన వ్యాధులు
- ఇన్ఫెర్టిలిటి, హైరిస్క్ ప్రెగ్నెన్సి
- సాధారణ కాన్పులు, గర్భాశయ వ్యాధుల చికిత్స
- గర్భసంచి, సిజేరియన్ ఆపరేషన్లు
- నొప్పిలేని కాన్పులు మా ప్రత్యేకత
- సంతానం లేని వారికి చికిత్స
- ఊపిరితిత్తుల నెమ్ము, తీవ్రమైన ఉబ్బసం
- క్యాన్సర్ స్క్రీనింగ్ అండ్ ఇఎన్‌టి
- మూత్రపిండ సమస్యలు
- కిడ్నీలో రాళ్లు
- ప్రాణాంతక జ్వరాలు
- మాస్టర్ హెల్త్ చెకప్
- ఎముకల, కీళ్ల మార్పిడి చికిత్స
- ఆర్థోస్కోపి సర్జరీ అండ్ స్పోర్ట్స్ మెడిసిన్
- మెదడు, వెన్నుముక నరాల శస్త్రచికిత్స
- ఐసియు అండ్ వెంటిలేటర్
- 2డి ఎకో అండ్ టిఎంటి
- 24 గంటలు క్యాథ్‌ల్యాబ్, ఆల్ ఎమర్జెన్సీ కేర్
- లేబర్ రూమ్ అండ్ అల్ట్రాసౌండ్
- లామినార్ ఓటి
- డయాలసిస్ అండ్ క్యాజువాలిటి
- 24 గంటలు ఫార్మసీ, ల్యాబ్ సౌకర్యం
- ఫిజియోథెరపీ అండ్ డిజిటల్ ఎక్సరే



వేడుకగా 'రక్షాబంధన్'

అన్నచెల్లెళ్ల రక్షాబంధన్ పండుగ జిల్లాలో వేడుకగా జరిగింది. అక్క తమ్ముళ్లు రాఖీలు కట్టుకుని సంతోషంగా మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఒక్క తిరుపతిలోనే 'కోట్ల'ల్లో వ్యాపారం నడిచిందంటే అతిశయోక్తి కాదు. తిరుపతి కలెక్టరేట్‌లో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి చిన్నారులతో రాఖీ కట్టించుకుని బాగా చదువుకోవాలని వారిని ఆశీర్వదించారు.


కలెక్టర్‌కు రాఖీ కడుతున్న చిన్నారులు

అధిక ధరలను, ఛార్జీలను తగ్గించాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

అధిక ధరలు అరికట్టాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కొర్లగుంట జంక్షన్‌లో సిపిఎం సమరభేరి జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ పెరిగిన ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధరలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన మోడీ హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. సెప్టెంబర్ నాలుగో తేదీ వరకూ జిల్లావ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై కరపత్రాలను పంపిణీ, సంతకాల సేకరణ, వార్డు సచివాలయాల వద్ద నిరసనలు, మండల కార్యాలయాల వద్ద ధర్నాలు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.సుబ్రమణ్యం, ఎస్ జయచంద్ర, కె వేణుగోపాల్, ఎం నరేంద్ర, ఎండి శ్రీనివాసులు, టీ చిరంజీవి, ఏం జయంతి, టి రాధా, బి గజేంద్ర, పి ముని రామయ్య, డి పార్థసారథి రెడ్డి పాల్గొన్నారు.



సిపిఎం 'సమరభేరి' ధర్నాలో వక్తలు

శ్రీకాళహస్తిలో... సిపిఎం పట్టణ కార్యదర్శి గంధం మణి ఆధ్వర్యంలో కరపత్రాలను పంచిపెట్టారు. పెనగడం గురవయ్య, కుమార్, అన్వర్‌బాషా, వెలివేంద్రం పాల్గొన్నారు.

నిష్పక్షపాత పారదర్శక ఓటర్ల జాబితానే లక్ష్యం : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ – 2024 ఇంటింటి సర్వే కార్యక్రమం పూర్తిచేసామని, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ కొనసాగుతోందని సెప్టెంబర్ 29 నాటికి పూర్తి అవుతుందని కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లో ఎస్.ఎస్.ఆర్ –2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏడవ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక ఓటర్ల జాబితా తయారు లక్ష్యంగా అందరూ సహకరించాలని, క్లైమ్స్ మొత్తం 1,78,988 అందాయని, తొలగింపుల విషయంలో నోటీసులు ఇచ్చి నిర్ధారణ అనంతరం రికార్డు ఫైల్ చేసి అనంతరం ఇఆర్ఓ తొలగింపులు చేపట్టనున్నారని అన్నారు. ప్రతి బి.ఎల్.ఓ. రిజిస్టర్ నిర్వహించాలని పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, సహకరించాలని సూచించారు. క్లైమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పై పూర్తి బాధ్యత ఏఈఆర్వో లదే అని గుర్తెరిగి జాగ్రత్తగా పరిశీలించి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ మేరకు ఎస్ ఎస్ ఆర్ – 2024 షెడ్యుల్ పూర్తి అయ్యేవరకు సమావేశాల నిర్వహణ ఉంటుందని , పారదర్శక ఓటర్ల జాబితా తయారే లక్ష్యం అన్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్

ఓటర్ల జాబితాలో జరిగిన



తొలగింపులను బుధవారం సాయంత్రం తిరుపతి నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఎన్నికల అధికారులతో కలసి పరిశీలించారు. బుధవారం సాయంత్రం తిరుపతి నియోజక వర్గంలోని జీవకొన లోని గహాలను కమిషనర్ స్వయంగా వెళ్లి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పోలింగ్ బూత్ లలో డబుల్ ఎంట్రీ అయిన, చనిపోయిన, మరొక ప్రాంతానికి తరలిపోయిన, వలస పోయిన తదితర కారణాల వలన తొలగించబడిన ఓటర్ల ను పరిశీలించారు. అలాగే ప్రతి ఇంటి వద్ద పెయింట్ తో వేసిన ఎన్నికల, నగరపాలక సంస్థ డోర్ నంబర్లను పరిశీలించారు. ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వహించాలని, ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట తహశీల్దార్ వెంకటరమణ, ఈ డి టి జీవన్ కుమార్, బి.ఎల్.ఓ.లు, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ డిఇకి ఉద్యోగోన్నతి

తిరుపతి టౌన్ : మున్సిపల్ కార్పొరేషన్‌లో డిఇలుగా పనిచేస్తున్న దేవికరెడ్డి, గోమతిలకు మున్సిపల్ ఇంజినీర్లుగా ఉద్యోగోన్నతి లభించింది. బుధవారం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని, కమిషనర్ హరితను మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛాలు అందించారు.

ఎస్విఎస్ మూర్తికి ఫెలోఆఫ్ ఐఎస్ఏబి అవార్డు

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ బయో కెమిస్ట్రీ విభాగపు సీనియర్ ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్విఎస్ మూర్తికి ఇండియన్ సొసైటీ ఆఫ్ అగ్రికల్చర్ బయో కెమిస్ట్రీ వారిచే ఫెలో అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును నవంబర్ 23 నుంచి 25 వరకు జరిగే అంతర్జాతీయ సదస్సులో అందుకోనున్నారు. ఇప్పటికే పలు జాతీయ అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు.

క్రీడా యోగ పుస్తకం ఆవిష్కరణ

క్యాంపస్ : తిరుపతిలో అన్నారావు సర్కిల్ వద్ద గల ఆర్కే అబాకస్ విద్యా సంస్థ అధినేత రామకష్ణారెడ్డి ఆధ్వర్యంలో "క్రీడా యోగ పుస్తకం" ఆవిష్కరించారు. సైకాలజిస్ట్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ, ప్రముఖులు మారుతి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు టీవీలకు, మొబైల్‌కు బానిసలుగా మారారని, దీన్ని అధిగమించాలంటే గ్రామీణ క్రీడల్లో పిల్లలను ఆకర్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్, హరి నాయక్, హరిబాబు, నవీన్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి రాఖీ కట్టిన టిడిపి చెల్లెమ్మలు

ప్రజాశక్తి -గూడూరు

జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన భవిష్యత్ కి గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి కార్యక్రమంను మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు నిర్వహిస్తున్నారు. రక్షాబంధన్ సందర్భంగా గమళ్లపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి రాఖీ కట్టారు. మట్టం శ్రావణిరెడ్డి, గుండాల భారతి, శ్రీదేవి, సుధ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు విమానాశ్రయ అధికారుల కృతజ్ఞతలు

తిరుపతి టౌన్: రేణిగుంట విమానాశ్రయానికి సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 3.40 ఎకరాల భూమిని జిల్లా యంత్రాంగం ఎయిర్‌పోర్టు అథారిటీకి అప్పగించిన విషయం విదితమే. తిరుపతి ఇంటర్నేషనల్ విమానాశ్రయ విస్తరణకు అప్పగించిన నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయ అధికారులు ఎయిర్పోర్ట్ డైరెక్టర్ బసవరాజు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ రాజశేఖర్, డిజిఎం ఏర్పోర్ట్ వెంకటరమణ సంయుక్తంగా బుధవారం కలెక్టర్ కె వెంకట రమణా రెడ్డి, జెసి డీకే బాలాజీని కలిసి వారి సేవలను, కషిని అభినందిస్తూ పుష్ప గుచ్చాలు అందచేసి కతజ్ఞతలు తెలిపారు.



ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం : హెల్త్‌ఆఫీసర్

తిరుపతి టౌన్: నగరంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై ఉక్కు పాదం మోపాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ తెలిపారు. తిరుపతి నగరంలో బుధవారం ప్లాస్టిక్ విక్రయాలపై కార్పొరేషన్ ప్రజా ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన మేరకు 120 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయం, వినియోగించడం చట్ట విరుద్ధమన్నారు. అలాంటి దుకాణాలను సీజ్ చేస్తామని, మరొకసారి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పలువురు దుకాణదారులకు జరిమానా విధించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ పురుషోత్తం పాల్గొన్నారు.

ఎస్వీయూలో 110 జీవో అమలుకు ఆమోదం

ప్రజాశక్తి - క్యాంపస్ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సంబంధించిన పాలకమండలి సమావేశం బుధవారం ఉపకులపతి ఛాంబర్‌లో ఆన్లైన్‌లో జరిగింది. విశ్వవిద్యాలయం ఉప కులపతి కార్యాలయంలో మధ్యాహ్నం 12 నుంచి ఒంటిగంట వరకు రెండు అంశాలపై ప్రధానంగా చర్చ జరిగిందని రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్ల జీతాల పెంపుదలకు సంబంధించిన జీవో 110 పై చర్చ జరిగింది. యస్వీయూలో ఈ జీవో ను అమలు చేసేందుకు పాలకమండలి ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాలయ అధ్యాపకుల వయోపరిమితిని 62 ఏళ్ల నుండి 65 ఏళ్లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి వో 39 ని పాలకమండలి ర్యాటిఫికేషన్ చేసిందని వెల్లడించారు.

నాయి బ్రాహ్మణుల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సిద్ధవటం యానాదయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బుధవారం తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్ నుండి అలిపిరి గరుడ కూడలి వరకు నాయి బ్రాహ్మణ యువ నాయకుడు వంకిపురం పవన్ ఆధ్వర్యంలోయువత పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీని చేపట్టారు. బాలాజీ కాలనీ వద్దనున్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద యానాదయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

1న డయల్ యువర్ ఈవో

తిరుమల : డయల్ యువర్ ఈవో కార్యక్రమం సెప్టెంబరు ఒకటో తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

జె.వెంకట లక్ష్మీకి డాక్టరేట్ ప్రదానం

క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం అప్లైడ్ మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ విభాగం విద్యార్థిని జె. వెంకటలక్ష్మీ కి వర్సిటీ సిఈ కార్యాలయం డాక్టరేట్ ప్రదానం చేశారు. అప్లైడ్ మైక్రోబయాలజీ ఆచార్యులు డాక్టర్ సిహెచ్. ఎమ్. కుమారిచిట్టూరి, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి బయోకెమిస్ట్రీ విభాగం ఆచార్యులు డాక్టర్ సి. అప్పారావు మార్గదర్శకత్వములో "ఎవాల్యువేషన్ ఆఫ్ యాంటీ డయాబెటిక్ యాక్టివిటీ ఆఫ్ కామదేను ఆర్క్ ఇన్ కాంబినేషన్ విత్ హెర్బల్ ఎక్స్ట్రాక్స్" అను అంశం పై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు.

జేకేసి గెస్ట్ మెంటర్లకు ఉద్యోగ భద్రత కల్పించండి

పుత్తూరు టౌన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న జవహర్ నాలెడ్జ్ సెంటర్ గెస్ట్ మెంటర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, వారికి మినిమన్ టైం స్కేల్ ప్రాతిపదికన జీతాలు ఇవ్వాలని కొలిజియేట్ కమీషనర్ పోలా భాస్కర్ కు గెస్ట్ మెంటర్ల అసోసియేషన్ వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుత్తూరు లో గెస్ట్ మెంటర్ల అసోసియేషన్ వారు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానాన్ని అందించడంతో పాటు, ఉద్యోగ అన్వేషణకు కావాల్సిన స్కిల్స్ ను నేర్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అకడిమిక్ అధికారి అనిల్ కుమార్ కు, కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ పి.బాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ మెంటర్లు చిత్తూరు నోడల్ కళాశాల మెంటర్లు రేఖ, సూర్య ప్రకాష్, కార్వేటినగరం కళాశాల మెంటర్ లోకేశ్వర్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.





శ్రీవారి బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - తిరుమల

సెప్టెంబర్ 18– 26 తేదీల్లో జంగనున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆలయం ఎదుట బుధవారం మధ్యాహ్నం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ ఏడాది అధికమాసం కావడంతో స్వామివారికి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 14 నుంచి 22వ తేదీ వరకూ నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. సెప్టెంబర్ 18న తొలిరోజు సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో సిఫార్సు లేఖలపై దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ వెల్లడించారు. వసతులు, భద్రతపై అన్ని రకాల చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా..
ఆరుగురు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి- తిరుమల

టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా బుధవారం ఆరుగురు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్ ఎక్స్అఫీషియో సభ్యులుగా, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, సిద్దవటం యానాదయ్య, సిద్ధా వీరవెంకట సుధీర్ కుమార్ ధర్మకర్తల మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలో స్వామివారి సన్నిధిలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని జేఈవో అందజేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు లోకనాథం, గోవిందరాజన్, హరీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

భరోసాతో ధైర్యంగా జీవించండి : ఎస్పి

తిరుపతి సిటీ : రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యం, తదితర కారణాలతో జిల్లాలో అకాల మరణం చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది, హోమ్ గార్డ్స్ కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి తన కార్యాలయంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించి, వారి క్షేమ సమాచారాలు, సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందాల్సిన ప్రయోజనాలపై సమీక్ష చేశారు, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ ఇటీవల కాలంలో కొన్ని కారణాలతో అకాల మరణం చెందడం బాధాకరమని, వారి కుటుంబసభ్యులకు పోలీస్ శాఖ అనునిత్యం తోడు, నీడగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకట్రావు, ఏ.ఓ కిషోర్ కుమార్, ఎస్బి డిఎస్పి గిరిధర, హొంగార్డ్ డిఎస్పి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

సైబర్ బాధితులకు సత్వర న్యాయం

తిరుపతి సిటీ : సైబర్ పోలీసులు సైబర్ నేరం ద్వారా పోగొట్టుకున్న రూ. 2,47,000 రూపాయల నగదును తిరిగి ఇప్పించి బాధితురాలికి సత్వర న్యాయం చేయించారు. పోలీసుల కథనం మేరకు ... తిరుపతి జిల్లా, చంద్రగిరి పోలీస్ సబ్ డివిజన్, తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని త్రిపుర సుందరి అనే మహిళకు 21వ తేదీ 9958506678 నెంబర్ నుండి కాల్ వచ్చింది. ఆమె ఆధార్ నంబర్ సైతం చెప్పడంతో ఒటిపి సైతం చెప్పి మోసపోయింది. మోసపోయానని గ్రహించిన ఆమె సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ రామచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారు. తిరిగి ఆమె డబ్బును ఇప్పించారు.

ప్రయారిటీ పిటీ కేసులు సత్ఫలితం

తిరుపతి సిటి : డిజిపి కె.వి. రాజేంద్రనాథ్ రెడ్డి అభీష్టం మేరకు తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ప్రయారిటి పీటి కేసుల(కన్వెన్షన్ బేస్డ్ పోలీసింగ్) విధానం అమలు చేయుటకు తిరుపతి జిల్లా పోలీసులు అ ప్ర మ త్త ం గా పాటుపడుతున్నారు. జిల్లాలోని పోలీసు అధికారులు 900 కేసులను ప్రయారిటీ పీటి కేసులుగా భావించి డిఎస్పీ స్థాయి అధికారులకు ఐదు గ్రేవ్ కేసులు, సీఐ స్థాయి అధికారులకు ఆరు నాన్ గ్రేవ్ కేసులు, ఎస్సై స్థాయి అధికారులకు 10 సాధారణ కేసులను జిల్లా ఎస్పీ విభజించి అప్పగించారు. ఆ ప్రయారిటీ కేసులలో మంగళవారం ఒక గ్రేవ్ కేసు నిరూపణ అయ్యి, తీర్పువెలువడింది.

శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఉరందూర్ గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు మారయ్యకు నిందితుడి భార్యతో అక్రమ సంబంధం ఉన్నదనే ఆరోపణతో ఎలాగైనా మారయ్యను చంపాలని భావించి నిందితులు సుబ్రమణ్యం, అంజీరయ్య లు కారులో మారయ్య ముఖం మీద కత్తితో దాడి చేయడంతో రక్తస్రావం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన ఫిర్యాదు మేరకు 2021 సంవత్సరంలో శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి ఆ మేరకు రిమాండ్ కు తరలించారు. సుబ్రమణ్యం, అంజీరయ్యలు దోషులుగా నిరూపణ కావడంతో రెండేళ్ల కఠిన కారాగారశిక్షతో పాటు 4,500 జరిమానా విధిస్తూ న్యాయవాది తీర్పు చెప్పారు.


నిరాశ్రయులైన పోలీసుల కుటుంబాలతో ఎస్పి సమావేశం

ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయండి : కమిషనర్

తిరుపతి టౌన్ : నగరంలో సెప్టెంబర్ మొదటివారంలో ప్రారంభమయ్యే ఆడిటోరియం, వినాయకసాగర్ ప్రారంభోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని కమిషనర్ హరిత అన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం విభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. స్టేజి డెకరేషన్ కార్యక్రమాన్ని చక్కగా చేపట్టాలన్నారు. ఈనెల 18న ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమయ్యే శ్రీనివాస సేతు పూర్తిదశ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, స్మార్ట్‌సిటీ జిఎం చంద్రమౌళి, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిఇలు విజయ్‌కుమార్‌రెడ్డి, దేవిక, మోహన్ పాల్గొన్నారు.



ఆదిత్య ఎల్1 ప్రయోగంపై ఆసక్తి



ప్రజాశక్తి-సూళ్లూరుపేట

సెప్టెంబర్ 2న ప్రయోగించనున్న ఆదిత్య ఎల్1 ప్రయోగంపై దేశంలో ఆసక్తి పెరిగింది. ఇటీవల చంద్రయాన్-3 ప్రయోగం సరికొత్త చరిత్ర సష్టించడంతో సూర్యడిపై పరిశోధనల కోసం ప్రయోగిస్తున్న ఆదిత్య ఎల్ 1 ఎప్పుడెప్పుడా అని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందుకు తగ్గట్లే ఇస్రో ట్విట్టర్ ఎక్స్ లో శ్రీహరికోట పేరు ట్రెండ్ అవుతుంది. సెప్టెంబర్ 2 మధ్యాహ్నం 11.50 గంటలకు జరగునున్న పిఎస్ఎల్వి సి-57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్ 1 ప్రయోగించనున్నారు. ఆ సమయంలో పీఎస్ఎల్వీ సి-57 ప్రయోగ వీక్షణ కోసం అప్పుడే ఆన్లైన్ దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి ప్రయోగ సమయం రోజే ఎల్ 1 పరిధిలోకి ఉపగ్రహం చేరే అవకాశాలు లేవు. ఏకంగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాగ్రా సియు1(ఎల్1) అనే చోట హాలో కక్షలో ఉపగ్రహం చేరి సూర్యుడుపై పరిశోధనలు చేస్తుంది. ఇందుకుగాను నాలుగు నెలలకు పైగా సమయం పడుతుంది. చంద్రయాన్-3 అంచెలంచెలగా దాటుకొని 3 లక్షల 80 వేల కిలోమీటర్లు చేరేందుకు 41 రోజుల సమయం పట్టింది. ఇది ప్రస్తుతం సుమారు నాలుగింతల ప్రయాణం ఎక్కువ చేయాల్సి ఉంది. అయితే భూకక్షలో సౌర కక్షలో తిరిగే అవసరం లేకుండా అంతరిక్ష కక్ష నుంచి నేరుగా లాగ్రా సియు 1 ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్న కారణంగా నాలుగు నెలలు సమయం సరిపోతుందని కొందరు శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ ఆదిత్య ఎల్1లో 7 ఉపకరణాలను సూర్య పరిశోధనల కోసం పంపిస్తున్నారు. వాటిని ఇప్పటికే రాకెట్ శీర్ష భాగంలో ఉన్న ఆదిత్య ఎల్ 1లో అమర్చి ఉన్నారు. అమెరికా, జపాన్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, చైనాల తర్వాత సూర్య పరిశోధనల కోసం ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్న 5వ దేశం మనది. సూర్యగోళం నుంచి ప్రసరించే అత్యంత శక్తివంతమైన కాంతి ప్రభావాన్ని అధ్యాయం చేసేందుకు వీలుగా ఆదిత్య ఎల్1లో అమర్చిన ఏడు పేలోడ్లు పనితీరు ప్రదర్శించాల్సి ఉంది. ఇందులో నాలుగు పేలోడ్లు నేరుగా సూర్యుడిని అధ్యయనం చేస్తే, మిగతా మూడు పేలోడ్లు సమీపంలోని సౌర అణువులు, అయస్కాంత క్షేత్రాల గురించి శోదిస్తాయి. అందుకనే వీటిని రెండు భాగాలుగా ఆదిత్య ఎల్1 ఉపగ్రహంలో అమర్చి ఉన్నారు.

ఇదిలా ఉంటే శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి పిఎస్ఎల్వి సి-57 ప్రయోగం జరగనుంది. ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి లాంచ్ రిహార్సర్స్ అనంతరం గురువారం వర్చువల్ విధానంలో ఎంఆర్ఆర్ సమావేశం జరపనున్నారు. శ్రీహరికోటలో ప్రస్తుతం ఆదిత్య ఎల్ 1 ప్రయోగంపై ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి దష్టి కేంద్రీకరించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సూళ్లూరుపేట : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దీర్ఘకాలికంగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోగా, వేధింపులకు పాల్పడుతోందని మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అత్యవసర సర్వసభ్య సమావేశం ఎ.రామయ్య, సాంబశివయ్య డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ అత్యవసర సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రాఫ్ట్ వెహికల్ నడపాలని మున్సిపల్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, కార్మికులకు విద్యార్హత, లైసెన్స్, అనుభవం లేనందున వారు నడపడానికి సిద్ధంగా లేరన్నారు. కార్మికుల హాజరు సైతం ఇపుడున్న పద్ధతినే కొనసాగిస్తారన్నారు. బి.పద్మనాభయ్య మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు యూనిఫాం, బూట్లు, పనిముట్లు, సోపు తదితర వస్తువులు ఇవ్వకుండా హామీలతో కాలం వెళ్లబోస్తుందన్నారు. ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మికులు జిల్లా అధ్యక్షులు ఎస్.అల్లెయ్య, పి.మనోహర్ పాల్గొన్నారు.



ఉత్తమ బోధన అందించాలి

ఏర్పేడు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రాథమిక స్థాయి పాఠశాలల సముదాయ సమావేశం జరిగింది. రెండో మండల విద్యాశాఖ అధికారి ఎ.దయాకర్ సందర్శించారు. ప్రతి విద్యార్థి భాషా సామర్ధ్యాలను, గణితంలోని మెళకువలను నేర్చుకుని చదవడం, రాయడం తప్పకుండా నేర్చుకుని ఉండాలని, విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు కీలకమైన ఉత్తమ బోధనా పద్ధతులతో విద్యాబోధన అందించాలన్నారు. ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్సి ప్రధానోపాధ్యాయులు సునీత, బండారుపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నిర్మల్ కుమార్, విషయ నిపుణులు ఆదినారాయణ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆధార్ కార్డుల కోసమే హెల్త్ క్యాంపులా..? పులివర్తి

తిరుపతి(మంగళం): రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ఖూనీ చేస్తూ యదేచ్ఛగా దొంగ ఓట్లను చేరుస్తున్నారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం తాహశీల్దార్ దగ్గరుండి దొంగ ఓట్లను చేరుస్తున్నారని, దీనిపై తగిన ఆధారాలతో ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశామన్నారు. హెల్త్ క్యాంపులను అడ్డుపెట్టుకొని ఆధార్ కార్డులను సేకరించి దొంగ ఓట్లు నమోదుకు తెరతీశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఈశ్వర్ రెడ్డి, మురళి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నూతన ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఏపీ స్టేట్ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా నూతనంగా నియమింపబడ్డ డీవీజీ శంకరరావును గిరిజన రాష్ట్ర అధ్యక్షులు మూడే హరి చౌహన్ నాయక్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ కు వివరించారు. అనేక ప్రభుత్వ విభాగాల్లో బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతభత్యాలు ఇలా పలు రకాల సమస్యలను చైర్మన్ దష్టికి హరి చౌహాన్ నాయక్ తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.

వైసీపీ నేతల భూ ఆక్రమణలపై విచారించాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తిలో వైసీపీ నేతల భూ ఆక్రమణలు, ఇసుక అక్రమ రవాణాపై సీబీఐతో విచారణ జరిపించాలని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ బుధవారం డిమాండ్ చేశారు. వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను, చెరువులను వైసీపీ నేతలు దోచుకుంటున్నారనీ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రజా సంపదను కాజేస్తున్నారని మండిపడ్డారు. భూ, ఇసుక దందాలో ప్రభుత్వ పెద్దలు హస్తం ఉన్నందున సిబిఐతో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు తగ్గిస్తాం : రిషిత

రేణిగుంట : 'మీ ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా రేణిగుంట మండలం, యలమన్యం పంచాయతీ నందు శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు వర్షంలోనూ ప్రచారం సాగింది. టిడిపి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామన్నారు. మినీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మునిచంద్రారెడ్డి, మహబూబ్‌బాషా, సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

కుంభాభిషేక మహోత్సవంలో గాలి భానుప్రకాష్

పుత్తూరు టౌన్ : శ్రీసిద్ధి బుద్ధి సమేత వరసిద్ధ వినాయక స్వామి కుంభాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్‌ను మంగళవాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గాలి జీవరత్నం నాయుడు, కె.శ్రీధర్, లక్ష్మణాచారి పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జి సిమెంట్ బ్యారెక్స్ యూనిట్ ప్రారంభం



గూడూరు టౌన్ : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు గత 14 సంవత్సరాలుగా గూడూరులో అసంపూర్తిగా నిలిచిపోయిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నామినేషన్ పద్ధతిలో అనుమతులు ఇచ్చారని. పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ రావు వెల్లడించారు.. గూడూరు పట్టణంలోని సొసైటీ సమీపంలోని అసంపూర్తిగా నిలిచిపోయిన ఫ్లైఓవర్ బ్రిడ్జి సిమెంట్ బ్యారెక్స్ యూనిట్ ని ఎమ్మెల్యే వరప్రసాద్ ప్రారంభించారు. కాంట్రాక్టర్ కు పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణానికి అడ్డుగా ఉన్న భవనాల తొలగింపు పూర్తయిందని, వేగవంతంగా పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటి ఏఈ మల్లికార్జున్, ఎంపిపి గురవయ్య, నాయకులు అజీజ్, సునీల్ రెడ్డి, గోపి యాదవ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మురుగునీరు పోనీకుండా అడ్డుగోడ

గూడూరు రూరల్ : జక్కా వెంకయ్య శ్రామిక నగర్ లో సుమారు 22 సంవత్సరములుగా బలహీనవర్గాల వారు కాపురం ఉంటున్నారు. అయితే వీరు ఉపయోగించే నీరు మురుగుకాల్వల గుండా పోనీకుండా ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ యాజమాన్యం స్థలాన్ని ఆక్రమించుకుని అడ్డు గోడ కట్టేశారు. అడిగిన వారిపై దాడులకు పాల్పడుతున్నారని బుధవారం గూడూరు ఎంఆర్ఒకు వినతిపత్రం అందించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు జోగి శివకుమార్, అడపాల ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.





ఉత్తమ బోధన @ 'మాతృశ్రీ టెక్నో స్కూల్'

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం)

పాఠశాలను ప్రారంభించి 33ఏళ్ల అనుభవం కలిగి నాటి నుండి మేటిగా తిరుపతి నగర ప్రజలకు మారుతున్న విద్యాప్రమాణాలతో నాణ్యమైన విద్యను బోధించి విద్యార్థుల ఉన్నత లక్ష్యాలకు బాటలు వేస్తోంది మాతృశ్రీ టెక్నో స్కూల్. దీర్ఘానుభవం గల పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.సుధాకర్ నాయుడు కాలానుగుణంగా విద్యారంగంలో వస్తున్న మార్పులను అనుసరించి తమ పాఠశాల విద్యార్థులకు ఉన్నతవిద్యను అందించడంలో సఫలీకతం అయ్యారు. తిరుపతి నగరంలోని రైల్వేకాలనీలోని తమ పాఠశాలలో 33ఏళ్ల ప్రస్థానాన్ని ప్రజాశక్తితో ఆయన పంచుకున్నారు.

గత 33ఏళ్ల క్రితం ఈపాఠశాలను ప్రారంభించినప్పుడు పదుల సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలో అడ్మిషన్లు పొంది నేడు చాలామంది విద్యార్థులు వారు ఎన్నుకున్న లక్ష్యాలను చేరి జీవితంలో స్థిరపడ్డారని ఇది చాలా సంతోషించదగ్గ విషయమని చెప్పారు. నిరంతర శ్రమతో, అకుంఠిత దీక్ష, ఉత్తమ ప్రణాళికలతో పోటీ విద్యారంగంలో రాణించడం కఠోర కార్యచరణతో కూడుకున్నదని, పాఠశాల విద్యార్థులు వారి

ఐఐటిలోను సీట్లు సాధించిన విద్యార్థులు

దీర్ఘానుభవంతో ప్రత్యేక పర్యవేక్షణ

ప్రతిసారీ పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ

లక్ష్యాలను చేరువఅవ్వాలని దఢ సంకల్పంతో పనిచేస్తున్నామని సుధాకర్ నాయుడు స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణతను సాధిస్తున్నామన్నారు. మాతృశ్రీ టెక్నో స్కూల్‌లో ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలబాలికలకు ప్రత్యేక హాస్టల్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. తాము పాటిస్తున్న విద్యా ప్రమాణాలు చూసి పాఠశాల సమీప ప్రాంతాల నుండి కూడా విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా రవాణా సౌకర్యం కోసం మినీ బస్సులను నడుపుతున్నామన్నారు. పాఠశాల పూర్వవిద్యార్థులు సిద్ధార్థ, తోషన్ కుమార్ ఐఐటిలో సీట్లు పొందారన్నారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో జి.నీరజ 591మార్కులు, 580కి పైగా ఆరుగురు విద్యార్థులు సాధించారన్నారు.

సాంప్రదాయాలతో పాటు క్రమశిక్షణ..

తమ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. చిన్నతనం నుండే విద్యార్థులలో మంచి లక్షణాలను అలవర్చుకునేలా తగిన క్రమశిక్షణ పద్ధతులను పాఠశాలలు తప్పనిసరిగా పాటించవలసిందిగా విద్యార్థులకు చెబుతాము. విద్యార్థులు అవలంభిస్తున్న క్రమశిక్షణపై ఏదేని లోపాన్ని గ్రహించిన వెంటనే వారిని పిలిచి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది.

టెక్నాలజీ వినియోగం...

నేడున్న విద్యాప్రమాణాలు రాబోయే రోజుల్లో పూర్తిగా టెక్నాలజీతో మనిషి జీవితం ముడిపడి ఉంటుందని, అంతేకాకుండా మంచి ఉద్యోగాలు కూడా ఈ రంగంలోనే రానున్నాయని అనడంలో అతిశయోక్తి లేదు. అందుకని పాఠశాల విద్యాభ్యాసం ప్రారంభం నుండి పదవ తరగతి వరకు అంచెలంచెలుగా కంప్యూటర్ శిక్షణ, స్కిల్ డెవలప్మెంట్, స్పోకెన్ ఇంగ్లీష్ ఇలా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అవసరమైన ప్రతి ఒక్క అంశాన్ని పాఠశాలలో అమలు చేస్తున్నాము.

తప్పడు కేసులతో ఎంఎల్ఏ శునకానందం : జనసేన

తిరుపతి(మంగళం): శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని చిందేపల్లిలో ఈసీఎల్ ప్రైవేటు కంపెనీ ఆ గ్రామానికి మార్గంగా ఉన్న ప్రాంతాన్ని ఆక్రమించుకొని గోడ నిర్మించడంపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేసామని, దాని ఫలితమే అక్రమ కేసులతో తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేశారని శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇన్చార్జి వినుత ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలను ప్రశ్నించే గొంతుకగా ఉన్న జనసేన పార్టీ నాయకులను అణగదొక్కాలని ప్రయత్నంతో అక్రమ కేసులు బనాయించి శు నకానందాన్ని పొందుతున్నారన్నారు. చిందేపల్లి ఘటనలో అరెస్టయి గ్రామం నుండి వెళ్లిపోయిన తరువాత గాజులమండ్యం సీఐ ఆరోహణరావు చిందేపల్లి గ్రామానికి వచ్చి అక్కడ ఉన్న గ్రామస్తులపై లాఠీచార్జి చేయడంతో గ్రామస్తులు తిరగబడి దాడికి దిగారని, ఈ దాడిలో తాము ఉన్నట్టుగా చిత్రీకరించి అక్రమ కేసులను బనయించారని స్పష్టం చేశారు. బెయిలు దరఖాస్తు చేసుకున్న స్థానిక ఎమ్మెల్యే తన పరపతిని ఉపయోగించి మూడుసార్లు బెయిల్ రద్దు చేయించారని, దీంతో సుప్రీంకోర్టును ఆశ్రయించామని, సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. సుప్రీంకోర్టు జరిగిన ఘటనపై వెంటనే స్పందించి తగిన ఆధారాలను చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఘటనతో ఎటువంటి సంబంధం లేని వ్యక్తులను ఎ2, ఎ3 ఎ4లుగా ఎలా చేరుస్తారని, దీనిపై సుప్రీంకోర్టులో తగిన ఆధారాలు పోలీసులు తప్పక చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చంద్రబాబు పాల్గొన్నారు.

మల్లె సాగును లాభసాటిగా మార్చుకోండి

పుత్తూరు, టౌన్ : మల్లెపూల సాగును కొన్ని మెళకువలను పాటిస్తూ లాభసాటిగా మలుచుకోవడానికి రైతులు ముందుకు రావాలని స్పిక్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ తిరుమలరావు పేర్కొన్నారు. బుధవారం నారాయణగూడ మండలం కొండలచెరువు గ్రామపంచాయతీలో గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల రావు మాట్లాడుతూ స్పిక్ కంపెనీ మల్లెపూల సాగుకు అనువుగా ఉన్నటువంటి కొన్ని ఉత్పత్తులను రైతులకు వివరించారు. మల్లెపూలకు సంబంధించి కొన్ని ఉత్పత్తులను ప్రదర్శనగా ఏర్పాటు చేసి రైతులకు వాటి పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో స్పిక్ జూనియర్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్లు ముబారక్, సాయి కష్ణ రైతులు పాల్గొన్నారు.

'మలేషియా కెలాంతన్'తో మహిళా వర్సిటీ ఒప్పందం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దేవురు భారతి, వై.బి.హెచ్.జి. ప్రొఫెసర్ డాటో' డా. రజ్లీ బిన్ చె రజాక్, వైస్–ఛాన్సలర్, యూనివర్సిటీ మలేషియా కెలాంతన్ (యుఎమ్ కే), మలేషియా విద్యా సహకారం మార్పిడి కార్యక్రమాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. 29న మలేషియాలోని కోటభారులో జరిగిన బయో ఇంజినీరింగ్‌పై అంతర్జాతీయ సదస్సు సందర్భంగా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఎస్పిఎమ్వివి, యుఎమ్ కే మధ్య అవగాహన ఒప్పందం ఇంటర్న్‌షిప్, ఇండస్ట్రియల్ విజిట్, స్టాఫ్ మొబిలిటీ, టీచింగ్, సహకార పరిశోధన ప్రాజెక్టులతో సహా విద్యార్థుల కోసం మొబిలిటీ ప్రోగ్రామ్‌కు మార్గం సుగమం చేస్తుంది. ఈ సదస్సులో మైక్రోబయాలజీ విభాగం ప్రొ. పి.సువర్ణలతాదేవి, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ సభ్యురాలు ప్రొఫెసర్ ఆర్.జయ మాధురి పరిశోధన పత్రాలను సమర్పించారు.



చెప్పే పాఠంపై టీచర్లకు అవగాహన ఉండాలి

పాకాల : విద్యార్థులకు చెప్పే పాఠం పట్ల ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎంఈఓ బాబ్జి అన్నారు. మండలంలోని దామల చెరువు ఉన్నత పాఠశాల నందు బుధవారం జరిగిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్ తరగతి గదిలో పాఠం చెప్పే ముందు తాను ప్రిపేర్ కావాలని అన్నారు. పాఠం చెప్పిన వెంటనే దానికి సంబంధించిన వర్క్ బుక్ విద్యార్థుల చేత రాయించాలని అన్నారు. అదే విధముగా పాఠశాలల్లో ఉండే గ్రంథాలయ పుస్తకాలు విద్యార్థులకు రీడింగ్ పిరియడ్‌లో ఇచ్చి చదివించాలని అన్నారు. యమ్.ఈ.ఓ.2 లింగయ్య మాట్లాడుతూ రోజుకు ఒక్క ఆంగ్ల పదం బోర్డ్ నందు రాసి దానికి అర్థం తెలిపి విద్యార్థులకు తెలియచేయాలని అన్నారు. సిలబస్ ప్రకారం పాఠాలు చెప్పి ఎప్పటికప్పుడు నోట్స్ రాయించాలని పేర్కొన్నారు.

దస్తావేజు లేఖర్ల నిరసన

పుత్తూరు టౌన్ : పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు దస్తావేజు లేఖర్లు (డాక్యూమెంట్ రైటర్స్) స్టాంపు వెండర్లు ఇనరసన తెలిపారు. డిజిటలైజేషన్ వలన జీవనోపాధిని చాలా మంది.కోల్పోతారని బుధవారం పుత్తూరు పట్టణంలోని దస్తావేజు లేఖర్లు, స్టాంపు వేందర్లు నిరసన తెలిపారు. సీనియర్ దస్తావేజు లేఖర్ యస్. వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ పుత్తూరు పట్టణంలో దాదాపు 20 మంది ఉన్నారని, వారందరూ ఈ డిజిటలైజేషన్ వలన జీవనోపాధిని కోల్పోయారని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా ఇది ఓ వత్తిగా నమ్ముకొని జీవనం సాగిస్తున్నామన్నారు. ప్రభుత్వ జీవో రద్దు చేసి యధావిధంగా కొనసాగించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యు.గిరి, కె.జగన్నాధంనాయుడు, ధనలక్ష్మి, ఆర్ముగం, నర్రా రవిచంద్ర, డి.సుమతి, వి.శ్రీనివాసులు, ఎ.అభిరామ్‌పాల్గొన్నారు.





కుష్టు వ్యాధిపై అవగాహన

బిఎన్ కండ్రిగ : మండలంలోని కంచనపుత్తూరు గ్రామంలో బుధవారం మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేష్ గ్రామస్తులకు కుష్టువ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ గ్రామంలో ఒక కుష్టువ్యాధి కేసు నమోదు కావటంతో ఆయన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరి శరీరం అంతా పరిశీలించి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు. శరీరంపై రాగి వర్ణం. స్పర్శ లేని, నొప్పి, దురదలేని మచ్చలుంటే మండల ప్రభుత్వాసుపత్రికి వచ్చి పరీక్షలు. చేయించుకోవాలని తెలిపారు.

శ్రీసిటీ పోలీసులు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - సత్యవేడు

తన భర్తను చంపిన నిందితులను అదుపులోకి తీసుకోవడంలో శ్రీసిటీ పోలీసులు నిర్లక్ష్యం చూపుతున్నట్టు మండల పరిధిలోని పెద్ద ఈటిపాకం పంచాయతీ రాచపాలెం దళితవాడకు చెందిన మతుడు మన్నార్ కుమార్ భార్య గౌరీ ఆరోపించారు. బుధవారం సత్యవేడు ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో తన భర్తను కొట్టి చంపిన ఘటనను ఆమె వెల్లడించారు. 2023 ఫిబ్రవరి 27వ తేదీన స్థానిక కోమాక్షమ్మ ఆలయ సమీపంలో మెడపై తీవ్ర గాయాలతో పడి ఉండడాన్ని గ్రామస్తుల ద్వారా సమాచారం అందింది అన్నారు.ఈ నేపథ్యంలో స్పహ కోల్పోయి పడి ఉన్న కుమార్ను చికిత్స కోసం తొలత తిరుపతికి తీసుకెళ్లి మెరుగైన చికిత్స కోసం చెన్నై ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అన్నారు.అయితే అక్కడ కుమార్ చికిత్స పొందుతూ మార్చి 4న మతి చెందారన్నారు. తన భర్త ప్రమాదవశత్తు మతి చెంది ఉంటాడని తొలత కుటుంబ సభ్యులు భావించామన్నారు. అయితే ఈ సంఘటన జరిగిన 20 రోజుల తర్వాత మార్చి 26న అదే గ్రామానికి చెందిన సదాశివం అనే వ్యక్తి కుమార్ ప్రమాదంలో మరణించ లేదని, బాలాజీ అనే వ్యక్తి కత్తితో మెడపై నరకడంతో ఎముకలు విరిగిపోయి అక్కడే కదలలేని పరిస్థితిలో పడిపోయాడని చెప్పడంతో అసలు విషయం బయటపడిందన్నారు. దీంతో తాను శ్రీసిటీ పోలీస్ స్టేషన్లో తన భర్తని ఆరుగురు కలిసి హత్య చేశారని ఫిర్యాదు చేసినట్లు వివరించారు. కేసు నమోదు చేసి నాలుగు నెలలు పూర్తవుతున్న నిందితులను అరెస్ట్ చేయకుండా కేసును నీరు కార్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామన్నారు. నిందితులను అరెస్టు చేసి, తనకు న్యాయం జరిగేంత వరకూ పోరాడతానన్నారు. ఆమెతోపాటు కుటుంబ సభ్యులు ఆదిలక్ష్మి, అర్చన, హారిక, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరుణాచలం, సిపిఎం మండల కార్యదర్శి రమేష్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి, మురళి, భవన నిర్మాణ నాయకులు తిరుమల గ్రామస్తులు ఆదిశేషరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రేమగా మెలగాలి: డీఈవో

ప్రజాశక్తి- వరదయ్యపాలెం



ఇటీవల వరదయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకున్న కీచక ఉపాధ్యాయుడి అంకిరెడ్డి సమస్యపై విచారణ లో భాగంగా డీఈవో శేఖర్ బుధవారం ఆ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠాలను బోధించి సమయం పూర్తికాగానే వెళ్లిపోకుండా కొంత సమయం విద్యార్థులతో స్నేహ పూర్వకంగా ఉండేలా చూసుకోవాలని, అప్పుడే ఏదైనా సమస్యలు ఉన్నప్పుడు విద్యార్థులు ధైర్యంగా ఉపాధ్యాయులు దష్టికి తీసుకొని వస్తారని అన్నారు. ఉపాధ్యాయులు క్రూరంగా కాకుండా ప్రేమగా మెలగాలని ఆయన హితవు పలికారు. ఈ సమస్యపై పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని, వీలైనంత త్వరగా న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నాడు నేడు పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ను కోరారు అనంతరం డిజిటల్ క్లాస్ రూములు తనిఖీ చేశారు.

ఇందిరమ్మ ఇళ్లలో వ్యక్తి మృతి

తిరుపతి సిటీ : తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు పక్కనున్న ఇందిరమ్మ గహాల లోని వేంకటాద్రి ఇండ్లలో ఓ వ్యక్తి బాత్రూంలో కాలు జారిపడి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు... విజయవాడకు చెందిన రామకష్ణ (35) గత కొన్ని సంవత్సరాలుగా పెయింట్ పని చేసుకుంటూ ఇందిరమ్మ గహాల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం ఉదయం అతను ఉన్న ఇంటిలో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించి పోలీసులు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇంటిని పరిశీలించారు. రెండు మూడు రోజుల క్రితం ఆ వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి, బాత్రూంలో పడడంతో తీవ్ర రక్తస్రావం అయ్యి, అక్కడకక్కడే మతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


మహిళ అనుమానాస్పద మృతి



తిరుపతి సిటీ : తిరుపతి ఈస్ట్ పోలీసు స్టేషన్ పరిధిలోని కొర్లగుంటలో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు పుష్ప(37) తన భర్త గుణశేఖర్ మూడు సంవత్సరాల క్రితం కరోనాతో మతి చెటందడంతో ఒంటరిగా ఉంటూ చంద్రగిరి మండలం నరసింగాపురానికి చెందిన దిలీప్‌తో సహజీవనం సాగిస్తోంది. దిలీప్ తమిళనాడు రాష్ట్రం, కడలూరు జిల్లా ,నైవేలి టిటిడి కళ్యాణ మండపం మేనేజర్ గా పని చేస్తున్నాడు. దిలీప్‌కు ఇటీవల పెళ్లి కుదరడంతో విషయం తెలుసుకున్న పుష్ప అక్కడికి వెళ్లి అతనితో వాగ్వాదానికి దిగింది. ఇరువురూ గొడవ పడడంతో పుష్ప తలకు గాయాలయ్యాయి. అక్కడి నుంచి కొర్లగుంటకు చేరుకున్న ఇరువురు పుష్పాకు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించారు. గాయం నయం కాకపోవడంతో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందింది. విషయం తెలుసుకున్న పుష్ప తమ్ముడు మహేష్ తిరుపతికి చేరుకుని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తమ బోధనకు కేరాఫ్ శ్రీబాబా విద్యానికేతన్

ప్రజాశక్తి-తిరుపతి సిటి



పాఠశాలను ప్రారంభించి 30 ఏళ్ల అనుభవం కల్గి.. నాటి నుంచి మేటిగా, ఉత్తమ విద్యా ప్రమాణాలతో నాణ్యమైన విద్యను బోధించి, విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలతో ఉన్నత లక్ష్యాలకు బాటలు వేస్తోందని అధినేత డాక్టరు ఎల్.రమేష్‌బాబు తెలిపారు. స్థానిక బైరాగిపట్టెడలోని జివిఆర్ లేఅవుట్‌లో ఉన్న ఆ స్కూల్ ప్రాంగణంలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం ఈ పాఠశాలను ప్రారంభించినప్పుడు పదుల సంఖ్యలో విద్యార్థులతో అడ్మిషన్ నిర్వహించామన్నారు. నేడు చాలా మంది విద్యార్థులు వారు ఎంచుకున్న లక్ష్యాలను చేరి జీవితంలో స్థిరపడ్డారని, ఇది చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. నిరంతరం శ్రమతో, అకుంఠిత దీక్ష, ఉత్తమ ప్రణాళికలతో పోటీ విద్యారంగంలో రాణించడం కఠోర కార్యచరణతో కూడుకున్నదన్నారు. 2023 సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణతను సాధించడమే కాకుండా, తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబర్చారన్నారు. తమ పాఠశాలలో విద్యతో పాటు సంస్కృత సాంప్రదాయాల్లో ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించి, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు అంచెలంచులుగా కంప్యూటర్ శిక్షణ, స్కిల్‌డెవలప్‌మెంట్, స్పోకన్ ఇంగ్లీష్, ఇలా విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన ప్రతి ఒక అంశాన్ని పాఠశాలలో అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. దీన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9866232640 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు...

- –ఐఐటిలో ఉత్తమ శిక్షణ.
- –దీర్ఘానుభవంతో ప్రత్యేక పర్యవేక్షణ.
- –ఫలితాల్లో రాష్ట్రస్థాయి ప్రతిభ.
- –అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం.
- –అహ్లాదకరమైన వాతావరణం.

